-: ఆంధ్ర మహాజనులకు విజ్ఞప్తి :-

మీ నిత్య జీవితావసరములకు పలు హాస్టిక్‌తో తయారుచేసిన "విజయ (బ్రాండ్" కప్పులు, సాసర్లు, గ్లాసులు, సీసాలు, ఆటోమాటిక్ షుగర్ జార్స్, బాస్కు గ్లాసులు, పేపర్ వెయిట్స్. ప్యాకింగు ట్యూబ్స్, స్పూన్స్, నాణ్యమైన ప్లాస్టిక్ కేన్, కేన్, బెల్టులు మొదలగు ప్లాస్టిక్ సామానులు ఆంధ్రదేశంలో ప్రప్రథమముగా తయారుచేయుచున్నామని మనవి చేయుచున్నాము.

విజయ ప్లాస్టిక్స్,
ఇండస్ట్రియల్ ఎస్టేటు - ఏలూరు (ఆంధ్రప్రదేశ్)
* అన్నిచోట్లను మా ప్రొడక్ట్సుకు స్టాకిస్టులు కావలెను.

ఆంధ్రపత్రిక

301486

Regd. No M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 91

సోమవారం 1-7-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు



మాస్కో నుంచి రాయబారి ప్రతినిధుల బహిష్కారానికి

చైనా తీవ్ర ఆక్షేపణ

రష్యా చర్య అనుచితమని పెకింగ్ విమర్శ

పార్టీల సిద్ధాంత రాద్ధాంతం ప్రభుత్వాల తగాదాగా మార్పు

పెకింగ్, జూన్ 30:

సోవియట్ రష్యాతో సిద్ధాంతాలపై వచ్చిన విభేదాలను చైనా ప్రభుత్వం గతరాత్రి రచ్చకీడ్చింది. మాస్కోనుంచి ఐదుగురు చైనీయులను పిలిపించివేయాలని రష్యాచేసిన అభ్యర్థనకు చైనా ప్రభుత్వం తీవ్రనిరసన తెల్పడంద్వారా తమ వివాదాన్ని ప్రపంచందృష్టికి తెచ్చింది.

సోవియట్ ప్రభుత్వం కోర్కె విశ్లేషకమైనదని, దాని వాదన అసమర్థనీయమని విదేశాంగశాఖ ప్రతినిధిచేసిన ప్రకటనను దివై వార్తాసంస్థ ప్రచారం చేసింది.

వచ్చే శుక్రవారంనాడు మాస్కోలో చైనా, సోవియట్ కమ్యూనిస్టుపార్టీలమధ్య సిద్ధాంతాలపై చర్చలు ప్రారంభం కావలసివున్నది. ఈ విషయమై ఒక బెదిరింపుపై ప్రకటన [illegible] వున్నది.

[illegible] కమ్యూనిస్టుపార్టీకి [illegible] పార్టీ కేంద్రసంఘం [illegible] తిరిపెట్టారనే కార[illegible] రాయబారి కార్యాలయం లోని [illegible] ఇద్దరిని మాస్కోనుంచి [illegible] రెండు రోజులక్రితం [illegible] కోరినట్లు చైనా ప్రక[illegible] 'టి.యూ.పి.' సమావేశంలో [illegible] ముఖ్యసమస్యలు పాటీకవరకు [illegible] ఆ లేఖలో ఉదహరించింది. చర్చలోని [illegible] వుండాలో శాసించింది. చైనా షరతులు [illegible] మాత్రం ఆమోదార్హంగా లేవు.

చైనాలేఖ అపరిష్కారమని, అంచేత దానిని పరిగణించేదిలేదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రకటించివున్నది.

రష్యా ప్రకటించని లేఖను చైనా ప్రకటించింది అంటే చైనా తమ రగడను ప్రపంచం రచ్చకీడ్చి సోవియట్ కమ్యూనిస్టుపార్టీతో వివాదంలో బలం పెంచుకోదలచిందని స్పష్టమౌతున్నదని వ్యాఖ్యానిస్తున్నారు.

మాస్కో చర్చలను విఫలంచేసే ఉద్దేశం చైనాకులేదని, చైనా రష్యనుల విషయంలో ప్రతీకార చర్య తలపెట్టలేదని పరిశీలకులు అంటున్నారు.

పాశ్చాత్యరాజ్యవర్గాల వ్యాఖ్య

లండన్, జూన్ 29: చైనా రాయబారి కార్యాలయోద్యోగులు ముగ్గురిని మాస్కో నుంచి పిలిపించి వేయాలని సోవియట్ రష్యా కోరడం ఉభయదేశాలమధ్య విభేదావృద్ధికి నిదర్శనమని పాశ్చాత్యరాజ్య పరిశీలకులు వ్యాఖ్యానించారు.

పెకింగ్-మాస్కో రగడనీడ జులై 15 వ తేదీ మాస్కోలో ప్రారంభంకాగల అంతర్పార్టీ చర్చలపై కూడా పడగలదని అనుకొంటున్నారు.

1959 నుంచి రష్యా చైనాలమధ్య సాగుతున్న సిద్ధాంతాల తగాదా, ఇలా రచ్చకెక్కడం, అధికార ప్రకటనల ద్వారా ఉభయ ప్రభుత్వాలు బయటపడటం ఇదే ప్రథమం.

ఇదివరలో ఈరెండు ప్రభుత్వాలకు మధ్య తగాదాలు నడచినా ముఖ్యంగా సోవియట్ యూనియన్ చైనానుంచి 1960 లో సాంకేతిక ప్రవీణులను స్వదేశానికి పిలిపించిన తరువాత రభస చెలరేగినా అదంతా రహస్యంగానే ఉండిపోయాయి.

చైనా ఇప్పుడు లేఖను ప్రచురించడంతో ఉద్దేశ్యం: తగాదాను గద్దు కీస్తి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ దే తప్పు అని నిరూపించడానికి ప్రయత్నిస్తోంది.

అయితే ఇంతమాత్రాన రష్యాతో తెగతెంపులు చేసుకోవాలని చైనా ఆలోచిస్తున్నట్లులేదని చైనా యిని సోవియట్ సంస్థలపైనా సోవియట్ పౌరులపైనా ప్రతీకార చర్యలు తీసుకోవాలని చూస్తున్నట్లులేదని అభిజ్ఞులు అంటున్నారు.

ఇలాంటి ప్రకటనకు అర్థం, రష్యా తన చర్యను పునః పరిశీలించాలని చైనా కోరిక అయి ఉండవచ్చునని వీరి అభిప్రాయం. అయితే రష్యా ఇందుకు సుముఖంగా లేకపోతే రే, మాస్కోలో జరుగనున్న సమావేశాన్ని భగ్నంచేసే అవకాశ్య

రెజెంగ్లా ఉదంతం

భారత్ అధిక్షేపణకు చైనా ప్రత్యుత్తరం

హాంకాంగ్, జూన్ 29: జూన్ 3 వ తేదీ రెజాంగ్లా ప్రాంతంలోనికి చైనాసేనలు ప్రవేశించాయంటూ భారత ప్రభుత్వం జూన్ 7 జూన్ 17 తేదీలలో పంపిన అధిక్షేపణలకు చైనా భారత రాయబారి కార్యాలయానికి అందజేసిన ప్రత్యుత్తరాన్ని పీపుల్సు డెయిలీ పేరు ప్రకటించింది.

భారతదేశం తన అధిక్షేపణలో తెల్పిన అంశాలు సరిగ్గా లేవని, అందులోని ఆరోపణలు నిరాధారమని, ముఖ్యంగా రెజాంగ్లాను గురించి ఇచ్చిన వివరాలు సరిగ్గా లేవని చైనా ఈ ఉత్తరంలో స్పష్టం చేసింది.

"గత మార్చి నుంచి చైనా సేనలు "అధీన రేఖ"ను దాటింది లేదు. భారతదేశం చెప్పిన ప్రదేశాలన్నీ చైనా భూభాగంలో నే వున్నాయి" అనిగూడా ఈ లేఖలో తెలియజేయబడింది.

రష్యాపై నెట్టాలని చైనా ఎత్తుగడ.

జూన్ 27 వ తేదీ పంపుతూ రష్యా బహిష్కరించిన చైనీయులలో ఇద్దరు చైనా రయబారి కార్యాలయోద్యోగులు ఒక విద్యార్థి, మరో ఇద్దరు ఇతరులు ఉన్నారు.

వితంతువులకు భరణాలు

కేరళ ప్రభుత్వ సంకల్పం

పాలఘాట్, జూన్ 30: వృద్ధాప్య పింఛను పథకం పద్ధతిలో వితంతువులకు భరణాలు ఏర్పాటుచేసే ఒక ప్రతిపాదనను గురించి కేరళ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

కేరళమంత్రి శ్రీ కున్హాంబు, పొన్నాని తాలూకాలో తెరవేవద్ద మంచినీటి సప్లయి పథకానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఈ సంగతి వెల్లడించారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు కేంద్రం మంజూరు

ప్రమాణం తగ్గింపుగూర్చి వివరణ కోరుతూ రాష్ట్రప్రభుత్వం లేఖ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 30: శ్రీశైలం ప్రాజక్టు నిర్మాణానికి కేంద్రప్రభుత్వము మంజూరు ఇచ్చింది. అయితే ఈ ప్రాజక్టు 180 శతకోటి ఘనపుటడుగుల నీటిని వినియోగించుకునేందుకు వీలుగా నిర్మించాలని వారు ఒక షరతుపెట్టారు.

దీనివల్ల రాష్ట్రప్రభుత్వము వుద్దేశించిన పూర్తి ప్రయోజనము కలగదు. అందువల్ల ఏపద్ధతిపై 180 శతకోటి ఘనపుటడుగుల నీటిని మించకుండా వాడుకోమని షరతు పెట్టారో వివరించవలసిందిగా రాష్ట్రప్రభుత్వమువారు కోరుతున్నారు.

కేంద్రము వ్రాసిన ఈ మంజూరు లేఖ రాష్ట్రప్రభుత్వానికి అందలేదని, ఈమంజూరు లేఖవారు పంపి చాలరోజులైందని ఢిల్లీలో వున్న తమ ప్రతినిధిద్వారా ఈ లేఖ ప్రతిని తెప్పించుకున్నారని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తోంది.

ఈ ప్రాజక్టు పూర్ణస్వరూపము సంప్రదింపులద్వారా నిశ్చయమయ్యేలోపల ప్రాథమిక కార్యాలు కొనసాగించవలసిందిగా ప్రణాళికా సంఘం రాష్ట్రప్రభుత్వానికి సలహా ఇచ్చివున్నారు.

కేంద్రమంత్రి శ్రీ అలగేశన్ శ్రీశైలం ప్రాజక్టు ప్రాథమిక చర్యలు కొనసాగించవచ్చునని శ్రీశైలం వచ్చినప్పుడే ప్రకటించివున్నారు.

ఇప్పుడు శ్రీశైలంలో సిబ్బందికి భవననిర్మాణము జరుగుతోంది. దాపు రోడ్ల నిర్మాణము, మంచినీటి సరఫరా అవసరమైనంత వరకు పూర్తి అయింది.

శాన్‌ఫ్రాన్సిస్కోలో జాతివివక్షణ రద్దు

గవర్నర్ ప్రకటన

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 30: ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉన్న, లేదా ప్రభుత్వ లైసెన్సు క్రింద నిర్వహింపబడుతున్న సంస్థల కార్యాలయాలలోని ఉద్యోగాల విషయంలో జాతివివక్షణ రద్దు చేస్తున్నట్లు కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎడ్మండ్ జి. బ్రౌన్ నేడు ప్రకటించారు.

శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఒక న్యాయశాస్త్ర విద్యాలయంలో ప్రసంగిస్తూ ఆయన ఈ సంగతి వెల్లడించారు.

గృహవసతి, పాఠశాలలు, పౌర సమావేశస్థలాలు ఉద్యోగాలు ఈ మొదలైన వాటిలో జాతివివక్షణను పాటించడం దేశంలో శాంతి భద్రతలకు ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.



రాష్ట్రాలలో విద్యాసంస్థలకు సంబంధించిన వివిధఅంశాలను చర్చించడానికి ఇటీవల ఢిల్లీలో జరిగిన రాష్ట్రవిద్యాకార్యదర్శుల సమావేశం.

సిరాజుద్దీన్ కంపెనీ వ్యవహారం:

మిత్రాచే విరాళాల వసూళ్లపై మెహతాబ్ పట్నాయక్‌ల ఘర్షణ

న్యాయ విచారణ జరిపించాలని మాజీ ముఖ్యమంత్రి వాదం: బహిరంగ సభలో ప్రజలే తీర్పివ్వాలని ముఖ్యమంత్రి సవాలు

భువనేశ్వర్, జూన్ 30:

సిరాజుద్దీన్ కంపెనీనుండి డబ్బు స్వీకరించారన్న ఆరోపణ విషయమై న్యాయ విచారణ జరిపించాలని ఒరిస్సా మాజీముఖ్యమంత్రి డా॥ హరేకృష్ణ మెహతాబ్, ఆ కంపెనీ వ్యవహారాలను, వాటిపై వివిధ స్థాయిలో జరిగిన విచారణలను బహిర్గతము చేసి ప్రజా తీర్పుకు వదలాలని ప్రస్తుతము ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

1951-56 మధ్యకాలంలో ఒరిస్సా రాజకీయాలతో తమకు సంబంధములేదని డా॥మెహతాబ్ అనగా. ఆలాంటప్పుడు బొంబాయి రాజభవన్‌నుండి ఒరిస్సా రాజకీయ నాయకులను ఆదరాబాదరా ఫోనుచేయడము అప్పటి ఒరిస్సా ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ప్రకటనలు జారీచేయడ మెందుకని శ్రీ పట్నాయక్ ప్రశ్నించారు. సిరాజుద్దీన్ ఫర్మ్ ఆర్ కంపెనీ నుండి శ్రీ మిత్రాయేగాక డా॥ మెహతాబ్‌కూడా విరాళాలు తీసుకున్నారని శ్రీ పట్నాయక్ అన్నారు. ప్రభుత్వంలో మంత్రిగా వుంటూ శ్రీ మిత్రా ప్రభుత్వంతో వ్యాపారము కొనసాగిస్తున్నారని, శ్రీ మిత్రాకు తానుసహాయపడుదునా నని శ్రీ పట్నాయక్ ఒప్పుకున్నారని డా॥ మెహతాబ్ అంటున్నారు. ఇలా ఇరువురూ పరస్పరం ఆరోపించుకుంటూ ప్రకటనలు జారీచేశారు.

మెహతాబ్ ఆక్షేపణ

సిరాజుద్దీన్‌కంపెనీనుండిడబ్బు పుచ్చుకున్నారన్నఆరోపణవిషయం రో-బాధ్యతంతా నాపైనెట్టి కేంద్రమాజీమంత్రి శ్రీ కె.డి.మాలవీయ, ఒరిస్సా ఉపముఖ్యమంత్రి శ్రీ బీరేన్‌మిత్రా గార్లను సమర్థించడమే అభిమతమయితే ఈ విషయములో న్యాయవిచారణ జరిపించాలని కోరుతాను. అని ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి డా॥ హరేకృష్ణ మెహతాబ్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

నిన్న పత్రికా విలేఖరుల సమావేశములో ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ అన్న కొన్నిమాటలపై డా॥ మెహతాబ్ ఒక ప్రకటనను జారీచేశారు. అందులో ఆయన ఇలా పేర్కొన్నారు.

"రాజకీయ మర్యాదకు భంగము కలిగే విధంగా పారిశ్రామిక, వ్యాపార సంస్థలనుండి విరాళాలు స్వీకరించడన్ని శ్రీ పట్నాయక్ సమర్థిస్తూ, శ్రీ మిత్రాయేగాక నేనుకూడ సిరాజుద్దీన్ కంపెనీతోసహా వివిధసంస్థల నుండి విరాళాలు వసూలు చేశానని అన్నారు. సిరాజుద్దీన్ కంపెనీ వ్యవహారంపై ముఖ్యమంత్రి పత్రికా విలేఖరుల సమావేశంలో ఏమి బయటపెట్టదలచారో నాకు అర్థము కావడములేదు. స్నేహితులనుండి మద్దతుదారుల నుండి ప్రజా సంస్థలు రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకొని నిధులు సమకూర్చుకొంటాయన్న విషయము అందరికి తెలిసినదే. అందరూ అంగీకరించిన ఈ సత్యాన్ని సిరాజుద్దీన్ కంపెనీనుండి శ్రీ మిత్రా డబ్బు స్వీకరించడన్న ఆరోపణలో కలగా పులగంచేసి సిరాజుద్దీన్ కంపెనీ వ్యవహారాలు వాటిని గూర్చి వివిధ స్థాయిలలో జరిగిన విచారణలను బహిరంగ పరచాలన్న వాదాన్ని ముఖ్యమంత్రి తీసుకొచ్చారు.

1951-56 మధ్యకాలంలో సిరాజుద్దీన్ నుండి శ్రీ మిత్రా డబ్బుస్వీకరించారని ముఖ్యమంత్రి మాట వల్లనే స్పష్టమౌతున్నది. 51-56 లో ముఖ్యమంత్రి శ్రీ నాభకృష్ణ చౌధురి; శ్రీ బిశ్వనాధదాస్, శ్రీ బనమాలి పట్నాయక్ రాష్ట్ర కాంగ్రెసు సంఘం కార్యనిర్వాహకులు; అప్పుడు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యు. ఎన్. ధేబర్. అప్పుడు పార్టీ సంబంధించిన శ్రీ మిత్రా కృషి వారికి తెలిసివుండాలి. 1951-56 మధ్యకాలంలో నేను కొంతకాలము కేంద్రమంత్రిగాను, ఆ తరువాత పార్లమెంటు కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శిగాను ఆ తరువాత బొంబాయి గవర్నరుగాను వున్నాను. అక్టోబర్ ఆఖరులో ఒరిస్సా ముఖ్యమంత్రి పదవి చేబట్టాను. ఆ కాలంలో, మాతృభూమి ఆరోపణలు శ్రీ బిజూ పట్నాయక్ అధ్యక్షులుగా వున్న ఇన్‌స్టిన్ మర్కంటైల్ వ్యవహారాలపై కేంద్రప్రభుత్వ విచారణలాంటి కొన్ని విచారణలు, కేసులు జరుగుతూవుండినవి. వ్యక్తిగతంగా ఆయనపై కేవచ్చే ఈ ఆరోపణ యూను ముఖ్యమంత్రి తిరగతోడదలచటం నాకు ఆశ్చర్యకరంగా వుంది. 1947 లో

(2 వ పేజీ చూడుడు)

పాక్-భారత్ వాణిజ్య ఒప్పందం

మరో రెండునెలలదాకా పొడిగింపు

రావల్పిండి, జూన్ 29: ఈ మాసంతో అంతమైపోయిన భారత్-పాకిస్తాన్ వాణిజ్య ఒప్పందం మరో రెండునెలలపాటు పొడిగింపబడినట్లు పాకిస్తాన్ అధికారవర్గాలవారు తెలియజేస్తున్నారు.

ఈ ఒప్పందాన్ని పొడిగించడం ఇది రెండుసారి. గత మార్చిలో ఒకసారి పొడిగింపబడింది.

కొత్త ఒప్పందాన్ని కుదుర్చుకోడానికి ఉభయదేశాల ప్రతినిధివర్గాలు జులైలోనో, ఆగస్టులోనో సమావేశం కావచ్చునని అనుకుంటున్నారు. అయితే ఈ మంతనాలు కార్యదర్శి స్థాయిలో జరిగాలో, లేక మంత్రుల స్థాయిలో జరిగాలో ఇంకా తేలలేదు.

యుద్ధవిరమణ శ్రేణిబట్టి కాశ్మీర్ తగవు పరిష్కారం

తిరిగి ప్రతిపాదించడానికి నెహ్రూ సంసిద్ధత

జలంధర్, జూన్ 29. యుద్ధవిరమణ శ్రేణి ఆధారంగా కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి భారత్ తిరిగి అంగీకరించగలదని, అయితే అందుకు అనుకూలపరిస్థితులు కనపడడం' అపరిష్కృత సమస్యలన్నింటి నిజపరిష్కారాన్ని పాకిస్తాన్ నిజంగా అభిలషించడము ముందు అవసరమని భారత ప్రధాని శ్రీ నెహ్రూ విశదం చేశారు.

ఇంద్రజిత్‌సూద్ అనే స్థానిక పత్రికా రచయిత పంపిన ప్రశ్నలకు సమాధానాన్ని శ్రీ నెహ్రూ పహల్‌గామ్‌నుంచి పంపారు. అందులోని ముఖ్యాంశాలివి.

"కాశ్మీర్‌కాక పాకిస్తాన్‌తో మిగిలివున్న సమస్యలన్నింటి అంతిమ పరిష్కారాన్ని అభిలషిసున్నట్లు మనం లోగడ అనేక పర్యాయాలు చెప్పివున్నాము. యుద్ధవిరమణ శ్రేణిలో కొద్దిపాటి సరుబాటుతో కాశ్మీర్ పరిష్కారానికి మేము చేసిన సూచనను పాకిస్తాన్ లోగడ త్రోసిపుచ్చింది. పాకిస్తాన్ కనుక ఇప్పుడు నిజంగా సమస్త సమస్యల నిజపరిష్కారాన్ని అభిలషిస్తే పూర్వపు ప్రతిపాదననే మనం అంటిపెట్టుకొని వుండగలం.

(ప్రశ్న: 34 వేలచదరపు మైళ్ళ భారత భూభాగాన్ని పాకిస్తాన్‌కు ధారాదత్తం చెయ్యడం చైనా జరిపిన దురాక్రమణకు పాకిస్తాన్‌కు వచ్చిన బహూకరణ కదా?

జవాబు: రెండూ వేరువేరు విషయాలు.

కెనెడీతో విల్సన్ సమావేశానికి మాక్మిలన్ నిరాకరణ

లండన్, జూన్ 30: బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకుడు హెరాల్డ్ విల్సన్, అమెరికా అధ్యక్షుడు కెనెడీని కలుసుకొనే అవకాశం కల్పించడానికి ప్రధానమంత్రి మాక్మిలన్ నిరాకరించారని సండే టెలిగ్రాఫ్ పత్రిక ప్రకటించింది.

ఇటీవలి తన మాస్కోయాత్ర గురించి కెనెడీకి వివరించదలచాను కాబట్టి ఈ సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా శ్రీ విల్సన్ ప్రధానమంత్రి శ్రీ మాక్మిలన్‌ను అర్థించారు.

విల్సన్‌ను కలుసుకోడాని, కెనెడీ అభ్యంతరమేమీ చెప్పలేదుకాని, తను ప్రధానమంత్రి అతిథిగా ఇక్కడికి వచ్చినందున, విల్సన్‌తో సమావేశాన్ని ఏర్పాటుచేసే వ్యవహారం మాక్మిలన్‌కు వదలారని 'టెలిగ్రాఫ్' వ్రాసింది.

పూర్తిగా అధికారికమైన యాత్రకాని సందర్భంలో ఒక విదేశ రాజ్యాధిపతిని ప్రతిపక్ష నాయకుడు విడిగా కలుసుకోవడం సంప్రదాయంగా లేదు. ఏవైనా సన్మానాలు, విందులు జరిగిన సందర్భంలోగాని లేదా అంతరంగిక సమావేశాలలోగాని ఆ అధినేతతో ప్రతిపక్ష నాయకుడు సంభాషణలు జరపవచ్చు; అయితే, ఇప్పుడు కెనెడీ ఇక్కడ ఉండేది స్వల్పకాలం మాత్రమే. దీర్ఘకాలికమైన యాత్రలలోగాని ఇలాంటివాటికి వీలుండదు.

ప్రపంచమహిళాసభలో చైనా ప్రతినిధి అల్లరి

భారత్‌పై అసభ్యారోపణలకు సభికుల ఏవగింపు: పెకింగ్ ప్రతినిధుల నిష్క్రమణ

మాస్కో, జూన్ 29:

ప్రపంచ మహిళా సమావేశంలో నేటిరాత్రి చైనా, 109 రాజ్యాలు ఆమోదించిన సర్వసామాన్య తీర్మానాన్ని త్రోసిపుచ్చి సభలో అల్లరిని లేవదీసింది.

చైనాప్రతినిధి అంతిమప్రకటన చదువుతూవుండగా సభలో కేకలు, ఈలలు, కూతలు వినిపించాయి. చైనాప్రకటన వినతగినది కాదని స్పానిష్ కమ్యూనిస్టు నాయకురాలు సెనార్స డొలారెస్ ఇబారురీ అన్నప్పుడు అత్యధిక సంఖ్యాకులు సుమారు 1500 మంది ప్రతినిధులు హర్షధ్వానాలు చేశారు.

రష్యా, చైనా విధానాలపై ప్రపంచ కమ్యూనిజంలో ఏర్పడిన చీలికలు సమావేశంలో ప్రతిబింబించాయి.

ఇంతకుముందు సమావేశంనుంచి రెండుసార్లు ఇటలీ ప్రతినిధివర్గం నిష్క్రమించింది. భారత, చైనా ప్రతినిధుల మధ్య సంఘర్షణ జరిగింది. చైనాకు ప్రాతినిధ్యం వహించిన శ్రీమతి క్వో సభతీర్మానానికి తమ వ్యతిరేకభావాన్ని తెలియజేశారు. ప్రపంచ మహిళ ఉద్యమంలో కొంతమంది తాము సామ్రాజ్యవాదాన్ని నిరసించకుండా ఇతరులచేత విరసింపచేసే విధానాన్ని ప్రవేశపెట్టటానికి ప్రయత్నిస్తున్నారని, చైనా ప్రతినిధివర్గంపై తీవ్రంగా దాడి చేస్తున్నారని, చైనా ప్రతినిధివర్గం గురించి చైనీయులగురించి కట్టుకథలల్లి లేనిపోని దుష్ప్రచారం సాగిస్తున్నారని ఆమె ఆరోపించారు.

సమావేశంపట్ల గౌరవం చూపవలసిందిగా అధ్యక్షురాలు కోరినప్పటికీ, కూతలు, ఈలలు వినవస్తున్నప్పటికీ ఆమె ఏమాత్రం వెరక్కుండా తమ ధోరణిని సాగించారు. [illegible] మళ్లై సంచరించే వారి [illegible] మరొకసారి [illegible]

ఈ ధోరణి సాగిస్తే వారు తమ ప్రసంగాన్ని ఆపివేయాలని వస్తుందని అధ్యక్షురాలు హెచ్చరించారు. శ్రీమతి క్వో కోపంతో వేదిక విడిచిపెట్టారు. తమ ప్రసంగ పాఠాన్ని అందరికీ పంచి పెడతామని వారుచెప్పారు. మిగతా ప్రసంగం ప్రకటింపబడింది. చైనా

దేశ ప్రతిష్ఠతకు శక్తికొలది తోడ్పడండి

స్త్రీలు చివరివరకు [illegible] శాంతిని సంరక్షిస్తూ ప్రపంచ మహిళల ఉద్యమాన్ని సరియైన మార్గంలో నడుపుతూ సామ్రాజ్యవాదులపై పోరాటం సాగిస్తుందని ప్రకటించింది.

సమావేశానికి [illegible] ప్రతినిధి [illegible] చేయలేదు. దీనివల్ల సమావేశ తీర్మానాలకు, కార్యక్రమానికి వారి విశ్వాసం తేటతెల్లమయ్యింది.

సభ తీర్మానాలు శాంతియుత సహజీవనాన్ని తీవ్రంగా సమర్థిస్తున్నాయి. శాంతి స్థాపన నిరాయుధీకరణలను కోరి ప్రపంచ స్త్రీలు పాటుపడాలని కోరుతున్నాయి.

నేడు తిరిగి ఈ సమావేశంలో చైనాభారత సరిహద్దు తగాదాపై ఉభయదేశాల ప్రతినిధులమధ్య వివాదం చెలరేగింది. చైనా ప్రతినిధి ఒకదానికి మించి భారతీయులపై దాడిచేయటం సాగిస్తూవుండగా అధ్యక్షురాలు పదేపదే తమ వద్దనున్న గంటమోగించారు. మైకులను తీసివేసినప్పటికి మాడా శ్రీమతికో మాట్లాడుతూనే వున్నారు. చివరికి వారుకోపంగా సభను విడిచిపెట్టి వెళ్లారు.

ఈ సంఘర్షణ గత బుధవారం ప్రారంభమయ్యింది. అప్పుడు భారత ప్రతినిధి ఉభయదేశాలమధ్య కల తీవ్ర సంఘర్షణను గురించి ప్రస్తావించిన వెనుక చైనా ప్రతినిధి మాట్లాడకుండా తాత్కాలిక అధ్యక్షురాలిగా వ్యవహరించిన డా. జోన్ కారిట్ (బ్రిటన్) అడ్డగించారు. సభ తాత్కాలికంగా కాస్సేపు ఆపివేయబడింది.

(ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధంగా

(2 వ పేజీ చూడుడు)

ENGINEERING DEGREES & DIPLOMAS

ఈ క్రింది కోర్సులలో విద్య నేర్పుకొనుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. A.M.I.E. (India) EXAMINATION COURSE సివిల్, మెకానికల్, మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగు. ఈ పరీక్ష బి.ఇ. డిగ్రీకి సమానము. ఈ కోర్సులో ప్రవేశమునకు కనీస అర్హత 10 వ స్టాండర్డు/ఎస్.ఎస్.ఎల్.సి. చదివి వుండవలెను. బి.ఎస్‌సి.లకు స్వల్పావధి కోర్సు గలదు.

(a) AUTOMOBILE ENGINEERING DIPLOMA COURSE A.M.I.M.I. (London)

(b) ANDHRA GOVERNMENT TECH. EXAMINATION IN CIVIL ENGINEERING.

పై రెండు కోర్సులకు ప్రవేశమునకైన కనీస అర్హతలు 10 వ స్టాండర్డు/ఎస్.ఎస్.ఎల్.సి. (కొద్ది మార్కులవలన మాత్రమే ప్యాసు కానివారుకూడా దరఖాస్తు చేయవచ్చును). ఉద్యోగములకు పూచీ కలదు.

ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారమునకు ప్రిన్సిపాల్, ANDHRA INSTITUTE OF TECHNOLOGY, HIMAYATNAGAR, HYDERABAD—29. వారికి రు. 1/- ఎం.ఓ. ద్వారా పంపి, పొందవచ్చును. (ఎం. ఓ. కూపనుపై మీపేరు, అడ్రసు పెద్ద అక్షరములలో, విడివిడిగా వ్రాయండి)

సి. జి. బిందుమాధవ రావు,
బి. ఎస్‌సి., బి. ఇ., ఎ. ఎం. ఐ. ఇ. (ఇండియా), ప్రిన్సిపాల్,

తరగతులు 15-7-63 నుండి ప్రారంభమగును.

మా ఆఫీసుకు దారి: హైదరాబాద్‌లోని లిబర్టి టాకీస్‌నుండి హిమయత్‌నగర్ రోడ్ వెంట సుమారు రెండు ఫర్లాంగులు పోస్టాఫీసువైపు వెళ్లండి. అచ్చట యెడమవైపు తిరగండి. కుడివైపునున్న రెండవ బిల్డింగే మా కాలేజి ఆఫీసు.

* వర్గ ప్రకటనలు *

కావలెను

ఎం. ఎస్. ఎస్. సి. మల్టిపర్పస్ స్కూల్, జగన్నాయక్‌పూర్, కాకినాడ.

ఒక తెలుగు-కం-హిందీ పండిట్ కావలెను. అర్హతలతోదరఖాస్తు చేయుచు,ఒకకాపీడిస్ట్రిక్ట్ విద్యుకేషనల్ ఆఫీసర్ కాకినాడవారికి పంపండి.

హెడ్‌మాస్టర్ & కరస్పాండెంటు.

కావలెను

నెలకు 125రూ|| నుండి 220రూ|| జీతము గల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంటు స్టేషనుమాస్టర్లుగను, PUC S. S. L. C; H. S. C; and Matric Pass or fail (boys & girls) శిక్షణ పొందుటకు కావలెను. 50 N.P., M.O. పంపిన ప్రాస్పెక్టస్‌పంపబడును. Principal, B. T. & T. T. College, 6/17, Line, Brodipet, Guntur 2.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సాధారణ పరిపాలన (స్పెషల్) - శాఖ
ఉద్యోగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ హయ్యర్ జ్యుడిషియల్ సర్వీసులలో నేరుగా ఎన్నిక చేయబడుటకై యీ దిగువ ఉదహరించిన ఉద్యోగాలకు 1963 జూలై 31 సాయంకాలం 5 గంటలలోగా దరఖాస్తులు కోరబడుతున్నాయి.

ఉద్యోగం: జిల్లా, మరియు సెషన్స్‌జడ్జి.

ఉద్యోగాల సంఖ్య: నాలుగు

దరఖాస్తుదారునకు అడ్వకేటుగాగాని, ప్లీడరుగాగాని, 7 సంవత్సరములకు తక్కువగాకుండా న్యాయవాద వృత్తిలో అనుభవం వుండాలి. 1963 జనవరి 1 నాటికి వారివయస్సు 45 సంవత్సరములకు మించివుండకూడదు. పూర్తి ఆరోగ్యవంతుడై, చురుకైన అలవాట్లు కలిగి, ఉద్యోగానికి అవరోధంగా వుండే ఏవిధమైన శారీరక లోపాలను కలిగివుండకూడదు.

ఎన్నుకోబడిన అభ్యర్థులు 1100-50-1500-60-1800 స్కేలుపై నెలకు రు. 1,100 ప్రారంభ వేతనంమీద ఒక సంవత్సరంపాటు ప్రొబేషనరీపై నియమించబడతారు

2. అర్హతలను తెలియజేసే సర్టిఫికెట్లతోపాటు దరఖాస్తులు, ఆంధ్రప్రదేశ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి – సామాన్య నిర్వహణ (స్పెషల్) శాఖ, హైదరాబాదు-22 గారికి 1963 జూలై 31 సాయంకాలం 5 గంటలకు చేరవలెను. ఈ కవరులపై రాష్ట్ర జుడిషియల్ సర్వీసులలో జిల్లా [illegible]

3. అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరగుటకుగాని, ఎన్నుకోబడిన అభ్యర్థులు ఉద్యోగంలో చేరుటకై వచ్చుటకుగాని ప్రయాణపు భత్యాలు ఇవ్వబడవు.

వం. ఎం. పురుషోత్తంపాయ్,
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.

టెండరు నోటీసు
విశాఖపట్నం పోర్టు

"వార్ఫు హోల్డింగుయార్డువద్ద కాన్‌టీన్ మరియు రెస్ట్‌షెడ్ కలిపిన కట్టడము కట్టుటకుగాను" అనుభవముగల కంట్రాక్టర్ల వద్దనుండి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లను 1963 జూలై 18వ తేదీ గురువారం మ. 12-00 గంటల వరకు అందునట్లు చీఫ్ ఇంజనీరు, విశాఖపట్నం పోర్టువారిచే కోరబడుచున్నవి.

టెండర్లను అదేరోజు మ. 12-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండరు కమిటీవారిచే తెరువబడును.

టెండరుఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు టెండరు ఒక్కొక్కపనికి ఫారము సెట్టుఒకటికి రు.2/-(రెండు రూపాయలు మాత్రం) వంతున చీఫ్ అకౌంటెంటు (పోర్టు) వారికి ఆఫీసుపనిచేయు దినములలో యేనాడైన రొఖంగా చెల్లించి,పొందిన రశీదును చీఫ్ ఇంజనీరు, విశాఖపట్నం పోర్టువారికి దరఖాస్తుతోపాటు తపాలరది పంపి పొందవచ్చును.

టెండరు ఫారములు వగైరా పోస్టుద్వారా కావలసినవారు ఒక్కొక్కపనికి రు.2/-(రెండు రూపాయలు మాత్రం)ప్యాకింగు మరియు పోస్టు ఖర్చులకు అదనముగా చెల్లించవలెను.

ఎస్టిమేటు మొత్తం: రు. 40,200/-

చీఫ్ ఇంజనీర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రాజమండ్రి ఆంధ్ర పేపర్ మిల్సు శాఖ, రాజమండ్రి
నోటీసు

ఇంతవరకు డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, హైదరాబాద్ (ఏ.పి.) యందు [illegible] ఆంధ్ర పేపరు మిల్సు [illegible] మేనేజరు వారి ఆఫీసు 30-6-63 [illegible] హైదరాబాద్‌నందు [illegible] మార్చబడి, అచ్చటనుండి [illegible] కాబట్టి యిది మొదలు రాజమండ్రి ఆంధ్ర పేపరు మిల్లులకు [illegible] ఉత్తరప్రత్యుత్తరాలన్నియూ డైరెక్టర్ [illegible] & కామర్సు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు [illegible] ఈ క్రింది చిరునామాకు:—

ది జనరల్ మేనేజరు,
ఆంధ్ర పేపరు మిల్సు,
రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా
వారికి పంపవలెను.

హైదరాబాద్, 25-6-63. } జనరల్ మేనేజరు ఆంధ్ర పేపరు మిల్సు

అడ్వాన్సు పొందండి

300, 600 లేక 1200రూ||, 50న.పై. 1రూ|| లేక 2 రూ|| చొప్పున ప్రతిరోజూ, రెండు నెలలో తిరిగి చెల్లించు పద్ధతిపై పొందండి. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయండి.

SUJATA (Pri) LTD., (40), Qutab Road, Delhi.

అమ్మకమునకు

1. రబ్బరు కుషన్‌గల కుర్చీలు—చేవక్రతో చేయబడినవి. 2. స్లయిడ్ ప్రొజక్టరు-బల్బుతో పనిచేసేది. 3. పాత రెక్టిఫయర్.

వివరములకు:

సినిమా మెజస్టిక్ లిమిటెడ్, కాకినాడ.

నోటీసు

ది అనకాపల్లి ఎలక్ట్రికల్ సప్లయ్ కార్పొరేషన్ లిమిటెడ్, అనకాపల్లి

ఇంటెరిం డివిడెండు చెల్లించుటకు కంపెనీ వాటా మార్పుదల పుస్తకములు తేదీ 1963 జూలై 25 మొదలు జూలై 31 వరకు(రెండు దినములు కలిపి) మూసియుంచబడునని ఇందుమూలముగ ప్రకటించడమైనది.

(బోర్డువారి ఉత్తర్వుతో)

మద్రాసు. 25-6-63. } కె.ఎల్. నరసింహారావ్ చైర్మెన్.

వేలం నోటీసు

తూర్పుగోదావరి జిల్లాలో, కోటిపల్లి, పిరవల్లి పాలెం చింతనలంక గ్రామములలోయున్న శ్రీ విజయనగరం మహారాజావారి వేలంపాట లంకలు (1) పెరుగులంక (2) పులుగుల్లంక (3) వేలపులంక (4) తగాయిధాలంక(5) వడమటిలంక (6) పెద్దలంక (7) ముత్యాలమ్మలంక(8) బుర్రిబదువలంక (9) పి. పాయంటులంక (10) ఉత్తరపు జడువలంక(11)గెడలంక (12) పడమటిలంక (పిరవల్లి పాలెం యిలాకా) (13) చింతనలంక బదువ, నికపాలు నానాక్యాపెన్ లీజులు, ఒక సంవత్సరమునకు, ఫసలీ 1373కి, 1963వ సం|| జూలై నెల 5వ తేదీనిన్ని ఆ తదుపరి తేదీలనున్నూ ఉదయం11గంటలకు, కోటిపల్లిలో పి.డబ్ల్యు. ఇంస్పెక్షను బంగళాలో వేలం వేయబడును.

వేలం షరతులున్ను,వేలంకుయున్న ప్రతుల వివరములున్ను కోటిపల్లి లంకల రివిన్యూ ఇంస్పెక్టరు ఆఫీసులో తెలిసికొనవచ్చును.

జి.ఎస్.ఎన్. రామమూర్తి, బి.ఎ.బి.ఎల్. రిసీవరు.

జాయంటు ఫ్యామిలీ ప్రాపర్టీ ఆఫ్ రాజా సాహెబ్ ఆఫ్ విజయనగరం in O. S. No. 120/48 ఆఫ్ సబుకోర్టు, విజయనగరం. [illegible] తే 26-6-63.

టెండరు నోటీసు
ఆగ్నేయ రైల్వే

ఈ రైల్వేమీద వాల్తేరు డివిజన్‌నకు చెందిన విజయనగరమునందు రెండు అంతస్తుల—టైపు II-నివాసగృహములు, ఒక్కొక్కటి 7 బ్లాకులుగల 4 యూనిట్లు నిర్మించుటకు యీ క్రింది సంతకముదారుచే, అనుభవపరులైన కంట్రాక్టర్లవద్దనుండి నిర్ణయించిన ఫారములో సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఎర్నెస్టు సొమ్ము రు. 2500/- టెండర్లను యీ క్రింది సంతకము దారుని వారి ఆఫీసులో 18-7-63 తేదీ సా|| 3 గంటల వరకు అందుకొనబడును. టెండర్ల పూర్తి వివరములుగల టెండరు ఫారములు కావలసినవారు (వీనిని యితరులకు మార్చకూడదు) యీ క్రింది సంతకముదారునుండి సెట్టు ఒకటికి రొఖముగా రు. 5/-(తిరుగు జమరాని మొత్తం) వంతున చెల్లించి 3-7-63 తేదీన గాని,అదిమొదలుగానిపనిచేయుదినములల్లో యేనాడైనను పొందవచ్చును. టెండర్లు తెరుచు దినమున టెండరు ఫారములు అమ్మబడవు. ఎర్నెస్టు సొమ్ము డిపాజిటులేని టెండరు నిరాకరింపబడును.

డివిజనల్ సూపరింటెండెంటు (ఇంజనీరింగ్) వాల్తేరు.

వేలము ప్రకటన

కొత్తగా దిగుమతి అయినట్టి ఈ క్రింద వివరించిన ప్రజాపరణగల తాజా అండమాన్ కలపజాతులు బహిరంగవేలమున 11-7-63 తేదీ ఉ|| 11 గంటలకు యీ క్రింది సంతకముదారుని ఆఫీసునందు విక్రయింపబడును.

1. కోత కలపజాతులు	టన్నులు
గురుజన్ కోతదుంటలు	78
గురుజన్ మాను మొద్దులు	44
బాదమ్ కోతదుంటలు (బట్టీ పట్టినవి)	20
పెక్కిరి గట్టి కలప కోత దుంటలు	4
పెడక్ కోత దుంటలు	109
హావప్	77
పెక్కిరి గట్టి కలప కుఱువలు	1
2. గుండ్రని మొద్దులు	
గురుజన్ మొద్దులు	30
	363

పాటలో పాల్గొనదలచినవారందరు, పాట ప్రారంభించుటకు ముందుగా రు. 500/- [illegible] పాట [illegible] మొత్తముపై 25% చెల్లించవలెను. [illegible]

(మి. ఎం. తిమ్మయ్య,)
[illegible] ఆఫ్ ఫారెస్ట్సు [illegible] మద్రాసు-9.

మాస్కో మహిళా సభలో చైనా అల్లరి

(1 వ పేజీ తరువాయి)

చైనీయులకు జనాలు ఇవ్వకునే హక్కును నిరాకరించేందుకు శ్రీమతి కోద్. కారిట్‌ను విమర్శించారు.

ఈ వివాదం శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కారం కావాలని చైనా కోరుతున్నదని భారత్ చైనా ఉపసంహారం జరిగిన వెనుక చైనా ప్రాంతంలో 90,000 చ. కిలో మీటర్లను ఆక్రమించుకున్నదని ఆమె ఆరోపించారు. భారతీయులు ఈ సభను నిర్లక్ష్యం చేయటానికి చూస్తున్నారని ఆమె అన్నారు.

భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన శ్రీమతి సుభద్రజోషి భారత ప్రతినిధివర్గం చైనీయులకు కోపం తెప్పించాలనే ఉద్దేశంతో లేదని సరిహద్దు వివాదం యొక్క ప్రమాదాన్ని గూర్చి హెచ్చరించాలని మాత్రమే కోరుతున్నదని తెల్పారు. దూషణలవల్ల ఉభయ దేశాలు చేరువకురాలేవని వారన్నారు. భారత్ సామ్రాజ్యవాదం పై పోరాటం సాగిస్తూనే వున్నదని వారు తెల్పారు. భారత ప్రభుత్వం ఏట్టి షరతులు లేకుండా కొలంబో ప్రతిపాదనలను అంగీకరించిందని చైనా కూడా వాటిని అంగీకరించాలని వారు కోరారు.

శ్రీమతికోద్ భారత ప్రతినిధివర్గం ఈ సమావేశ కృషిని చిత్రవధ చేయటానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఈ మాటకు సభికులు ఆక్షేపణలు తెల్పారు. ప్రధాని శ్రీ నెహ్రూ సరిహద్దులో దురాక్రమణ జరిపిస్తున్నారని కూడా ఆమె ఆరోపించారు.

వారంరోజులు జరిగిన ఈ సమావేశం నేటితో ఆఖరయ్యింది.

ప్రపంచ స్త్రీలకు విజ్ఞప్తి చేస్తూ సమావేశంచేసిన తీర్మానం ప్రత్యేకదేశాలపై దాడి చేసే అంశాలను ప్రస్తావించకుండా వదిలివేసింది.

తీర్మానాలకు వ్యతిరేకంగా వోటుచేసిన రాజ్యాలు చైనా, ఉత్తర వియత్నాం. ఉత్తర కొరియా, ఆల్బేనియా ఏటూ వోటు చేయకుండా తటస్థంగా ఊరుకున్నాయి.

చైనా మహిళ మాట్లాడి తర్వాత అధ్యక్షురాలు వేదికనెక్కి "మనమంతా ఒకరినొకరం గౌరవించుకుంటాం. మనలోపాటు సోదరీభావాన్ని వెంట తీసుకుని వెళ్తున్నాం... దురదృష్టవశాత్తు పొరుగువంతుడైన మన చైనా స్నేహితురాళ్ళు పనికిరానిదిగ ప్రసంగాన్ని ప్రారంభించారు" తాము పొరపడినట్లు వారికి తెలియవలెనందనికూడా అధ్యక్షురాలు అన్నారు. ఆమె మూడు నిమిషాలసేపు మాట్లాడారు. అంతసేపు చైనా ప్రతినిధి వర్గం మౌనంగా కూర్చున్నది.

వోటింగు జరిగిన తర్వాత చైనా ఎందుకు సభ తీర్మానాలను ఆమోదించలేదో వివరించటానికి అవకాశం ఇవ్వబడింది. తీర్మానాలు అమెరికాసామ్రాజ్యవాదంలో సాగుతున్న సామ్రాజ్య వాదాన్ని, దురాక్రమణవిధానాన్ని ఖండించటం, కైటపెట్టటం చేయజాలకపోయినందునతాము వాటిని వ్యతిరేకించినట్టు చైనా ప్రకటించింది.

అగనంపూడిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

విశాఖపట్నం, జూన్ 24: ఇక్కడికి 10 మైళ్ళలోని అగనంపూడి గ్రామంలో లంకలపాలెం పంచాయతీ సమితివారు నెలకొల్పిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి యీనెల 15వ ప్రణాళికలమంత్రి డా|| ఎం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ రాజాసాగి శీతారామరాజు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మామిడి అప్పలనాయుడు, కొణ్యా అప్పలరాజు,ఆరికరేవుల పిరభద్రరావు,విలిశెట్టి రామన్నదొర, శ్రీమతి బొండాడ రామానుజమ్మగార్లు మంత్రికి సన్మానపత్రాలు సమర్పించారు. కోటవురట్ల సమితి అధ్యక్షుడు శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు, శ్రీ పి. సోమయాజులుగార్లు బాకు అవసరాలను మంత్రిగార్కి మనవి చేశారు. మంత్రిగారు సన్మానపత్రాలకు సమాధానమిచ్చిన పిదప శ్రీ పయిల వన్యాసినాయుడు వందనసమర్పణం చేశారు.

అడ్డతీగల బ్లాకులో గిరిజనుల శ్రమదానం

అడ్డతీగల, జూన్ 26: ఈ నెల 9 నుండి 15 వ తేదీవరకు అడ్డతీగల బ్లాకు అధ్వర్యమున గ్రామ స్వచ్ఛంద సేవాదళములచే శ్రమదాన కార్యక్రమము నిర్వహించబడినది. వివిధ గ్రామములకు చెందిన గిరిజనులు పాఠశాల భవనములు కట్టుట, సామాజిక కేంద్రములు నిర్మించుట, కంపోస్టు గోతులు త్రవ్వుట, చెరువులు బాగుచేయుట మొదలగుపనులు చేశారు. ఈ వారములో మొత్తము రు 3378 విలువగల పని శ్రమదానముతో చేయడమైనది.

వండ్రపాలు గ్రామ స్వచ్ఛంద సేవాదళము గ్రామచెరువు పండుండెడి మట్టి తీసి గట్టువేసి చేపలపెంపకమున కనువుగా చెరువును తయారుచేశారు. గ్రామ పంచాయతీ ప్రసిడెంట్లు, సభ్యులు శ్రమదాన కార్యక్రమములో అత్యంతశ్రద్ధ చూపారు.

పంచాయతీ అధ్యక్షునికి 18 నెలలు కఠిన శిక్ష

తిరుత్తని, జూన్ 25: తిరుత్తని తాలూకా "అయ్యనేరి" గ్రామ పంచాయతీ అధ్యక్షుడు, శ్రీ ఎ. గోవిందసెట్టి పంచాయతీ ద్రవ్యము 3209-62 రూపాయలను అపహరించిన కారణముతో రామకృష్ణ రాజా పేట పోలీసులు, తిరుత్తని మొదటి తరగతి మేజస్ట్రేటు వద్ద నేరారోపణం చేశారు.

మేజస్ట్రేట్ శ్రీ కె. ఆర్. కోదండరామన్ ఈ నేరాన్ని సమగ్రంగా విచారించి, ముద్దాయి శ్రీ గోవిందసెట్టిని నేరస్థుడుగా నిర్ణయించి 18 మాసములు కఠిన శిక్షను విధిస్తూ తీర్పు చెప్పారు. (వ్య. వి.)

అధిక వ్యవసాయోత్పత్తికి కేంద్రప్రభుత్వ పథకం

వివిధరాష్ట్రాల తాలూకు 140 జిల్లాల్లో అమలు: డా|| రాంసుభాగ్‌సింగ్ వెల్లడి

నాగపూర్, జూన్ 25: వ్యవసాయోత్పత్తిని పెంచటానికి కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని రచించిందని, ఈ పథకంక్రింద వివిధ రాష్ట్రాలలో 140 జిల్లాలను ఎన్నుకోవటం జరుగుతుందని కేంద్ర వ్యవసాయమంత్రి డా|| రామ్ సుభాగ్‌సింగ్ నేడిచట పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

ఈ జిల్లాల్లో 40 శాతం వాటిల్లో పూర్తిగా వరిపంటను పండిస్తారని మిగతా జిల్లాల్లో గోధుమలు, ధాన్యాలు పండిస్తారని వారు తెల్పారు.

ఈ పథకాన్ని తక్షణం అమలుపరచవలసిందిగా కేంద్రప్రభుత్వం రాష్ట్రాలన్నిటికీ సిఫార్సుచేసిందని, వారు తెల్పారు. ఈ పథకం జరిగే పేద్యం పేకేజీ కార్యక్రమ ప్రాంతాలలో అమలుజరుగుతున్న వ్యరూపంలో జరుగుతుందని వ్యవసాయోత్పత్తిని పెంచటానికి ఈ ప్రత్యేకజిల్లాల రైతులకు తగు సహాయమంతా యివ్వబడుతుందని వారు చెప్పారు.

ముఖ్యమైన పంటలు, నిల్వవుండనిపంటలు ప్రధానమైన ఆహార పంటలను పండించే రైతులకు న్యాయసమ్మతమైన ధరలను లభింపజేయటానికి వ్యవసాయ, విక్రయ, తనిఖీ శాఖల డైరక్టర్ల వ్యవస్థ త్వరలో చురుగ్గా పనిసాగిస్తుందని వారు తెల్పారు. వివిధ ప్రాంతాలలోని మార్కెట్లపై కన్నువేసి వుంచాలని వాటిని క్రమబద్ధంచేయాలని తామీవ్యవస్థకు సూచించినట్టు వారు తెల్పారు. మధ్యవర్తులను తొలగించటానికి, సహకార విక్రయ సంఘాలను ప్రచారంలోనికి తేవటానికి ఈ శాఖ ప్రయత్నిస్తుందని వారు తెల్పారు. గ్రామీణప్రాంతాలలో సరకులను పరిశుభ్రపరిచే పరిశ్రమలకు ప్రోత్సాహం యివ్వాలని వారీ శాఖకు సూచించారు.

జనుము, ప్రత్తికి తగు విక్రయ సదుపాయాలను చేసినట్టు వారు తెల్పారు. ఇతర పంటలకు కూడా అట్టి సదుపాయాలను విస్తరింపనున్నట్టు వారు వెల్లడిచేశారు.

1962-63 లో భారత్‌లో గోధుమపంట విషయంలో కవబడిన వైఖరి అత్యుత్తమైనదని వివిధదేశాలలోని గోధుమపంటను గూర్చి పరిశోధనజరిపిన అమెరికా, తదితరదేశాల నిపుణలబృందం నిర్ధారణచేసిందని వ్యవసాయ మంత్రి వెల్లడిచేశారు. ఈ విషయమై ఇంకా అధికార వివేదిక రావలసియున్నదని వారు తెల్పారు.

క్రిందటేడు భారత్ పండించిన గోధుములు 116 లక్షల టన్నులు. ఈ ఏడాది గోధుమ పంట యింకా ఎక్కువగా ఉండవచ్చును.

కేంద్రప్రభుత్వం ఈ ఏడాది ప్రత్తికి నిర్ణయించిన కనీస, గరిష్ఠ ధరలను మార్చబోదని మంత్రి తెల్పారు. ప్రతి ప్రమాణం గురించి పరిశోధనాసంఘం కట్టిన అంచనా సంతృప్తికరంగాలేదని వారు వప్పుకున్నారు. ఈ వంటంలో ఉత్పత్తిదార్లకుకూడా ప్రాతినిధ్యం యివ్వాలని తామిప్పుడు సూచించామని వారు తెల్పారు.

మెహతాబ్ పట్నాయక్ ఘర్షణ

(1 వ పేజీ తరువాయి)

సంస్థాపించబడినప్పటినుండి ప్రజాతంత్ర ప్రచారసమితి నిధులను వసూలుచేసుకుంటున్నది నిజమే, సమితి లెక్కలన్నీ సక్రమంగా వుంచబడినవి. ఆ సమయంలో శ్రీ బి. పట్నాయక్‌గాని, లేక శ్రీ మిత్రాగాని ఎవరికైనా సహాయపడే స్థితిలోలేరు. ఎందుకంటే వాళ్లే స్థిరపడలేదు. గణాన్ని ఇంత త్వరగా మరచిపోరాదు.ఉపముఖ్యమంత్రిగావుంటూ శ్రీమిత్రా వ్యాపారము (చాలావరకు ఒరిస్సాప్రభుత్వంతో) సాగిస్తూవున్నారనీ, గత మూడు నాలుగు ఏండ్లలో రు 16 లక్షలు లాభము గడించారని ముఖ్యమంత్రి ఒప్పుకున్నారు. అంతేగాకుండా ఈ వ్యాపారములో శ్రీ మిత్రాకు తాను సహాయముచేస్తున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి చేసిన ఈ ప్రకటన కాంగ్రెసును చాలాకఠినపరిస్థితికి తెచ్చింది. న్యాయదృష్ట్యానేగాకుండా ప్రజామర్యాదదృష్ట్యాకూడా ఈ హంశంపై కాంగ్రెసు అచ్చితమైన ఆదేశము యివ్వాలి. ఒక మంత్రి ప్రభుత్వముతో వ్యాపారాన్ని కొనసాగించి పెద్దలాభము గడించడము తీవ్ర ఆక్షేపణీయము. కాంగ్రెసు అధికారులు విచారింపవలసినది, ప్రజలు తీర్పు యివ్వవలసినది ఈ విషయము."

శ్రీ పట్నాయక్ జవాబు

రాజకీయాలపైన, పార్టీలపైన తుదితీర్పు విచ్చేవారు ప్రజలేనని, వోటింగ్‌ద్వారా ప్రజలిచ్చే తీర్పునమాత్రమే తాను గుర్తిస్తానని, డా|| మెహతాబ్‌గాని లేక ఏ ఇతర రాజకీయ వాయకుడైనా ఎప్పుడు కోరినా కటక్‌లో బహిరంగసభ జరిపి ప్రజలముందు అన్ని విషయాలను తేల్చుకునేందుకు తానుసిద్ధమేనని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ విన్న డా|| మెహతాబ్ ప్రకటనకు సమాధానంగా చెప్పారు.

వార్తలకొరకిచ్చిన ప్రకటనలో ముఖ్యమంత్రి యింకా యిలా అన్నారు: "1951-56 మధ్యకాలములో ఒరిస్సా రాజకీయాలతో తనకేమీ సంబంధములేదని డా|| మెహతాబ్ చెప్పారు. అలాంటప్పుడు బొంబాయి రాజభవనంనుండి ఒరిస్సాలోని వివిధ రాజకీయ నాయకులకు ఏదో పుట్టి మునిగినట్లు కొన్ని నెలలపాటు టెలిఫోన్ చేయడమెందుకు? అప్పటి ఒరిస్సా ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ప్రకటనలు జారీ చేయడమెందుకు?

శ్రీ బిరెన్ మిత్రాతుగాని లేక శ్రీ మాబీయాగాని సమర్థించవలసినంత అవసరము నాకేమీ లేదు. రాష్ట్రప్రభుత్వంతో శ్రీ మిత్రాకు వ్యాపార సంబంధాలు వున్నాయని నేను చెప్పలేదు. నా ప్రోద్బలంతోనే 1959 లో శ్రీ మిత్రా వ్యాపారం ప్రారంభించారు. అప్పుడు ఆయన మంత్రికాదు శ్రీ మిత్రా కంపెనీకి రాష్ట్రప్రభుత్వంతో నేరుగా వ్యాపార లావాదేవీలు ఎప్పుడూ లేవు. ప్రభుత్వములో చేరినప్పటినుండి శ్రీ మిత్రా, కంపెనీ డైరెక్టరుగా కూడా వుండటములేదు. డా|| మెహతాబ్ వాస్తవాలను వక్రీకరించి మరో విధంగా మార్చి చెప్పడము దురదృష్టకరము.

కేంద్ర ప్రభుత్వము రెండుసార్లు తిరస్కరించినా, అప్పటి ముఖ్యమంత్రిగా వున్న తమ సిఫార్సుల ద్వారా సిరాజుద్దీన్ క్రోమైట్ మైనింగ్ కౌలును పొందాడన్న విషయాన్ని ఒప్పుకున్నందుకు నాకు చాలా సంతోషము ఈఒప్పుకోటంవల్ల, సిరాజుద్దీన్ అండ్ కంపెనీ పట్ల శ్రీ మాలవీయ అభిమానము చూపాడన్న ఆరోపణ నిరాధారమని డా|| మెహతాబ్ స్పష్టపరచారు

1947-51 మధ్య కాలంలో నేను, శ్రీ మిత్రా స్థిరపడలేదని డా|| మెహతాబ్ అన్నారు. ఆ కాలములో అస్సాం, కాశ్మీర్, ఇండొనేషియాతోసహా ఆగ్నేయ ఆసియాలో కళింగా ఎయిర్‌లైన్స్ పనిచేస్తున్నది. ఐరోపాలో పెద్ద ఏజెన్సీలుండేవి. కళింగా ఎర్‌లైన్స్ కొన్ని మిలియన్ల రూపాయలు సంపాదించింది. సస్యుల రూపంగా రు 20 లక్షలకుపైగా చెల్లించింది. ఈ విషయంలో ఇంతకుమించి చెప్పడం అనవసరము.

సిరాజుద్దీన్ కంపెనీతోసహా పలుసంస్థల నుండి పెద్ద మొత్తాలు స్వీకరించినట్లు చివరకు డా|| మెహతాబ్ అంగీకరించినందుకు నాకు చాలాసంతోషము. రాజకీయ నాయకుడుగా ఆయన స్వీకరించిన విధి విరాళాలు రాజకీయ మర్యాద పరిధులలోనికి రానివని పరిగణించబడజాలవని నేను చెప్పగలను"

పాకిస్తాన్‌కు అణు విద్యుచ్ఛక్తి కేంద్రాలు

రష్యా ప్రతిపాదన

కరాచి, జూన్ 28: పాకిస్తాన్‌లో అణ విద్యుదుత్పాదన కేంద్రాల స్థాపనకు సోవియట్ యూనియన్, జెకోస్లావేకియాలు ప్రతిపాదనలు చేశాయని పాకిస్తాన్ ప్రెస్ అసోసియేషన్ వెల్లడించింది. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ త్వరలో ఒక నిర్ణయం జరుగగలదనీ కూడా యీ సంఘం తెలియజేసింది.

3 వ్యాపార సంస్థలపై పోలీసుల దాడి

సరకుల అమ్మకంలో అక్రమాలు సాగిస్తున్న నేరం

కలకత్తా, జూన్ 29: కలకత్తా పోలీసులు గత రెండు రోజుల్లో కలకత్తాలోని మూడు ప్రముఖ వ్యాపారసంస్థలపై దాడిజరిపి ఫార్వర్డ్ కంట్రాక్టు (క్రమబద్ధం) చట్టం, 1952 ఉల్లంఘింప బడుతున్నట్టు సాక్ష్యమిచ్చే అనేక పత్రాలను, కాగితాలను స్వాధీనం చేసుకున్నారు.

నిత్య జీవితావసర వస్తువుల ధరలనుగూర్చి ఈమూడు సంస్థలు కొంతకాలంగా భారత్‌లోని ఇతర కేంద్రాలను టెలిఫోను తదితర మార్గాలద్వారా సంప్రతించి ధరలను అంచనా వేసుకుంటున్నాయి. ఆధారలనుబట్టి ఈసరకుల అమ్మకాన్ని తమకు లాభదాయకంగా అదుపులో పెదుతున్నాయని పోలీసులు తెల్పారు.

ఫార్వర్డ్ మార్కెట్టుల సంఘం ఆదేశంతో పోలీసులు ఈ దాడులు జరిపారు.

ఆంధ్ర వాణిజ్యమండలి కార్యవర్గం

మద్రాస్, జూన్ 28: ఈనెల 27 న జరిగిన సర్వసభ్య సమావేశములో ఈ క్రింది వారు ఆంధ్ర వాణిజ్యమండలి కార్యవర్గమునకు ఎన్నికైనారు:

అధ్యక్షులుగా శ్రీ పి. సంపూర్ణజిత్, ఉపాధ్యక్షులు: శ్రీ పి. బ్రహ్మయ్య, వి. జి. ఎస్. వి. ప్రసాద్, యం. హరిశ్చంద్ర ప్రసాద్.

అనుబంధ సంస్థల ప్రతినిధులు: శ్రీ టి. ఎస్. కృష్ణమూర్తి మద్రాస్; శ్రీ సి. మనోహర్ మద్రాస్; శ్రీ ఆర్. డి. యల్. నరసింహమూర్తి మచిలీపట్నం; శ్రీ వత్స నారాయణ అగర్వాల్ హైదరాబాద్.

రాష్ట్రేతర సభ్యుల ప్రతినిధులు: శ్రీ వి. యల్. దత్; కె. కృష్ణపిళ్లై, చిత్తూరు; శ్రీ కె. ఆర్. నందగోపాల్, సికింద్రాబాద్; శ్రీ వై. వెంకన్న, కారంచేడు;

స్థానిక సభ్యుల ప్రతినిధులు:- శ్రీయుతులు వి. అనంతంసెట్టి, వి. ఆర్. భక్తవత్సలం, ఎస్. నటరాజన్, శ్రీ పి. ఎ. పద్మనాభ గుప్త.

గాంధిమిషన్ దీనజనసేవ

నెల్లూరు, జూన్ 29: గాంధీమిషన్‌వారు ఇచ్చిన పుష్కలమైన ఆహార పదార్థాలను శ్రీదాసరి పిరయ్య ఇక్కడ నవాబుపేటలోని పేద కుటుంబాల వారికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమం స్థానిక గాంధీమిషన్ అధ్యక్షులు డా|| పాపారావు సమక్షంలో శ్రీ చిలా పిచ్చయ్య సమక్షంలో జరుగబడినది. గాంధీ ఆశయాలలో ఇలాంటి దీనజనసేవ ఒకటని డా|| పాపారావు తెల్పారు. (వ్య. వి.)

హైదరాబాద్ వార్తలు

మేయర్ పదవికి అభ్యర్థులు

స్థాయి సంఘంలో ఖాళీలకు ఎన్నికలు

హైదరాబాద్, జూన్ 29: ఈ సంవత్సరము శ్రీమతి కుముదినీదేవి స్థానే మేయరు పదవికి ముగ్గురు అభ్యర్థులుగా కనిపిస్తున్నారు. వారు: శ్రీయుతులు బనారసిలాల్ గుప్తా, రాంరావు డోకే, ఎస్. యం. జీలానీలు. ఈ సంవత్సరము మేయరు పదవి హైదరాబాద్ వారికి. డిప్యూటీ మేయరు పదవి సికింద్రాబాద్ సభ్యులలో ఒకరికి చెందవలసి వుంది. డిప్యూటీ మేయర్ పదవికి శ్రీ అల్లాడి వెంకయ్య పేరు వినిపిస్తోంది.

స్థాయి సంఘంలోని 8 ఖాళీల భర్తీకి ఎన్నిక జూలై 15 ప్రాంతములో జరుగుతుంది.

పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాద్, జూన్ 29: శ్రీ బండారుపల్లి రామయ్యను జులై 15 నుండి నరసారావుపేట తాలూకా ఎద్దనపూడి పంచాయతీ అధ్యక్షపదవినుండి తొలగించాలని నరసారావుపేట రెవిన్యూడివిజనల్ ఆఫీసరు ఉత్తర్వు చేశారు.

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాద్, జూన్ 29: ప్రణాళికలు పంచాయతీ రాజ్యమంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి జూలై 1 న బోధన్‌వెళ్లి, సాయంత్రానికి తిరిగి వస్తారు.

ధర్మాదాయాల మంత్రిణి శ్రీమతి టి. సదాలక్ష్మి జులై 2 వ తేదీన మచిలీపట్నంవెళ్లి 3 వ తేదీన తిరిగి వస్తారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జూన్ 29: ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఎస్. యం. శ్రీనగేష్ ఆంధ్రప్రదేశ్ షికార్‌క్లబ్ ఏర్పాటుచేసిన ప్రథమ చికిత్సాకేంద్రమును ప్రారంభించారు. శ్రీమతి రాజకుమారి శ్రీనగేష్‌కూడా వుత్సవానికి వచ్చారు.

హైదరాబాద్, జూన్ 29: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచారశాఖ నేడు పరిగణించబడిన విలేఖరులకు అత్యవసర పరిస్థితిలో ప్రత్యేకం ప్రవర్తనా నియమావళిని సరఫరాచేశారు.

క్రీడారంగం

క్రిష్ణన్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్సుకు ఎమర్సన్ రాక

వింబుల్డన్ పోటీలలో మరికొన్ని ఫలితాలు

లండన్, జూన్ 29: ఈ సంవత్సరం వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ సాధించగలడని భావించబడుతున్న ఆస్ట్రేలియన్ పోతగరి ఆర్. ఎమర్సన్ నేడు క్వార్టర్ ఫైనల్సు ముందు ఘట్టంలో భారత ప్రముఖ ఆటగాడు ఆర్. కృష్ణన్‌ను సరాసరి సెట్లలో 6-1, 6-4, 6-0 గేములతో ఓడించి వేశారు. సీడ్ చెయ్యబడిన మార్టిన్ ముల్లిగన్ (ఆస్ట్రేలియా) విరుటి డబుల్స్ విజేతలు ఫ్రెడ్ స్టోలే, బాబ్ హెవిట్‌లు ఓడిపోవడం నేటి మ్యాచీలలో మరి కొన్ని విశేషాలు.

స్టోల్, హెవిట్‌లు డబుల్స్ మ్యాచీలకు ప్రథమ గణ్యస్థానం (ఒకటవ సీడెడ్‌జంట) పొంది వుండటం గమనార్హం.

పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్సులో క్రిందివారి మధ్య పోటీలు జరుగగలవు:

ఎమర్సన్ (ఆస్ట్రేలియా): బుంగెర్ట్ (పశ్చిమ జర్మనీ).

మెకెన్లీ (అమెరికా): విల్సన్ (బ్రిటన్)

ఫ్రాంక్ ఫ్రోలింగ్ (అమెరికా), స్టోలే (ఆస్ట్రేలియా) క్రిస్టియన్ ఖుంకే (పశ్చిమ జర్మనీ): సంటానా (స్పెయిన్).

గంటకూడా పట్టని కృష్ణన్ పోటీ

ఎమర్సన్, కృష్ణను వాల్గవ రౌండ్‌లో ఓడించేందుకు గంటయినా పట్టలేదు.

1960 లోను 1961 లోను వింబుల్డన్ సెమి ఫైనల్సు చేరుకొన్న ఆర్. కృష్ణన్ రెండేళ్ళక్రితం ఎమర్సన్‌ను సరాసరి సెట్లలో ఓడించి వున్నారు.

నేడు రెండవసెట్‌లో మాత్రం కృష్ణన్ గొప్ప ఆటను, మాటలు ఆటను ప్రదర్శించారు: ఏమైనా ఓటమి విరాళ [illegible] మొదటే తొలగి చూపింది.

ఎమర్సన్ ప్రక్కలైనుంకు, [illegible] బ్యాక్‌హ్యాండ్, ఫోర్‌హ్యాండ్ రీతుల[illegible] కోతగా బంతి పంపితే కృష్ణన్[illegible] ధానమే లేకపోయింది. [illegible] సెట్‌ను 14 నిమిషాలలో[illegible] 13 నిమిషాలలోను గెలు[illegible]

రెండవ సెట్‌కు [illegible] పెట్టింది. వర్షం [illegible] అంతరాయం కలిగె [illegible] ఆటకు ఈపోటీ ముగిసి [illegible]

కృష్ణన్ తన పటిమను [illegible] నేరలేదు. ఆయన సర్విస్ [illegible] క్షవిదర్శనమైనది. ఐదుసార్లు డబుల్‌ఫా[illegible] చేశారు. సర్విస్ గేము తెచ్చుకోడానికి [illegible] ప్రయాసపడవలసి వచ్చింది. చాలా గేములు "డ్యూస్"వరకు సాగినవి. రెండవసెట్‌లో ఒక సందర్భంలో కృష్ణన్ 4 3 గేముల ఆధిక్యత సంపాదించివున్నారు. కాని అప్పుడు ఎమర్సన్ విజృంభించి లైను అవతలకు బంతిగాకొట్టి, కృష్ణన్ సర్విస్ గేమునే గెలుచుకొని సెట్ తీసుకొని, ఇక విజయుగమ్యం సుగమం చేసుకొన్నారు.

నేడు జరిగిన మ్యాచీలలో అంతిముఖ్యమైన వాటి ఫలితాలివి (మొదట పేర్కొన్నవారు గెలుపొందినట్లు):

పురుషుల సింగిల్స్: వాల్గవరౌండ్ బంగెర్ట్ (జర్మనీ): అరిల్లా (స్పెయిన్) 4-6-6 3,6-0. 10-12,7,5.

ఆర్. కె. విల్సన్ (బ్రిటన్) ఎమ్. ఎఫ్. ముల్లిగన్ (ఆస్ట్రేలియా) 6-4,6-1,9-7.

ఎఫ్. ఫ్రోలింగ్ (అమెరికా) ఆర్. టైలర్ (బ్రిటన్) 2-6,6-4, 7-9,6-2, 15-13.

డబుల్స్: మూడవరౌండ్‌పోన్, టైలర్ (బ్రిటన్): స్టోలే, హెవిట్ (ఆస్ట్రేలియా) 6-2,6-2,7-5.

తిరువణ్ణామలై ఉప ఎన్నిక

తిరువణ్ణామలై, జూన్ 30: తిరువణ్ణామలై ఉప ఎన్నికలో నిన్న పోలింగ్ ప్రశాంతముగా జరిగింది. మొత్తము 97,817 ఓటర్లలో 75%కు పైగా ఓటుచేసి వుంటారని అంచనా, పల్లె ప్రాంతాలలో పోలింగ్ జోరుగ వుంది.

ఒకపోలింగ్ కేంద్రంలో మధ్యాహ్నం 3 గంటలకల్లా 86% ఓటు చేసినట్లు జిల్లా కలెక్టరు తెలియజేశారు. తిరువణ్ణామలై మునిసిపలు హద్దుల్లోని కిల్పత్తూరులో ఒక స్త్రీల పోలింగ్ కేంద్రములో 830 మందికి 791 మంది ఓటుచేశారు. అనేచోట్ల పురుషుల పోలింగ్ కేంద్రములో 1110 మందికి 906 మంది ఓటుచేశారు. పోలింగ్ పూర్తికాగానే 25వ తేదీనుండి అక్కడ మకాంవేసిన ముఖ్యమంత్రి శ్రీ కామరాజు మద్రాస్‌కు బయలుదేరి వెళ్లారు.

కాంగ్రెసుసభ్యుడు శ్రీ పళనిపిళ్లై మరణంవల్ల ఏర్పడ్డఖాళీకి ఈ ఉపఎన్నిక జరుగుతుంది. ఈ ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ భద్రాచలంపిళ్లై, డి. ఎం. కె. అభ్యర్థిగా శ్రీ షన్ముగంలు పోటీ చేస్తున్నారు. ఇది నూటిపోటీ.

జూనియర్ హిందీ పండిత ట్రెయినింగ్

రాజమండ్రి, జూన్ 27: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి పథకము ననుసరించి సెకండ్రీ ట్రెయినింగ్ తరగతులను స్థానిక హిందీ ప్రేమీ మండలి [illegible] నడుపుటకు నిశ్చయించబడినది. రెండవ పర్యాయము శిక్షణ తరగతి, జూలై 7 నుండి ప్రారంభమగును. శిక్షణకాలము 9 మాసములు.

భారత వాలీబాల్ జట్టుకు 5 వ స్థానం

న్యూఢిల్లీ, జూన్ 29: వాలుగోగాడ్‌లో 26 వ తేదీన సమాప్తమైన అంతర్జాతీయ వాలీబాల్ టోర్నమెంటులో పురుషుల పోటీలలో (పోగ్, స్త్రీలపోటీలలో మాస్కో) ప్రథమ స్థానం సాధించినవి.

(ప్రాగ్, మాస్కో, వార్సా, రుమ్యా ఫెడరేషన్, ఢిల్లీ, ఒలకరెస్ట్ టీములు ఈటోర్నమెంటులో పాల్గొన్నవి. ఢిల్లీకి ఐదవస్థానం లభించింది.

కిరాణా వర్తకుని అరెస్టు

బాలికను వేధించినందుకు జులమానా

హైదరాబాద్, జూన్ 29: ఒక బాలికను వేధించినందుకుగాను సంగారెడ్డి సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. పి. తివారి గడ్డి అన్నారం కిరాణా వర్తకుడు [illegible] అనే వానిని అరెస్టుచేశారు. వెంటనే వానిని మాజిస్ట్రేటు ముందు హాజరుపరచగా ఆయన నేరస్థునికి రు 40 జులమానా లేదా ప్రత్యామ్నాయముగా 6 రోజుల [illegible] శిక్ష విధించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

మంగళవారం, జూలై 2

హైదరాబాద్-ఎ (405.4 మీటర్లు)

ఉ|| 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 సమ్మేళనం 7-20 హిందూస్థానీ సంగీత శిక్షణ 7-30 సుగంసంగీత్ 7-45 శాస్త్రీయ సంగీత్ 8-15 విజయవాడపలె 9-00 ప్రసార సమాప్తి.

మ|| 11-40 ఉన్నత తరగతులకు సాహిత్యములో రసవద్ఘట్టములు 12-10 పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-20 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు 1-40 హిం. వా. 2-00 బి పలె 2-10 ఉ. వా. 2-20 బి పలె 2-30 ప్రసార సమాప్తి.

సా|| 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 సుగంసంగీత్: మోహనరాజా 6-30 నగరవాణి నగరశ్రోతలకు 7-15 కన్నడ శ్రోతలకు 7-30 బి పలె 7-45 రేడియో వార్తావాహిని 8-00 శ్రోతలుకోరిన పాటలు 8-30 వి. బి. కనకదుర్గ: వయొలిన్ 8-55 నేటి ముఖ్యాంశం 9-15 ఉ. వా. 9-30 విశ్వవిద్యాలయాలకు 10-00 లక్ష్మీశంకర్: ఖయాల్ 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి) (89.42 మీటర్లు.)

ఉ|| 6-30 ఎ పలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ పలె 9-00 ప్రసారసమాప్తి.

(42.02 మీటర్లు)

మ|| 11-40 ఎ పలె 12-10 వి. బి. కనకదుర్గ: వయొలిన్ 12-30 ఎ పలె 2 వాతావరణ సూచన 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు.)

సా|| 6-00 ఎ పలె 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్యనందిని (విజయవాడ నుండి రిలే) 7-45 ఎ పలె 9-15 భారతదేశం చైనాభూతం 9-30 ఎ పలె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి; జనగణమన.

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ|| 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: శివపంచాక్షరీ నక్షత్రమాల 6-55 సూక్తి ముక్తావళి 7-15 నేటి విశేషం 7-20 చతురంగం, కందంబ కార్యక్రమము 7-30 నిస్సార్ హుస్సేన్‌ఖాన్ 8-15 దేశభక్తిగేయాలు 8-30 వాసాకృష్ణమూర్తి: వీణ 9-00 ప్రసారసమాప్తి.

మ|| 11-30 రాష్ట్రగానం 11-40 ఉన్నత పాఠశాలలకు(హైదరాబాద్‌నుండి రిలే) 12-10 భారతదేశం చైనాభూతం రూపకం 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 వనితావాణి; స్త్రీల కార్యక్రమం 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా|| 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 గ్రామస్థులరేడియోగోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్యనందిని, సాహిత్య కార్యక్రమం 7-45 రేడియోవార్తావాహిని (హైదరాబాద్‌నుండిరిలే) 8-00 పాంచజన్యంరూపకం 8-30 కల్పలత శ్రోతలుకోరిన పాటలు 8-55 నేటిముఖ్యాంశములు 9-15 భారత దేశం: చైనా భూతం 9-30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్ నుండిరిలే) 10-00 ఇంజుక్కుడి పెద్దెటిల్లు పిళ్లె, బృందం: నాదస్వరం 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ) (416.7 మీటర్లు)

ఉ|| 6-45 మంగళగానం 6-50 తుది ప్రొడల్‌గల్ 7-00 అరుళ్ వాక్కు: మత గ్రంథపఠనం 7-05 వాద్యగోష్ఠి 7-10 నేటికార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 ఇశైవెణ్ణం రామ్నాడ్ కృష్ణన్ 7-45 రేడియో కౌయిసిమలర్ 8-00 మధుంగీతం 8-15 ప్రసార సమాప్తి.

మ|| 1-00 మాదర్ నిగ్చి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణసూచన 2-00 త. వా. 2-10 ప్రసార సమాప్తి.

సా|| 5-30 రాజలక్ష్మి నరసింహన్ 6-05 ప్రాంతీయ వా. 6-15 కోయిది కురిప్పుగల్ 6-20 గ్రామస్థులకు (తిరుచినుండి రిలే) 7-15 త. వా. 7-30 చిత్రగానం 7-45 తిరుచ్చి పలె 8-55 విరామ సంగీతం 9-00 సంగీతమాల 9-15 దేశభక్తి పాటలు 9-30 అమిళ నాటిక 9-45 ఇక్కియనిదు సాహిత్య మాగజైన్ కార్యక్రమము 10-30 వాతావరణసూచన ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి) (211.3, 60.98 మీ.)

ఉ|| 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 ఎపలె 7-15 సంగీతమాల 7-30 ఎ పలె 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ|| 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ప్రసార సమాప్తి.

1-00 ఎ పలె 1-40 గీతమంజరి 2-00 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీ.)

సా|| 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ పలె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ 6-35 రాజలక్ష్మి నరసింహన్ 7-15 గోటువాద్యం:నిలయవిద్వాంసుడు 7-30 తమిళం ప్రపంచం (తిరుచి నుండి రిలే) 7-40 ఎ పలె 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం చైనాభూతం 9-30 ఆంగ్ల కార్యక్రమం 9-55 విరామ సంగీతం 10-00 ఎ పలె 10-35 ప్రసార సమాప్తి, జనగణమన.

ప్రపంచ కార్మిక సంస్థనుంచి దక్షిణాఫ్రికా వెలి

నియమావళి సవరణకు నిర్ణయం: సభ్యదేశాలకు భారత్ విజ్ఞప్తి

జెనీవా, జూన్ 29:

అంతర్జాతీయ కార్మికసంస్థ, ఎన్నికద్వారా ఏర్పాటయ్యే తన సంస్థలు, సమావేశాలు అన్నిటినుంచి దక్షిణాఫ్రికాను బహిష్కరించాలని నేడు నిర్ణయించింది.

44 సంవత్సరాలనాడు స్థాపించబడిన యీ సంస్థనుంచి దక్షిణాఫ్రికాను బహిష్కరించేందుకు వీలుగా తన నియమావళి చేయవలసిన సవరణలను గురించి, పై సంవత్సరం జరుగనున్న సమావేశంలో పరిశీలించాలని గూడా యీ సంస్థ నిశ్చయించింది.

అంతర్జాతీయ కార్మికసంస్థ కార్యవర్గ మండలి, రెండురోజుల సమావేశానంతరం యీ నిర్ణయాలు చేసింది.

ఈ సంస్థయొక్క ప్రస్తుత నియమావళి ప్రకారం అందుకోని 108 సభ్యదేశాల్లోను దేనినీ తొలగించేందుకు వీల్లేదు. సమితి సభ్యదేశాలు అంతర్జాతీయ కార్మికసంస్థలో గూడా సభ్యత్వం కలిగిఉంటాయి.

పాలకమండలి తీర్మానానికి 38 ఓట్లు అనుకూలంగారాగా 4 ప్రతికూలంగా వచ్చాయి. ముగ్గురు ప్రతినిధులు ఓటింగులో పాల్గొనలేదు. అమెరికా కార్మికశాఖ సహాయమంత్రి శ్రీ జార్జి యల్. పి. వీవర్ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేశారు.

దక్షిణాఫ్రికా వర్ణవివక్షణ విధానం దృష్ట్యా కార్మికసంస్థ సమావేశానికి దక్షిణాఫ్రికా ప్రతినిధులు హాజరైనందుకు నిరసనగా ఆఫ్రికా, అరబ్‌దేశాల ప్రతినిధులందరూ ఉమ్మడిగా సమావేశంనుంచి నిష్క్రమించటాన్ని పురస్కరించుకొని యీ నిర్ణయం చేయబడ్డది.

ఈ విషయమై సమితి కార్యదర్శి ఉథాంట్‌తో చర్చలు జరపాలనిగూడా యీ తీర్మానం కోరింది.

పాలకమండలి సమావేశానికి పరిశీలకులుగా హాజరైన దక్షిణాఫ్రికా సభ్యులు, యీ నిర్ణయంపై ఎట్టి వ్యాఖ్యానమూ చేయలేదు.

ఉథాంట్‌ను కలుసుకోటానికి ఎన్నిక చేయబడిన ప్రతినిధివర్గంలో భారతదేశం గూడా ఉంది.

దక్షిణాఫ్రికాతో దౌత్య, వ్యాపార సంబంధాలను తెగతెంపులు చేసుకొనవలసినదిగా భారతదేశం, అంతర్జాతీయ కార్మికసంస్థ దేశాలకు విజ్ఞప్తి చేసింది. ఈ విషయంలో తాను ప్రతిపాదించిన బంధాన్ని అనుసరించ వలసినదిగా భారత ప్రతినిధి శ్రీ యన్. డబ్ల్యు. బమావ్, యీ దేశాలను కోరారు.

భద్రతామండలిలో దక్షిణాఫ్రికాపై చర్చ

(బ్రస్సెల్స్, జూన్ 29: జూలై 24 న ప్రారంభం అవుతున్న భద్రతామండలి సమావేశానికి దక్షిణాఫ్రికా వ్యవహారాన్ని తీసుకురావాలని స్వతంత్ర కార్మిక యూనియన్ల అంతర్జాతీయ బృహత్ సమాఖ్య నేడిక్కడ నిర్ణయించింది.

ఫారిదాబాద్‌లో తయారుకాబడిన

లిస్టర్

6 H.P., 12 H.P., 650 R.P.M. ఆయిలు ఇంజన్లు మరియు

స్లిప్పెరింగు 60 H.P. 75 H.P., 100 H.P., 960 R.P.M. ఎలెక్ట్రిక్ మోటార్లు

దొరకును. వ్రాయండి:

దిలీప్‌కుమార్ & కో

32/33, లింగిచెట్టివీధి, మద్రాసు-1.

కనుపించుటలేదు

ఖరూరు శీతారామయ్య

ఎర్రగా పొట్టిగా సుమారు 4½ అడుగుల ఎత్తుండును. ముఖంపై, వాతిపై కాల్చబడిన గుర్తులుండు మూగపిల్లవాడు. తెలిసినవారు ఈ క్రిందిఅడ్రసుకు

వి. నారాయణమూర్తి, కోవూరు తా॥, నెల్లూరు జి॥

వరంగల్ జిల్లాలో 6 పంచాయతీల రద్దు

దేశరక్షణ కృషి: కలెక్టరు వివరణ

వరంగల్, జూన్ 29: సమర్థంగా నిర్వహించబడటంలేదని కారణంగా జిల్లాలో 10 గ్రామపంచాయతీలకు తాఖీదులు జారీచేశామని, 5 లేక 6 గ్రామపంచాయతీలు రద్దు చేయబడినవని కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి మొన్న చెప్పారు.

దేశరక్షణకృషిని వివరిస్తూ, ఆయన ఇంకా ఇలా చెప్పారు: "హోంగార్డ్సు రెండు కంపెనీలను (192 మందిని) రిక్రూట్ చేయటమైనది. ప్రస్తుతం శిక్షణపొందుతున్న ఎన్‌సిసిలో యువతీయువకులు కూడా వున్నారు. రక్షణనిధికి గాను ఈజిల్లాకు కేటాయించిన రు 16 లక్షల మొత్తం వసూలుఅయింది. జిల్లాలో గ్రామ వలంటీర్‌దళాలకు 26327 మంది పురుషులు, 1889 మంది స్త్రీలు రిక్రూట్‌అయినారు. శ్రామిక బ్యాంకుక్రింద 90884 మంది పురుషులు, 20921 మంది స్త్రీలు ఒకరోజు కూలిని నిధికి సమకూర్చినారు.

వరంగల్ పారిశ్రామికవాడనుగూర్చి ప్రచారంలోనున్న వార్తలనుగూర్చి అడుగగా, వాటిలో 50 శాతమే వాస్తవాలని, జాయింట్ డైరెక్టరు జరిపిన విచారణ నివేదిక ప్రతి తమకు పంపమని వ్రాశామని, అది ఇంకా రాలేదని కలెక్టరు చెప్పారు. (స్వ. వి.)

గఫార్‌ఖాన్ విడుదలకు పార్లమెంటు అభ్యర్థన

సరిహద్దునాయకుడు నిలబడి ప్రార్థనచేసుకోలేని స్థితి

రావల్పిండి, జూన్ 29: 1961 నుంచి జైలులోఉంటున్న ఖాన్‌అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను తక్షణం విడుదలచేయాలని సరిహద్దు రాష్ట్రం సభ్యుడు మఫ్టీ మహమూద్ పాకిస్థాన్ పార్లమెంటులో నిన్న గట్టిగా కోరారు.

16 సంవత్సరాలక్రిందట పాకిస్థాన్ రాజ్యాంగం అమలు జరిగినప్పటినుంచి ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ చాలాభాగం జైలులోనే గడిపారని ఆయన అన్నారు.

ఈ వృద్ధుడు అగ్రశ్రేణికి చెందిన స్వాతంత్ర్యయోధుడని కాబట్టి ఆయనపట్ల సానుభూతి చూపించవలసిఉన్నదని గూడా శ్రీ మఫ్టీ చెప్పారు. ఆయన సేనలను గుర్తించే బదులు ప్రభుత్వం, ఆయనను జైలులో ఉంచిందని సరిహద్దు రాష్ట్ర సభ్యుడు అన్నారు.

గఫార్‌ఖాన్ ఆరోగ్యం బాగాలేదని నిలబడి ప్రార్థనగూడా చేసుకొనలేకుండా ఉన్నారని ఆయన చెప్పారు.

ఆగస్టు 1 నుంచి కోలారు గనికార్మికుల సమ్మె

తమ సమస్యా పరిష్కారానికి రెండు పరతులు: కార్మిక నాయకుని ప్రకటన

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, జూన్ 30:

కోలారు బంగారుగనుల కార్మికులను పెద్దఎత్తున తగ్గించివేయటాన్ని మానుకోనకపోతే, ఆ ప్రాంతంలో ప్రత్యామ్నాయంగా పెద్ద పరిశ్రమ స్థాపించబడేంతవరకు కార్మికులకు పని విషయంలో రక్షణ హామీని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ఇవ్వకపోతే—దేశంలో అత్యవసర పరిస్థితి ఉన్నప్పటికీ కార్మికులు సమ్మె చేయడం ద్వారా ఆగస్టు ఒకటవ తేదీ నుండి ప్రత్యక్ష చర్యకు దిగుతారు.

అని కోలారు గని కార్మికుల ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ సి. ఎం. ఆరుముగం నిన్న యిక్కడ ప్రకటించారు. ఈ విషయమై ద్వైపాక్షిక, లేదా త్రైపాక్షిక సమావేశాన్ని జరుపవలసిందిగా కార్మిక నాయకులు కోరారు.

కోలారు బంగారుగనుల నిర్వహణలో అనావశ్యమైన వ్యయము జరుగుతున్నదన్న శ్రీ దేశాయ్ వాదనను కార్మిక నాయకులు సవాల్ చేస్తూ, ఈ విషయమై ఆర్థికశాస్త్ర నిపుణుల సంఘంవారిచే దర్యాప్తు జరిపించాలని కోరారు. ఇంకా గనులలో రు 35 కోట్ల విలువచేసే బంగారము వున్నదని భూగర్భ శాస్త్ర నిపుణుడు అంచనా వేశారని, గత 10 ఏళ్ళలో బంగారు గని జంట ఉత్పత్తి 581801 నుండి 612534 టన్నులకు పెరిగిందని, ఆగ్నేయ ఆసియాలో కెల్లా ఇదే పెద్ద బంగారుగనుల పరిశ్రమని కార్మికనాయకులు తెల్పారు.

165 గ్రా॥ బంగారు స్వాధీనం

ఒంగోలు, జూన్ 27: ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్. ఏ. లతీఫ్ గత సోమవారం స్థానిక రైల్వే స్టేషనులో ఒక బంగారు వ్యాపారస్తుని వద్ద నుంచి 165 గ్రాముల వెలిమి బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఏఎ-ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్. సుబ్బారావు ఈ విషయంలో శ్రీ లతీఫ్‌కు తోడ్పడ్డారు. (స్వ. వి.)

బర్మాలో భారతీయ డాక్టర్లకు దెబ్బ

విదేశీ డాక్టర్లకు నిషేధం ఉత్తర్వు ఫలితం

రంగూన్ జూన్ 29. బర్మీయులు కాని వారెవ్వరు వైద్యం చేయరాదనే ఉత్తర్వు నొకదాన్ని ప్రభుత్వం జారీచేసి నందువల్ల దాదాపు 178 మంది భారతీయులయిన డాక్టర్లకు దెబ్బ తగులుతోంది.

విదేశీ డాక్టర్లకు రిజిస్ట్రేషన్ మంజూరు వుండదని పూర్వం రిజిష్టరైన డాక్టర్లు వారి రిజిస్ట్రేషన్‌లను జూన్ 30 లోగా అప్పగించి వెయ్యాలని బర్మా ప్రభుత్వం ప్రకటించింది.

బర్మాలో దాదాపు 178 భారతీయులు 5 గురు చైనీయులు, ఒక బ్రిటిష్ పౌరుడు డాక్టర్లుగా వున్నట్లు అంచనా వేస్తున్నారు.

ఈ విషయమై భారత రాయబారి కార్యాలయం బర్మా ప్రభుత్వంతో మాట్లాడి, గడువుకాలాన్ని పొడిగించడానికి యత్నిస్తున్నది.

అయితే ప్రభుత్వ అనుమతులతో పనిచేసే విదేశీయులకు ఈ నిషేధం వర్తించదు.

ఆంగ్లంపై సుకర్నో వ్యాఖ్య

కరాచీ, జూన్ 26: సోమవారంనాడు యిక్కడ జరిగిన సారసన్మానంలో ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో, ఇంగ్లీషులో అనర్గళంగా ఉపన్యసిస్తూ "మీ భాష, నా భాషకాని ఆంగ్లంలో నేను మీ యెదుట ప్రసంగిస్తున్నందుకు కొంతవిచారిస్తున్నాను" అని అన్నారు.

అయితే అనురాగ సుహృద్భావాలతో మిత్రునితో మిత్రునిగా తానిచ్చట ముచ్చటిస్తున్నానని చెప్పారు.

సన్మానపత్రంలో తనను మహాపురుషునిగా అభివర్ణించడం గురించి డాక్టర్ సుకర్నో ప్రస్తావించి తాను చేసిందల్లా ప్రజల నిమిత్తమేనని, ప్రజ లేకపోతే తానులేనని వ్యాకుచ్చారు.

బ్రిటిష్ గయానాలో విషమస్థితి

విద్యాశాఖల భవనంలో ప్రేలుడు. రాజధానిలో అల్లర్లు

జార్జిటౌన్, జూన్ 26: బ్రిటిష్ గయానా ప్రభుత్వపు విద్యాశాఖ భవనాలలో నేడు బ్రహ్మాండమైన ప్రేలుడు సంభవించింది. భవనాన్ని ప్రభుత్వ వ్యతిరేకులు చుట్టుముట్టగా పోలీసులువారి చెదరగొట్టడానికి బాష్పవాయును ప్రయోగించారు.

నగరంలో ఊరేగింపులు, సమావేశాలు మొదలైనవి నిషేధింపబడినా, 4 వేలమంది ప్రభుత్వ వ్యతిరేకులు ఆ నిషేధాన్ని ధిక్కరించి వీధులలో ప్రదర్శనలు సాగించారు.

నగరంలో ఒక పౌరతీయుడైన వర్తకుని దుకాణంమీదగూడా కొంతమంది ప్రభుత్వ వ్యతిరేకులు దాడిచేయగా పోలీసులు వారికి బాష్పవాయు ప్రయోగంతో చెల్లాచెదరు చేశారు.

బ్రిటిష్ గయానాలో సమ్మె ప్రారంభమై ఇప్పటికి 67 రోజులైంది. నగరంలో సాయుధ పోలీసుల బందోబస్తు తీవ్రంగా అమలు జరుగుతోంది. అయినా చాలాచోట్ల అల్లర్లు జరుగుతున్నాయి.

స్టీవెన్సు ఆడమ్సన్ అధ్యక్షునికి బిరుద ప్రదానం

మద్రాస్, జూన్ 30: న్యూమైవర్మా ఐరన్ ఓర్ మైన్ అండ్ పోర్టు సౌకర్యాల పథకము విజయాని తూర్పు ఆఫ్రికాలో నూరెటేనియా ఇస్లామిక్ రిపబ్లిక్ అధ్యక్షుడు మొక్తార్ ఓల్డు దడ్డా స్టీవెన్స్ ఆడమ్సన్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు శ్రీ రోబర్ట్ డబ్ల్యు. బార్టన్‌కు 'ఆఫీసర్ ఆర్డర్ ఆఫ్ మెరిట్' ప్రసాదించారు.

స్టీవెన్సు ఆడమ్సన్ ఇంటర్నేషనల్ ప్రస్తుతము విశాఖపట్నం రేవులో ఇలాంటి సౌకర్యాలను అమరుస్తున్నారు. శ్రీ బార్టన్ ప్రస్తుతము భారతదేశములో వున్నారు.

కాంగ్రెసేతర పెద్దల సమావేశ ఉద్దేశ్యం

ఆచార్య కృపలాని వివరణ: జయప్రకాశ్ అభ్యంతరానికి సమాధానం

లక్నో, జూన్ 30: ఒక కనీసకార్యక్రమంపై పతిపక్షాలను సమైక్యంచేసే విషయంలో కాంగ్రెసేతరులైన పెద్దలను సమావేశపర్చడంగురించి ఆచార్యకృపలాని తమ ప్రతిపాదనను వివరించారు.

ఇందుకు సంబంధించి నిన్న ఒక ప్రకటన చేస్తూ ఇలా పేర్కొన్నారు.

"నా ప్రతిపాదనగురించి కొంత అపోహ ఏర్పడినట్లు కన్పిస్తున్నది. కాంగ్రెస్‌కుచెందని పెద్దల సమావేశం జరపాలనడంలో రెండు ఉద్దేశాలున్నవి. ఒకటి ప్రస్తుత రాజకీయ పరిస్థితి సమీక్షచేయవచ్చు; రెండు వీలైతే ఒక కనీస కార్యక్రమంపై ప్రతిపక్షాలను సమైక్యలచేసే మార్గాలను అన్వేషించవచ్చు.

"కనీస కార్యక్రమంగురించి చర్చించడానికి కేవలం ప్రతిపక్షనాయకుల సమావేశం జరపాలన్నదే ఉద్దేశ్యమైతే పార్టీ పద్ధతిలో నమ్మకంలేని జయప్రకాశ్‌ను రమ్మని అర్థించవలసిన అవసరమేలేదు."

"అదిగాక కొంతమంది మిత్రులకు, కాంగ్రెసేతర పెద్దల సమావేశం జరిపితే ఎలా ఉంటుందని సూచనగా ఉత్తరాలు వ్రాశానేగాని, ఆ సమావేశానికి రమ్మని నేను ఆహ్వానించలేదు. నా అంతట నేను ఆ సమావేశం జరపజాలను కూడా. తరువాత వ్రాసిన ఉత్తరంలో ఈ సంగతులన్నీ శ్రీజయప్రకాశ్‌కు వివరించేశాను. ఆ ఉత్తరం బహుశః ఆయన కింకా అందినట్లు లేదు.

పమైక్యసంఘటన నిర్మాణానికి ప్రతిపక్షాల సమావేశానికి రమ్మని ఆచార్యకృపలాని పంపిన ఆహ్వానాన్ని నిరాకరించానని నిన్న న్యూఢిల్లీలో శ్రీ జయప్రకాశ్ పత్రికా ప్రతినిధులతో చెప్పారు. అయితే ప్రభుత్వము ప్రతిపక్షాలు కలసి జాతీయమైన కనీస కార్యక్రమాన్ని ఏర్పాటుచేసుకుని అమలు జరపదలిస్తే, తాను కూడా అనక్తి చూపుతానని ఆయన అన్నారు.

కాశ్మీర్ మధ్యవర్తి: బహదూర్ ఖాన్ హెచ్చరిక

కరాచీ, జూన్ 26: కాశ్మీరు మధ్యవర్తిగా ఆంగ్లో—అమెరికన్ వర్గం ఎవరిని సూచించినా చాలా ప్రమాదకరమేనని పాకిస్థాన్ పార్లమెంటులో ప్రతిపక్షనాయకుడు సర్దార్ బహదూర్‌ఖాన్ మొన్న క్వెట్టాలో విలేఖరులతో చెప్పారు. ఆ మధ్యవర్తి తప్పక "మనలను, మన వాదాన్ని", నెట్టి పారవేస్తారని అన్నారు. శీ ఓన్ రస్కును మధ్యవర్తిగా నియమించే ప్రయత్నం జరుగుతోందని తెలియజేశారు. విభజన స్మూతాన్ని ప్రతిపాదించిన వారిలో ఆయన ఒకరన్న సంగతి మరువరాదన్నారు.

కామరూప్ జిల్లాలో నదులకు వరదలు

200 గ్రామాల లోగా 3 వేల కుటుంబాలకు దెబ్బ

గౌహతి, జూన్ 28: కామరూప్ జిల్లాలో నదులు పొంగినందువల్ల 204 గ్రామాలకు, 3 వేల కుటుంబాలకు దెబ్బ తగిలినట్లు ఇక్కడికిచేరిన వార్తలనుబట్టి తెలియుచున్నది.

ఈ జిల్లాలో పగ్లదియా, బారాలియా, నోనా, పుమారి, బేకి, మానస్, కల్సినదులు ఈమధ్య పొంగి, తగ్గి, ఇప్పుడు తిరిగి పొంగడంవల్ల ఇప్పుడు ఈ కొత్త ప్రమాదం ఏర్పడింది. ఈ వరదలమూలంగా ఈ జిల్లాలో దాదాపు 20 డివిజన్‌లలో పరిస్థితి ప్రమాద భూయిష్టంగా తయారైంది. పుథిమారీనది గట్లు గండ్లుపడ్డాయి. అయితే ఇంతవరకు జననష్టం గాని, పశునష్టంగాని జరిగినట్లు వార్తలు లేవు.



డిస్ట్రిబ్యూటర్సు: సేష్‌మాల్ & కో, విజయవాడ.

ఫుట్‌బాల్ జట్లలో 36 మంది మృతి: బస్సు బోల్తా ఫలితం

బొగోటా, జూన్ 30:

రెండు ఫుట్‌బాల్ జట్ల ఆటగాళ్ళు, వారి అనుయాయులు ప్రయాణం చేస్తున్న ఒక మోటారుబండి ఆంటియోక్యా ప్రాంతంలో బోల్తా కొట్టడంవల్ల 36 మంది మరణించారు. మరో 20 మంది గాయపడ్డారు.

ఇది ప్రకటన మాత్రమే, ప్రాస్‌పెక్టస్ కాదు. కంపెనీ రిజిస్టర్డు-ఆఫీసునుండిగాని, బ్యాంకర్లు, కంపెనీ బ్రోకర్లు, అండర్ రైటర్లవద్ద నుండిగాని ప్రాస్‌పెక్టస్ పొందవచ్చును.

సూర్యలక్ష్మి కాటన్ మిల్స్ లిమిటెడ్

(1956, కంపెనీల చట్టము ప్రకారము స్థాపింపబడినది)

ఈ వాటాల జారీకి 1947, కేపిటల్ ఇష్యూస్ (కంట్రోల్) చట్టము ప్రకారము కేంద్రప్రభుత్వము వారి అంగీకారమును ఆర్డరు నెంబరు R. 482/CC1/62-3462 తేదీ 11—10—1962 ద్వారా పొందబడినది. ఇందుకు సరియైన పత్రాలు ప్రజల తనిఖీ నిమిత్తం కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునందు సిద్ధముగా వుంచబడినది. కేంద్ర ప్రభుత్వమువారు యీ వాటాల జారీకి తమ అంగీకారమును యిచ్చుటవలన, యీ స్కీముయొక్క ఆర్థిక స్థిరత్వమునకుగాని, లేక యీ స్కీము విషయమై ప్రకటింపబడిన అభిప్రాయముల సత్యాసత్యముల గూర్చిగాని యెట్టి జవాబుదారి వహింపరని స్పష్టముగా తెలిసికొన గోరడమైనది. కంపెనీ వాటాలను, తమ స్టాకు యెక్సేంజి క్రిందికి తీసికొనుటకున్ను, కంపెనీ వాటాలను అధికారపూర్వకముగా కొనేవనులు యిచ్చుటకున్ను అంగీకరింపగోరుచూ, హైదరాబాదు స్టాక్ ఎక్సుఛేంజి లిమిటెడ్‌వారికి దరఖాస్తు చేయబడును. చందాలు వసూలు, 1963 జూలై 24 వ తేదీన బ్యాంకింగు ఆరంభపుగంటలతో ప్రారంభముగుమా, 1963 జూలై 31 వ తేదీన బ్యాంకింగు గంటలతో ముగింపుచేయబడును. డైరెక్టర్ల యిష్టమేరకు యీలోగా చందాలు వసూలు నిల్పుదల చేయవచ్చును. కాని 1963 జూలై 29 వ తేదీన బ్యాంకింగు గంటలు పూర్తి అగులోగా మాత్రము పూర్తిచేయరు. ప్రజలకు చందాలకు విడుదల చేయబడిన మొత్తము పూర్తిగా వసూలైనయెడల పై తేదీన ముగింపుచేయబడును.

వాటా ధనము

	రు.	రు.
అనుమతి పొందినది:		
ఇందులో 1,00,000 వాటాలు—సాలుకు 9.5% రాబడి గల, వాటా ఒకటికి రు. 10/-విలువ గల క్యూములేటివ్ (పిఫరెన్సు) వాటాలు (వీనికి కంపెనీ పన్నులు లేవు కానినిర్ణీతరేట్ల ప్రకారము పన్నులు (ప్రారంభమునవే మినహాయింపు గలవి.)	10,00,000	50,00,000
4,00,000 యీక్విటీ వాటాలు వాటా ఒకటికి రు. 10/-వంతున.	40,00,000	
ప్రస్తుతపు జారీ విలువ:		25,00,000
50,000 ప్రిఫరెన్సు వాటాలు—వాటా ఒకటికి రు.10/-విలువ గలవి	5,00,000	
2,00,000 ఈక్విటీ వాటాలు—వాటా ఒకటికి రు. 10/- విలువ గలవి	20,00,000	
ప్రస్తుతం జారీచేసే వాటాలలో చందా వేయబడినవి, వేయుట కంగీకరింపబడినవి:		8,00,000
(i) ఈ మెమోరాండము ఆఫ్ అసోసియేషన్‌కు సంతకపుదారులు 1159 ప్రిఫరెన్సు వాటాలను, 4052యీక్విటీవాటాలు యిప్పటికే తీసికొన్నారు	52,110	
(ii) కంపెనీ ప్రమోటర్లు,డైరెక్టర్లు, వారిమిత్రులు భాగస్థులు, 74789 యీక్విటీ వాటాలకు చందావేసియు, లేక చందావేయుట అంగీకరించిరి. గాన యీ వాటాలు పూర్తిగా వారికియివ్వబడినవి.	7,47,890	
ప్రజలకు చందాలకై విడుదలైన వాటాలు:		17,00,000
సమాన విలువపై వాటా ఒకటికి రు. 10/—వంతున 48,841 ప్రిఫరెన్సు వాటాలున్నూ	4,88,410	
వాటా ఒకటికి రు. 10/-వంతున 1,21,159 యీక్విటీ వాటాలున్నూ	12,11,590	

ఈ కంపెనీ డిబెంచర్లనుగాని, లేక డిబెంచరు స్టాకుగాని విడుదల చేయలేదు, మరియు మెమోరాండం ఆఫ్ అసోసియేషన్‌లో చందావేసిన వాటాలు మినహా లను షేర్లను లోగడ మరి యెవ్వరికి జారీ చేయలేదు.

చెల్లింపు షరతులు

ఈక్విటీ మరియు ప్రిఫరెన్సు వాటాలు:

దరఖాస్తుతో: వాటా ఒకటికి రు. 2.50

అలాట్‌మెంట్ కాగానే: వాటా ఒకటికి రు. 2.50

మిగిత సొమ్ము: రు. 5.00 రెండు పిలుపులకు—పిలుపు ఒకటికి రు. 2.50 వంతున చెల్లించవలెను. ఈ పిలుపులు డైరెక్టర్ల యిచ్చమేరకుపంపవచ్చును.

ఏ పిలుపు మొత్తముకూడా సాధారణ వాటామొత్తములోని నాలుగవ వంతునకు మించి వుండదు. పరి... లోగడ పిలుపుమొత్తము చెల్లించుటకు నిర్ణయించిన తేదీకి దరిమిలా ఒక నెల విరామములేకుండా చెల్లించకోరబడదు. అలాట్‌మెంటు సొమ్ము చెల్లించకపోయినా, లేక పిలుపు చేసినపుడు పిలుపుమొత్తము చెల్లించకపోయినా, వాటాలు వదులుకొనవలసియుండును.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు

1. శ్రీ పి. సూర్యనారాయణ (ఛైర్మన్) వ్యాపారము, 8, బోగ్ రోడ్, మద్రాసు-17.
మేనేజింగ్ డైరెక్టర్: యునైటెడ్ ఇండస్ట్రీస్ (పుదుక్కోటై) ప్రైవేట్ లిమిటెడ్ పి. సూర్యనారాయణ & సన్సు ప్రైవేట్ లిమిటెడ్
డైరెక్టర్: కావేరి స్పిన్నింగ్ & వీవింగ్ మిల్సు లిమిటెడ్, తిరుపతి కాటన్ మిల్సు లి॥, నటరాజ స్పిన్నింగ్ & వీవింగ్ మిల్సు లి॥, ఇండియా సిమెంట్సు లి॥, స్టార్ కన్‌ఫెక్షనరీ లి॥ కెమికల్స్ & ప్లాస్టిక్స్ ఇండియా లి॥, అసోసియేటెడ్ కాటన్ ట్రేడర్స్ లి॥ వగైరా.

2. శ్రీ మన్నాలాల్ పిట్టి,
బేంకర్, 516, సుల్తాన్ బజారు, హైదరాబాదు.
ఛైర్మన్: ది ఆల్ ఇండియా జెనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥, ఎస్ట్రెలా బ్యాటరీస్ లి॥, ది హింద్ టుబాకో & సిగరెట్ కంపెనీ లి॥, ఆటోఫీన్ లిమిటెడ్.
డైరెక్టర్: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్సియల్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, ది హట్టీ గోల్డ్ మైన్స్ కం॥లి॥, ది ఎల్ఫిన్‌స్టోన్ స్పిన్నింగ్ & వీవింగ్ మిల్స్ కం॥ లి॥, ది హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్సు లి॥, ది నైజామ్ సుగర్ ఫ్యాక్టరీ లి॥ ది దివాన్‌బహదూర్ రామగోపాల్ మిల్సు లి॥

3. శ్రీ జానకిప్రసాద్ మూరో,
వర్తకులు, "తులసీ విహార్", 70, మెరైన్ డ్రైవ్, బొంబాయి-1.
డైరెక్టర్: శ్రీ గోపాల్ ఇండస్ట్రీస్ లి॥, శ్రీ సజ్జన్ మిల్స్ లి॥, ది న్యూ గ్రేట్ ఈస్ట్రన్ స్పిన్నింగ్ & వీవింగ్ కం॥ లి॥, ది ఇండియా యునైటెడ్ మిల్స్ లి॥, ది స్టార్ టెక్స్టయిల్స్ ఇంజనీరింగ్ వర్క్సు లి॥, ది ఉస్మాన్‌షాహి మిల్స్ లి॥, మూరో బ్రదర్స్(ప్రై) లి॥,
చీఫ్ ఎగ్జిక్యూటివ్ అథారిటీ (ఆనరరీ) ది నరసింగ్ గిర్‌జీ మిల్సు (యు ఆర్.ఎస్)

4. శ్రీ సోమభోపాల్, ఎం.ఎల్.ఎ.
వ్యవసాయము. 5-8-37 ఫతే సుల్తాన్ బజారు, హైదరాబాద్-1.
డైరెక్టర్: క్రిషి ఫౌండరీ ప్రైవేట్ లి॥

5. శ్రీ లక్ష్మీనారాయణన్ అగర్వాల్,
వ్యాపారము, 3-6-108ఎ, షహీద్‌యార్జంగ్ నందు, హిమయత్ నగర్, హైదరాబాద్.
మేనేజింగ్ డైరెక్టర్: మెసర్స్. రవీంద్రకుమార్ & కం॥ ప్రైవేట్ లి॥
డైరెక్టర్: నటరాజ స్పిన్నింగ్ & వీవింగ్ మిల్సు లి॥

6. శ్రీ టి. రాజశేఖరరెడ్డి,
భూస్వామి, వర్తకులు, 3-6-108ఎ, సాహీద్‌యార్జంగ్ నందు, హిమయత్ నగర్, హైదరాబాద్. (ప్రొప్రయిటర్: రహత్‌మహల్ టాకీస్.

7. శ్రీ బి. శంకర్‌లాల్ గుప్త,
వ్యాపారము, 810-7-21. ఘూన్సీ బజార్, హైదరాబాద్.
మేనేజింగ్ డైరెక్టర్: మెసర్స్. బి. శంకరలాల్ & కం॥ ప్రైవేట్ లి॥

8. శ్రీ జాలూరి వీరేశలింగం,
వ్యాపారము, పి. బి. నెం: 115, టుబాకో బజారు, సికిందరాబాద్.
ప్రెసిడెంటు: ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్టయిల్ అసోసియేషన్.
వైస్ ప్రెసిడెంటు: ఆంధ్రప్రదేశ్ కామర్స్ & ఇండస్ట్రీ చేంబర్ కాన్‌ఫెడరేషన్.

9. శ్రీ ఆర్. హెచ్. పట్వర్థన్
చార్టర్డ్ అకౌంటెంటు, 162/3, రైల్వేలైన్స్, షోలాపూరు.

10. శ్రీ బద్రీనారాయణ్ అగర్వాల్,
వ్యాపారము, 3-6-108ఎ, సాహిద్‌యార్జింగ్ నందు, హిమయత్‌నగర్, హైదరాబాద్.
డైరెక్టర్: రవీంద్రకుమార్ & కం॥ ప్రైవేట్ లి॥
పార్ట్నర్: మెసర్స్. సురజ్ మల్ దులిచంద్, సికిందరాబాద్.

బ్యాంకర్లు

1. ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లి॥, హైదరాబాద్.
2. ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్.
3. ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్, హైదరాబాద్.
4. ది కెనరా బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్.
5. ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్.

బ్రోకర్లు

1. శ్రీ కపూర్చంద్ శ్రీమల్, సుల్తాన్ బజార్, హైదరాబాదు.
2. మెసర్స్. ఎం. ఆర్. & కం॥, సింగ్‌వీ భవన్, తిలక్‌రోడ్, హైదరాబాద్.
3. శ్రీ పి. బి. అఫ్‌జల్‌పూర్‌కర్, సుల్తాన్ బజార్, హైదరాబాద్.
4. మెసర్స్. ఆర్. ఆర్. నాబర్ & కం॥ 31, డలాల్ వీధి, ఫోర్ట్, బొంబాయి-1.
5. మెసర్స్. పి. ఆర్. సుబ్రహ్మణ్యం, 70 ఎ, స్టాక్ ఎక్సుఛేంజి బిల్డింగ్, అపోలో వీధి, పోర్టు బాంబే-1.
6. మెసర్స్. హర్బన్స్ సింగ్ మెహతా & కం॥, 33, రీగల్ బిల్డింగ్, పి. ఓ. బాక్సు 300, పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ-1.
7. మెసర్స్. ప్యాటర్ సన్ & కం॥, 22, ఎర్రబాలు చెట్టి వీధి, పి.బి. నెం. 48, మద్రాసు-1.
8. మెసర్స్. పి. ఆర్. సుబ్రహ్మణ్యం, "శ్రీ శివ", బెన్‌సన్ క్రాస్‌రోడ్, బెంగుళూరు-6.

అండర్ రైటర్లు

ప్రస్తుతపు జారీవిలువలో, యీ క్రిందివారు యీక్విటీ వాటాలను, వారి పేర్లకు యెదురుగాతెలిపిన మొత్తముల సమాన విలువకుఅండర్‌రైట్ చేయుటకు అంగీకరించియున్నారు.

పేరు	ఈక్విటీ వాటాల సంఖ్య	మొత్తము రు.
1. శ్రీ పూరాన్‌మల్ అగర్వాల్ C/o శ్రీ లక్ష్మీనరసింగ్జీ & కంపెనీ, టుబాకో బజారు, సికిందరాబాద్	15,000	1,50,000
2. శ్రీ జమునాలాల్ దయానా C/o ఓంకార్‌మల్ & కంపెనీ, టుబాకో బజార్. సికిందరాబాద్	15,000	1,50,000

పై అండర్ రైటర్లు తమ బాధ్యతలను పూర్తిగా నెరవేర్చగల ఆర్థిక స్తోమత గలిగియున్నారని డైరెక్టర్లు అభిప్రాయం కలిగియున్నారు.

ఆడిటర్లు

1. మెసర్సు బ్రహ్మయ్య & కంపెనీ, ధూన్‌విల్లా, దీనాబాద్ ఎస్టేటు, తిలక్‌రోడ్, హైదరాబాద్-1.
2. మెసర్సు. జి. శ్రీనివాసరావు & కంపెనీ, 1-2-3/12 గగన్‌మహల్ రోడ్, హైదరాబాద్-29.

రిజిస్టర్డు ఆఫీసు

1-2-412/21 గగన్‌మహల్ రోడ్, దోమల్‌గూడ, హైదరాబాద్-29.

ఉద్దేశ్యములు, పథకము

ఈ కంపెనీ ఆంధ్రప్రదేశమందలి హైదరాబాద్‌లో 1962 ఆగస్టు 13 వ తేదీన, మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ నందు వివరింపబడిన వివిధ కార్యములకై స్థాపింపబడినది. నూలువడకు వ్యాపారం చేయుటకై నూలు తయారుచేయు యంత్ర పరికరములను స్థాపించుటయే కంపెనీయొక్క ప్రథమ ఉద్దేశ్యము. ఆంధ్రప్రదేశ్‌లో, మహబూబ్‌నగర్‌నందు 12,000 మరకదుళ్ళ కపాసిటీతో ప్రత్తినూలు వడుకుటకు ఒక క్రొత్త పారిశ్రామిక సంస్థను నెలకొల్పుటకై 1951, ఇండస్ట్రీస్ (డెవలప్‌మెంటు & రెగులేషన్స్) చట్టము క్రింద నెం. L/23(1)/360/Tex(B)/62 తేదీ 22-5-1962 లైసెన్సును యీ కంపెనీకి భారత ప్రభుత్వమువారు మంజూరుచేసియున్నారు.

వ్యాపార అభివృద్ధి

ఈ నూతన నూలు మిల్లునందు ముఖ్యముగా మధ్యరకము, సన్నరకం నూలు అధికముగా తయారుచేయబడును. అనగా పరసరిన యిప్పుడు మిక్కిలి అవసరముగానుండే 40 నెంబరు నూలు తయారుచేయబడును. జీవితంలో అత్యవసరమైన వానిలో వస్త్రముకూడా ఒకటి అని యెవరుకాదనరు. మధ్యరకం, ముతకరకం బట్టలు ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు అధికంగా వాడుదురు. మనదేశంలో యీ వస్త్రాలు అధికంగా కొనేది యీ తరగతి ప్రజలే. నిర్మాణాత్మకమైన మిల్లుపరిశ్రమద్వారా వస్త్రోత్పత్తి అభివృద్ధిని ప్రభుత్వము పరిమితపరిచినందున, మధ్యరకం, నాణ్యమైన రకం వస్త్రాలంతా చేతిమగ్గాలమీద గాని లేక పవర్‌లూం ఫ్యాక్టరీల ద్వారాగాని ఉత్పత్తిఅగుచున్నవి. వికేంద్రీకరణద్వారా, యీ వస్త్రోత్పత్తి రంగము ముఖ్యముగా ఆంధ్రప్రదేశ్‌నందు అభివృద్ధి చెందలేక పోయింది, వున్న యూనిట్లకు తగుమైన నూలు సప్లయి చేయలేక పోయినవి. ఆంధ్రప్రదేశ్‌నందు సుమారు 4.6 లక్షల చేమగ్గాలు గలవు. ఆ మగ్గాలన్ని తమకు కావలసిన నూలుకై పొరుగురాష్ట్రాలమీద ఆధారపడివుంటూన్నవి. స్థానిక అవసరాలకు, రాష్ట్రోత్పత్తి మధ్యగల యీ గొప్ప వ్యత్యాసమువలన, యీ కంపెనీ తయారుచేసే నూలునకు వెంటనే మిక్కిలి అవసరం కలుగగలదని డైరెక్టర్లు భావిస్తున్నారు. ఇంతే కాకుండా కొత్త నూలు యంత్రాలకు మంచి భవిత్తుగలదు. కంపెనీ, మిక్కిలి నవీనమైన యంత్ర పరికరాలను పొంది, కొత్త పద్ధతులలో పనిచేయించదలచినది. కాబట్టి మిక్కిలి నాణ్యమైన నూలు, భారీయెత్తున, తక్కువఖర్చులతో, పోతమిలు లకంటే, లాభదాయకముగా యిచ్చట వుత్పత్తి చేయవచ్చు.

ఈ మిల్లులు ఆంధ్రప్రదేశమందలి మహబూబ్‌నగర్ నందు స్థాపింపబడును. సుమారు 22½ యకరాల విస్తీర్ణం గల ప్రదేశము అప్పుడే క్రయము చేయబడినది. మహబూబ్‌నగర్ ప్రతిపుత్పత్తి ప్రదేశములకు సడిబొడ్డునందున్నది. రాయచూరు, ఆదోని, కర్నూలు కేంద్రములకు సుమారు 60 నుండి 100 మైళ్ళ దూరమునందున్నది. ఈ ప్రాంతములందంతటా మధ్యరకం నెంబరు నూలుకు పనికివచ్చే ప్రత్తిని అధికంగా పండిస్తారు. మిల్లులుకూడా, భారీగా చేనేత పరిశ్రమసాగే తెలంగాణా, రాయలసీమ ప్రాంతములకు సమీపములో నున్నవి. ఈ విధముగా యీ మిల్లులుముడిపదార్థము సులభంగా అందేటట్లుగాను, తయారైన నూలువిక్రయం అయ్యేట్లుగాను అనువైన స్థలములో నెలకొల్పబడుతున్నవి. మిల్లులు పనిచేసేందుకు యీ రెండువసతులు చాలాఅనుకూలముగా వున్నవి. మహబూబ్‌నగర్ చక్కని రవాణావసతులు కూడా కలిగివున్నది. దాని గుండా హైదరాబాద్-బెంగుళూరు రోడ్డున్ను, మధ్యగా రైల్వేమార్గమున్ను గలవు. ఇంతే గాక మహబూబ్‌నగర్ హైదరాబాద్‌నకు 60 మైళ్ళదూరంలోనే వున్నది. అందుచేత ప్రధానమైన రోడ్డు, రైలుమార్గాలకు చాలా దగ్గరగానే వుంటూంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పారిశ్రామిక యూనిట్లన్నింటికి అవసరమైన విద్యుత్తుసప్లయి చేయుట తమ కర్తవ్యముగా భావించియున్నారుగాన, యీ కంపెనీకివిద్యుత్తుసప్లయి విషయములోయెట్టికష్టము వుండబోదు.

బ్లోరూమ్‌లైను, డ్రాయింగు ఫ్రేములు, స్పీడ్‌ఫ్రేములు దిగుమతి చేసికొనుటకు అవసరమైన దిగుమతి లైసెన్సులకు దరఖాస్తులు చేయబడియున్నవి. కార్డింగు ఇంజనులను, రింగు స్పిన్నింగు ఫ్రేములకు మనదేశంలో తయారుచేసే వారివద్ద ఆర్డర్లు వుంచబడినవి. 1964 లోని మొదటి మూడుమాసములలోనే 12,000 మరకదుళ్ళు పూర్తిగా పనిచేయవచ్చును.

వర్తకము ప్రారంభము

కంట్రాక్టులు వగైరాలు వ్రాసుకొనుటకు వీలుగా కంపెనీవారు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారివద్ద ప్రాస్‌పెక్టస్‌నకు బదులుగా ఒక స్టేటుమెంటు దాఖలుచేసి, 1963 ఫిబ్రవరి 5 వ తేదీన వ్యాపారానుమతి సర్టిఫికేటు పొందివున్నారు.

దరఖాస్తు

ప్రాస్‌పెక్టస్‌నకు జతపర్చియున్న ప్రింటెడ్ ఫారముపైద వాటాలకు దరఖాస్తు చేయవలెను. దరఖాస్తులతోపాటు చెల్లించవలసిన సొమ్ము పంపవలెను. దరఖాస్తులో గల వివరముల ప్రకారము దరఖాస్తులు భర్తీచేసి, చందాల వసూలు ముగింపుతేదీకి ముందే కంపెనీ బ్యాంకర్లు, బ్రోకర్లు, అండర్ రైటర్ల ఆఫీసులందుగాని లేక రిజిస్టర్డు ఆఫీసు నందుగాని దాఖలు చేయవలెను. హైదరాబాద్ కాక యితర ప్రాంతములనుండి చెక్కులద్వారా దరఖాస్తు మొత్తము చెల్లించుయెడల, సదరు చెక్కుల వసూలు ఛార్జీలు కూడా చెల్లించవలెను. చెక్కులన్నియు "సూర్యలక్ష్మి కాటన్ మిల్సు లిమిటెడ్"కు చెల్లించేట్లు క్రాస్‌చేసిపంపవలెను.

ప్రతిదానికీ ప్రభుత్వంపై ఆధారపడ్డం మంచిదికాదు

వ్యాపారస్తులకు శ్రీ లాలా భరత్‌రామ్ సలహా: విజయవాడలో సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూన్ 27: ప్రతిదానికి ప్రభుత్వం వంక చూడడం మంచిదికాదనీ, వ్యాపారస్థులకు, పారిశ్రామికులకు సంబంధించిన విషయాలలో వీలయినంతవరకు ప్రభుత్వ ప్రవేశాన్ని కోరరాదనీ నేడిక్కడ పట్టణ వాణిజ్యపారిశ్రామికమండలి సమావేశంలో మాట్లాడుతూ వ్యాపారస్థులకు అఖిలభారత వాణిజ్య పారిశ్రామిక సమాఖ్య అధ్యక్షుడు శ్రీ లాలాభరత్‌రామ్ సలహా ఇచ్చారు.

శ్రీ భరత్‌రాం, సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ భనాల్ రాక సందర్భంగా పట్టణ మండలి యీ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సభకు స్థానికమండలి అధ్యక్షుడు శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

శ్రీ భరత్‌రాం మాట్లాడుతూ దేశంలోని యీ ప్రాంతంవారితో సన్నిహిత సంబంధం ఏర్పరచుకోవడమే తమ పర్యటన ఉద్దేశమన్నారు. వివిధ పరిశ్రమసంఘాలు ఇచ్చిన నివేదికలను సమాఖ్య పరిశీలించి, యీ సమస్యల పరిష్కారానికి తగు కృషి చేయగలదనీ హామీ ఇచ్చారు.

రైస్‌మిల్లులను నడిపే శాస్త్రీయపద్ధతులను పెంపొందించేందుకు, కొత్త పద్ధతులను కనుగొనడానికీ, తద్వారా పరిశ్రమను అభివృద్ధి చేయడానికి ఒక పరిశోధనా కేంద్రాన్ని ప్రభుత్వం నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్ల సంఘం చేసిన సూచనను ప్రస్తావించి, ఆ కేంద్ర స్థాపనకు తగు ధనాన్ని వ్యాపారులే సేకరిస్తే ప్రభుత్వం ఒప్పుకొనియున్నదనీ, అదేవిధంగా యీ విల్లు యీ విషయంలో కేంద్రాలను వ్యాపారులే ఏర్పాటు చేయాలనీ, ఇలాంటి విషయాలలో ప్రభుత్వం వద్దకు పోరాదనీ శ్రీ భరత్‌రాం అన్నారు.

శ్రీ భన్సాలీ మాట్లాడుతూ ఆఫ్రికలో ఎక్సైజ్ సుంకంతో కలిపేందుకు కొన్ని రాష్ట్రప్రభుత్వాలు అంగీకరించడం లేదనీ, ఈ సమస్య కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నదని అన్నారు.

నేడు దేశంలో ఉక్కుకొరత 10 లక్షల టన్నులనీ, గందరగోళానికి గురియైన పంపిణీ విధానాన్ని అనుసరించడం లేదని విమర్శించారు.

శ్రీ మద్ది సుదర్శనం సమాఖ్యను గురించి వివరిస్తూ, యిది 1927 లో నెలకొల్పబడినదనీ, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన 70 సలహా సంఘాలలో దీనికి ప్రాతినిధ్యం ఉన్నదని అన్నారు.

స్థానిక మండలి తరపున శ్రీ చింతానర్సారావు స్వాగతపత్రం సమర్పిస్తూ తమ ఇబ్బందులను వివరించారు. ఆహార మండలాల ఏర్పాటువల్ల రాష్ట్రంలో చెల్లుబడికాని నాణ్యమైన బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు ఎగుమతిచేసే వీలులేకపోతోందనీ, ఇందువల్ల మండలాల రద్దుకుగాని, ఇతర రాష్ట్రాలకు ఎగుమతిచేయడానికిగాని ప్రభుత్వం అంగీకరించేటట్లు చూడాలని కోరారు.

ఆహారపదార్థాలలో కల్తీ నిరోధకచట్టం ఆశయాలు నెరవేరడంలేదనీ, దీనివల్ల వ్యాపారులు అనేకఇబ్బందులకు గురిఔతున్నారనీ, అందుచేత శిక్షను విధించే సెక్షన్లను సరిదిద్దేటట్లు చూడవలసినదనికూడా అభ్యర్థించారు. రాష్ట్రానికి రైల్వేమండల ఏర్పాటు ఆవశ్యకతనుకూడ వివరించారు.

రైస్‌మిల్లర్ల సంఘం తరపున స్వాగత పత్రాన్ని ఆ సంఘకార్యదర్శి శ్రీ ఆడుసుమిల్లి సుబ్బారావు చదివారు.

ఆంధ్ర ఇనుము, ఉక్కు వ్యాపారస్థుల సంఘం తరఫున శ్రీ కృష్ణారావు స్వాగతపత్రాన్ని సమర్పిస్తూ తమ సంఘం ఎదుర్కొంటున్న వివిధసమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి తోడ్పడవలసిందని కోరారు.

శ్రీ కె. వెంకటేశ్వరన్ వందన సమర్పణ చేశారు.

రోటరీక్లబ్‌లో ప్రసంగం

అనంతరం శ్రీ భరత్‌రాం స్థానిక రోటరీ క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ ప్రజలలో నైతికస్థాయిని పెంపొందించడానికి పత్రికలు కృషిచేయాలన్నారు. క్రిందటి బడ్జెట్‌తో దేశంలోని ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయినవనీ, అనేక చిక్కులతో కూడిన ఈ సమస్యను ఎంతో యుక్తియుక్తంగా పరిష్కరించవలసి వున్నదనీ అన్నారు.

సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ కల్యూరి శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ కె. ఎస్. దత్తు, శ్రీ భరత్‌రాంను పరిచయం చేశారు.

తాము గుంటూరు, విశాఖపట్టణంలకు కూడ వెళ్లామనీ, ఆంధ్రప్రదేశ్‌లో తమపట్ల అంతా అన్యాయ అనురాగాలు కనబరచారనీ, ఇందుకు తామెంతో కృతజ్ఞులమనీకూడ శ్రీ భరత్‌రాం తెలిపారు.

శ్రీ రాఘవరావు వందనసమర్పణ చేశారు. తరువాత పట్టణ వాణిజ్య పారిశ్రామిక మండలి ఏర్పాటుచేసిన విందులో శ్రీ భరత్‌రాం పాల్గొన్నారు.

భద్రాచలం-కొత్తగూడెం ట్రంక్‌ఫోన్ లైన్

పక్షంరోజుల్లో పునరుద్ధరణ: డివిజనల్ ఇంజనీర్ వెల్లడి

భద్రాచలం, జూన్ 21: భద్రాచలం-కొత్తగూడెం మధ్య ట్రంక్ టెలిఫోను లైను పక్షంరోజుల్లో పూర్తిగా పునరుద్ధరించబడుతుందని, 'బైపాస్ పిల్లార్స్' లభ్యమయితే ప్రస్తుతము భద్రాచలము రాజమండ్రి మధ్య వున్న 'సెనాల్ లైన్' ట్రంకాల్స్‌కు ఉపయోగించుకోబడేట్లు మార్పు జరుగుతుందని టెలిగ్రాఫ్ డివిజనల్ ఇంజనీర్ (విజయవాడ) శ్రీ గావ్ వాడియర్ విలేకరులకు తెల్పారు.

కొత్తగూడెం-విజయవాడల మధ్య చాలా టెలిఫోన్‌కాల్స్ రద్దు చేయబడుతున్నవని ఒక విలేకరి తెల్పగా, అలా చేయడంవల్ల ఆదాయం నష్టపోవడ మవుతున్నది గనుక యీ రెండు పట్టణాలమధ్య సరాసరి టెలిఫోను లైను ఏర్పాటు చేసేవిషయం పరిశీలించబడుతుందని శ్రీ వారియర్ హామీ యిచ్చారు. మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ఖమ్మం పట్టణానికి యీ ఏజెన్సీనుండి మరో టెలిగ్రాఫిక్ మార్గాన్ని ప్రారంభించడము అసాధ్యమని, యీ విషయము పరిశీలించబడుతుందని ఆయన తెల్పారు.

సంభాలమీదుగా శాశ్వతమైన ట్రంక్ టెలిఫోనులైను వేసేంతవరకు, తాత్కాలికమైన ట్రంక్‌లైనును వెంటనే పునరుద్ధరించవలసిందిగా శ్రీ వారియర్ సర్కిల్ స్టాఫ్ సిబ్బందిని ఆదేశించారని తెలిసింది.

350 JAPAN INDUSTRIES GUIDE
Start 350 Japanese industries i.e. manufacturing of Pencils, Hosiery, Handloom, Toys, Radios etc. with a small investment. Book reveals technical & secret details of each industry & ways to secure loan from govt. price Rs. 12/50 v.p.p. Rs. 2/25
INDUSCO BOX 1858 DELHI.

అద్దెకు
కాకినాడలోవున్న మెజస్టిక్ సినిమా అద్దెకు యివ్వబడును
వివరములకు:
మేనేజింగు డైరెక్టరు
సినిమా మెజస్టిక్ లిమిటెడ్,
కాకినాడ.

తెలుగు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులకు
బి-టెక్స్ బొంబాయి-3.


పూవు మీ అదృష్టం చెప్పగలదు
[illegible] 12 మాసములలో మీయొక్క [illegible] ఏ వ్యవహారములో [illegible] జయము [illegible] ఆరోగ్యవిషయము, వంచెంగులు, తీర్థయాత్రలు, [illegible] సంతానము, [illegible] లాటరీ, [illegible] రు. 1-25 [illegible]
PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISH (A.P.M.)
P. B. 86, JULLUNDUR CITY.



లడక్ ముఖ్యనగరమైన 'లే'. ఇది కొండ నానుకుని సుందర దృశ్యాలలో వృద్ధిచెందిన చాలా పురాతనమైన నగరం. ఈ చిత్రంలో నగరానికి పైన ఉన్నట్టుగా కన్పిస్తున్నది. 16 వ శతాబ్దంనాటి 'లేఫర్'

లడక్ ప్రజలు

రచన: శ్రీ విష్ణుమాయ

సౌమ్యులూ, శాంతిప్రియులు అవాసమైన లడక్ యుద్ధభూమి కావడం ప్రకృతి వైపరీత్యమే.

లడక్ కొండలూ, గుటలమయం. చెట్టూ చేమా అంటూ లేనేలేదు. తాపక్రమంతో విపరీత వ్యత్యాసాలు, ప్రపంచపు కప్పు అనదగిన లడక్‌లో అలవాటుపడ్డవారు తప్ప ఉండలేరు.

శ్రీనగర్‌కు దాదాపు 50 మైళ్ళ దూరంలో సోసామార్గ్ అవతల ప్రాంతం సముద్రం మట్టానికి 11,500 అడుగుల ఎత్తున ఉంది. ఇక్కడి పర్వతశిఖరాల ఎత్తు మూడు నాలుగు మైళ్ళు. వర్షపాతం అతి స్వల్పం. సాలుకు ఇంచుమించు మూడు అంగుళాలు మాత్రమే. ఎత్తయిన ప్రాంతాలలో సైతం హిమపాతం కూడా తక్కువే.

లడక్‌లో గ్రామాలన్నీ సముద్రమట్టానికి 9,000—12,000 అడుగుల ఎత్తునే ఉన్నాయి. జనసాంద్రత చాలా తక్కువ. చదరపుమైలుకు దాదాపు రెండూ, మూడూను. ప్రపంచంలో ఇంత తక్కువ జనసాంద్రత మరెక్కడా లేదు.

జిల్లా కేంద్రమైన లే పట్టణం సుందర దృశ్యాలతో చూడ ముచ్చటగా ఉంటుంది. పర్వతపాదంవద్ద నిర్మించబడిన ప్రాచీన పట్టణం ఇది. 16 వ శతాబ్దంలో నిర్మించబడిన ఒక కోట, ఒక బౌద్ధ విహారం ఈనాటికీ ఉన్నాయి.

లడక్‌లో తొలి నివాస మేర్పరుచుకున్న వారు ఉత్తర భారతదేశం నుంచి వచ్చిన మోన్‌జాతి ప్రజలు. ఆ తరువాత బాల్టిస్తాన్ నుంచి దర్దులు వచ్చారు. ఈ రెండు వర్గాల ప్రజలు బౌద్ధులే. వారి రాకతో లడక్‌లో గ్రామాలు ఏర్పడ్డాయి. విహారాలు వెలిశాయి. నీటి సదుపాయంగల లోయలలో సేద్యం సాగిస్తున్నారు. మోన్‌జాతి ప్రజలు సంగీత ప్రియులు. దర్దు జాతివారికి పోలో ఆట అంటే మహా సరదా.

7—11 శతాబ్దాలమధ్య బౌద్ధభిక్షువులు కాశ్మీరునుంచి లడక్‌కు వచ్చి అక్కడ నివాస మేర్పరచుకున్నారు. అనేక విహారాలు నిర్మించారు. క్రీ. శ. 925—950 ప్రాంతములో మంగోలులు వచ్చారు. లడక్ నివాస మేర్పరుచుకున్న జాతులలో వారే ఆఖరివారు. అంటే, లడక్ ప్రజలు మూడు జాతులకు చెందినవారన్నమాట. మోన్‌లూ, దర్దులూ, మంగోలులూను.



'లే' ప్రధాన వీధిలో ఉదయంపూట ప్రత్యేకం కన్పించే ఒక దృశ్యం.

లడక్ ప్రజలు ఆజానుబాహులుకారు. పొట్టిగా ఉంటారు. వారు బౌద్ధులు కావడంతో, సహజంగా సౌమ్య స్వభావులు. నిజాయితీ చిత్తశుద్ధి వారి సొత్తు. వారు ఉన్ని దుస్తులు ధరిస్తారు. నిరాడంబరులు. స్త్రీ పురుషులు మెత్తని ఉన్నిటోపీలు ధరిస్తారు.

లడక్ ప్రజలు ఎప్పుడూ ఆనందంగా ఉంటారు. సంగీతమంటే చెవి కోసుకుంటారు. సంగీత నృత్యాలు లేకుండా వారు ఉత్సవాలు జరుపుకోరు. పోలో, ధనుర్విద్యా వారి అభిమాన క్రీడలు.

లడక్ ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. బార్లీ, గోధుమ, బటాణీ వారు పండించే పంటలలో ముఖ్యమైనవి. తక్కువ ఎత్తున ప్రాంతాలలో యాప్రికాట్ ఎక్రోట్, యాపిల్ చెట్లు పెంచుతారు. బార్లీ నుంచి తయారయ్యే ఛాంగ్ అనే మద్యమంటే వారికి మహా యిష్టం. పండుగలూ పబ్బాలలో మాంసం తింటారు.

గత జనాభా లెక్కల ప్రకారం, లడక్‌లో జనసంఖ్య 86,892. దాదాపు 259 గ్రామాలలో వారు స్థిరపడ్డారు. సేద్యానికి సదుపాయా లున్నచోట్ల, లేదా బౌద్ధ విహారాలున్నచోట్ల లడఖీలు తమ నివాసా లేర్పరచుకున్నారు. లడక్‌లో ఇంచుమించు ప్రతి గ్రామంలోను ఒక బౌద్ధ విహారం (గోంపా) ఉంది. లడక్‌ను గోంపాలభూమి అని కూడా అనవచ్చును.

అశోకుని కాలంలోనే లడక్‌లో బౌద్ధమతం వ్యాపించింది. లడక్ బౌద్ధులు ఎర్ర వర్గం అంటే మహాయాన శాఖకు చెందినవారు. అంటే వారికి పూజలూ, పునస్కారాలూ నమ్మకముండన్నమాట. పద్మ సంభవుడు లడక్‌లో మహాయాన బౌద్ధమతాన్ని వ్యాపింపచేశాడు.

ఒకప్పుడు ఏకాకి జీవితం గడిపిన లడక్ ప్రజ లిప్పుడు తోటి భారతీయులతోబాటు ఆర్థికపథంలో ప్రగతి సాధిస్తున్నారు. వ్యవసాయరంగం, రోడ్ల నిర్మాణం, భూసార రక్షణ—యీ మొదలైన అనేక రంగాలలో లడక్‌లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కృషి సాగుతోంది.

లడకీలలో అధిక సంఖ్యాకులు సనాతన బౌద్ధులు 'హెమిస్‌గుంపా' లామాలు శాళాలు వాయిస్తూ భక్తిగీతాలు ఆలపిస్తున్న దృశ్యం.

విజయవాడలో మంచినీటి సరఫరాకు రు10 వేలు ఖర్చు

పురపాలకసంఘం నిర్ణయం: సీతంపేటగేట్ నుంచి మెయిన్ మార్పు: 6" గొట్టం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, జూన్ 28:

సత్యనారాయణపురానికి మంచినీటి సరఫరా నిమిత్తం బడ్జెట్‌లో కేటాయించిన రు 10 వేలను సీతంపేట గేటు నుంచి మెయిన్ మార్చి పాతదానిస్థానే 6 అంగుళాల గొట్టాన్ని వేసేందుకు ఖర్చుచేయాలని 25 సాయంకాలం శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ అధ్యక్షతను జరిగిన ఈ పట్టణ పురపాలక సంఘసమావేశం నిశ్చయించింది.

ఈ తీర్మానాన్ని డాక్టర్ డి. రామారావు ప్రతిపాదించారు. కౌన్సిల్ ఋణము నీటిచేస్తే యీ మెయిన్ ముఖ్యాం పాడు వరకు కూర్చడానికి కూడా పురపాలక సంఘం అంగీకరించింది. ఖర్చులో 50% అక్కడి పౌరులు భరించే షరతుపైన మొగల్రాజపురం కుమంచి నీటి సరఫరా మెయిన్‌ను పొడిగించాలన్న శ్రీ టి. కె. విశ్వనాథం(అభివృద్ధి సమితి) తీర్మానాన్ని కౌన్సిల్ త్రోసిపుచ్చింది. ఇందుకు 63-64 బడ్జెట్‌లో కేటాయింపు లేనందున దీనిని నిరాకరించాలని శ్రీ బసవ అప్పలస్వామి (కాం) ప్రతిపాదించారు. అయితే యీ సూత్రాన్ని అంగీకరించవలసినదనీ, యీ గొట్టాలను వేస్తే ఖర్చును 64–65 బడ్జెట్‌లో కేటాయించవచ్చునని శ్రీ పి. వి. రాఘవయ్య (సమితి) సవరణను సూచించారు. దీనిపై ఓటింగు జరుగగా సవరణకు అనుకూలంగా 9 ప్రతికూలంగా 16 ఓట్లు వచ్చి వీగిపోయింది. శ్రీ అప్పలస్వామి తీర్మానం ఏడుఓట్ల మెజారిటీతో (16-9) నెగ్గింది.

సత్యనారాయణ పురంలోని శివాలయం వీధిలో ఉన్న కుళాయిని తీసివేసి ఓగిరాల వారి వీధిలో వేయాలని శ్రీ డి. రామారావు (కాం) చేసిన ప్రతిపాదనపై ఎంతో తర్జనభర్జన జరిగిన అనంతరం యీ విషయాన్ని పరిశీలించేందుకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

శివాలయంవీధిలో కుళాయిని ఉపయోగించేందుకు వచ్చేవారు లేనందున దీనిని మార్చాలని శ్రీ రామారావు సూచించారు, ఇందుకు శ్రీ సత్యనారాయణరాజు (సమితి) అభ్యంతరం తెలుపుతూ కౌన్సిల్ ఇదివరలో మంజూరుచేసిన కుళాయిని తీసివేయడం న్యాయంకాదనీ, కావాలనుకుంటే ఓగిరాల వారి వీధిలో కొత్త కుళాయి వేయమనిఅన్నారు. శ్రీ సి. వి. రాఘవయ్య శ్రీ రాజును బలపరుస్తూ, బడ్జట్‌లో 60 కొత్త కుళాయిల ఏర్పాటుకు అవకాశం ఉన్నందున మరో కొత్తదానిని వేయాలన్నారు.

పట్టణంలోని హోటళ్ళను తనిఖీచేసి, పరిశుభ్రతను అభివృద్ధి చేయడానికి తగు సూచనలు చేసేందుకు కొంతమంది కౌన్సిలర్లతోను, పుర ప్రముఖులతోను ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని కూడ తీర్మానించారు.

కౌన్సిల్, సమావేశ ప్రారంభంలో బాబాజీ పేట అగ్నిబాధితులపట్ల సానుభూతి తెలుపు తీర్మానించింది. నిన్న రాత్రి జరిగిన ఘర్షణలో మరణించిన విజయవాడనివాసి శ్రీ అచ్యుతరామయ్య మృతికికూడ సంతాపం తెలియజేశారు.

ఎజండాలోని మిగిలిన 113 అంశాలపైనా ఎలాంటి తర్జనభర్జన జరగలేదు. వాటి నన్నిటినీ కౌన్సిల్ ఆమోదించింది.

ప్రభుత్వ విధానం

రాష్ట్ర స్వతంత్రపార్టీ విమర్శ

గుంటూరు, జూన్ 26: ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గం గత శనివారం శ్రీ బి. రామచంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశమై అదనపు భూమి శిస్తు, సిధింపు, బంగారు కంట్రోలు ఉత్తర్వు, నిర్బంధపు పొదుపు పథకం ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా విమర్శించింది. ఇవి ప్రజాశ్రేయస్సుకు భంగకరమనీ, గనుక ప్రజలు ఆందోళనచేసి తమ నిరసనను తెల్పాలని విజ్ఞప్తిచేస్తూ తీర్మానించింది.

ప్రభుత్వములోనూ, బయటా కులతత్వము లంచగొండితనము, ఆశ్రితపక్షపాతము చెలరేగాయని తీవ్రంగా విమర్శించారు. తరువాత కార్యవర్గానికి క్రిందివారు ఎన్నికయినారు:

శ్రీయుతులు గౌతు లచ్చన్న (అధ్యక్షుడు) జె. చంద్రశేఖర్, సి. ఎల్. నరసింహారెడ్డి, రామచంద్రరావు (ఉపాధ్యక్షులు), ఐ ఎల్. ఎన్. శాస్త్రి, పి. రామకృష్ణారెడ్డి (సంయుక్త కార్యదర్శులు), సైదా వెంకటనారాయణ (కోశాధికారి), బి. రామచంద్రారెడ్డి, టి. కృష్ణమ్మ, పి. రాజగోపాలనాయుడు, సి. హెచ్. పరశురామ నాయుడుగార్లతో సహా 33 గురు సభ్యులు శ్రీ ఎన్. జి. రంగాకూడా సమావేశానికి హాజరయ్యారు: (స్వ. వి.)

వెంకటేశ్వర బి. వి. ఎస్. సి. పరీక్షా ఫలితాలు

తిరుపతి, జూన్ 29. 1963 జూన్‌లో జరిగిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారి బి. వి., ఎస్. సి. డిగ్రీ ఫైనల్ పరీక్షలో ఈ క్రిందివారు ఉత్తీర్ణులైనారు.

బి. వి. ఎస్‌సి ఫైనల్ పరీక్ష

మొదటి తరగతి: లేరు.

రెండవ తరగతి 1 4 6 9 టు 11 13 15 16 19 23 25 26 29 31 టు 33 35 టు 37 40 42 టు 45 48 50 54 56 57 59.

సర్జరీలో ప్యాసయినవారు:-2 8 14 17 30 38 41 46 52 55 62.

ప్రివెంటివ్ మెడిసిన్:-2 3 7 12 17 18 20 టు 22 24 27 34 38 41 47 51 55 58 63.

మాంస రక్షలో ప్యాసయినవారు:-2 3 7 8 14 18 20 21 27 28 30 38 46 47 51 52 55 60 61.

యూనిమల్ హజ్బెండరీ:-3 7 8 12 14 17 18 21 27 28 30 39 41 46 47 51 52 53 61 62 64.

సంస్కృతభాషా ప్రచారిణీ సభ వార్షికోత్సవములు

చిత్తూరు, జూన్ 26 స్థానిక సంస్కృత భాషా ప్రచారిణీసభ వార్షికోత్సవములు శ్రీ వేంకటరమణ అయ్యర్ అధ్యక్షతన ఈ నెల 22 న జరుపబడినవి. శ్రీ వరదరాజులు సంతులు స్వాగతం చెప్పారు. శ్రీ ఎన్. రామనాథ అయ్యర్ శుభసందేశాలను చదివి, సభావేదికను సమర్పించారు. తరువాత సంస్కృత భాషాసాహిత్యములనుగూర్చి శ్రీయుతులు వేంకటరమణ అయ్యర్, నేతి సుబ్బారాయశాస్త్రి, టి. కె. రామానుజాచార్యులు, మునిరెడ్డి, టి. కామేశ్వరరావుగార్లు ఉపన్యసించారు. కడప వాణీనాటక కళాసమితి బృందంవారు సంస్కృతంలో శాకుంతల నాటకంలోని ప్రథమ, చతుర్థాంకాలను ప్రదర్శించారు. బహుమానతుల ప్రదానానంతరం శ్రీ తిరువేంకటాచార్యులు వందనసమర్పణ చేశారు.

అదే రోజు శ్రీ తిరువేంకటాచార్యులు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గానికి క్రిందివారు ఎన్నుకోబడినారు: శ్రీయుతులు టి. కె. తిరువేంకటాచార్యులు, (ప్రధానమంత్రి), కె. శ్రీనివాసాచార్యులు (పరీక్షామంత్రి) ఎం. వరదరాజం సంతులు (ప్రకాశకమంత్రి), ఎ. వరదరాజన్ (నిధిమంత్రి), కె. ఎన్. రాఘవాచార్యులు, కె. సర్వనారాయణశర్మ, టి. కామేశ్వరరావు, వి. వేంకటేశసంతులు. కె. మునిరెడ్డి, టి. కె. రంగరామానుజాచార్యులు, ఎన్. రామనాథ అయ్యర్ (సభ్యులు). (స్వ. వి.)

ఆంధ్రా బి. ఎస్ సి. పరీక్షా ఫలితాలు

(వ్యవసాయం)

వాల్తేరు, జూన్ 28: ఆంధ్ర విశ్వవిద్యాలయం 1963 ఏప్రిల్—మే నెలల్లో నిర్వహించిన ఈ క్రింది పరీక్షలలో ఉత్తీర్ణులైన వారి నంబర్లు:

బి. ఎస్‌సి (అగ్రికల్చర్) మొదటిపరీక్ష (ఇంటర్మీడియట్)

పూర్తిగా పరీక్ష ప్యాసయినవారు: 2టు8 10 11 12 13 15 16 18 19 20 21 22 23 25 27 28 29 30 31 32 33 34 35 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 51 53 55 56 58 59 60 61 63 64 68 69 70 72 73 74 75 78 79 80 82 84 85 86 87 88 89 90 92 93 94 95 96 98 99 100 02 03 04 05 06 07 09 12 15 16 18 19 21 23 24 32 33 34 35 36 37 38 40 41 44.

ఇంగ్లీషులో ప్యాసయినవారు: 9 17 52 57 65 66 71 76 77 83 91 101 10 13 14 20 26 39 42 43.

ఫిజిక్సులో ప్యాసయినవారు: 1 9 14 50 62 77 81 111 25 27 28 30 31 42.

బాటనీలో ప్యాసయినవారు: 1 9 14 17 24 36 50 52 54 57 62 65 66 71 76 77 81 83 91 97 101 08 10 11 13 14 20 25 26 27 28 29 30 31 42 43.

కెమిస్ట్రీలో ప్యాసయినవారు: 14 17 36 50 52 54 57 62 65 66 71 81 83 97 101 11 13 14 20 26 27 28 29 30 31.

జువాలజీలో ప్యాసయినవారు: 1 9 14 17 36 50 52 54 62 65 66 67 71 76 77 81 83 91 97 101 10 11 13 14 20 22 25 26 27 28 29 30 31 42 43.

26 117 నంబర్ల ఫలితాలను దరిమిలా ప్రకటిస్తారు.

మొదటిపరీక్ష (పాతనిబంధనలు)

పూర్తిగాపరీక్షప్యాసయినవారు: 145 46 47 49 51 52 53 54 55 56 57 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 80 81 82 83 84 86 87 88 89 90 93 94 95 96 97 98 99 200 01 02 03 05 06 07 08 09 10 11 12 13 14 15 17 18 19 20 21 22 24 26 27 28 29 30 31 32 33 34 36 37 39 40 [illegible] 43 44 45 47 48 49 50 54 55 56 57 58 60 65 66 67 68 69 7[illegible] 74 75 76 77 78 7[illegible] 84.

అగ్రానమీలో ప్యాసయి[illegible]: 59 79 92 204 23 [illegible]

అగ్రికల్చరల్ బాటనీ: 1 [illegible] 59 79 85 91 92 204 [illegible] 53 59 64 81.

కెమిస్ట్రీ: 150 58 59 79 85 9[illegible] 216 53 64 81 88 89 90.

జువాలజీ, ఎంటమాలజీ: 148 50 58 59 79 85 92 204 23 46 81 87.

అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ (సివిల్): 150 58 79 85 204 16 23 25 38 46 53 59 85 88 89.

పశుగణాభివృద్ధి, పారిశుద్ధ్యం: 159 92 204 16 23 46 53 81.

286 నంబరు ఫలితాన్ని దరిమిలా ప్రకటిస్తారు.

రంగు రసాయనాలు జరీ ఉత్పత్తికి పరిశ్రమలు

ప్రభుత్వానికి కృష్ణాజిల్లా చేనేతకాంగ్రెస్ విజ్ఞప్తి

బందరు, జూన్ 28:

"సహకార నూలుమిల్లుల స్థాపనను ప్రోత్సాహించుటయేగాక 3 వ ప్రణాళికాకాలములో చేనేత పరిశ్రమకు కావలసిన రంగు, రసాయనములు, జరీ ఉత్పత్తికి వలసిన పరిశ్రమలు కూడా నెలకొల్పుటకు ప్రభుత్వం పూనుకోవలసినదిగా కోరుతూ కృష్ణాజిల్లాలో సహకార నూలుమిల్లు స్థాపనకు సంకల్పించిన ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ, మిల్లుకు కావలసిన మేరుధనములో ప్రభుత్వవాటాలు 50 నుండి 75 శాతం పెంచవలసినదిగా కోరుతూ" నిన్న మధ్యాహ్నం జరిగిన కృష్ణాజిల్లా చేనేత కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది.

సమావేశానికి శ్రీ భట్టు కుమారస్వామి అధ్యక్షతవహించారు. ఆంధ్ర చేనేత కాంగ్రెస్ వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ అక్కల కోటయ్య చేనేతపరిశ్రమల నేటిస్థితిగతులను వివరించారు.

శ్రీయుతులు తిరువీధుల భావన్నారాయణ, బందరు వెంకటాచయ్య, భట్టు వెంకటేశ్వర్లు, కట్టా అచ్చయ్య, బళ్ల సుబ్బారావు, సపనం లింగరాజు, వంగర రఘువయ్య చర్చల్లో పాల్గొన్నారు.

"సహకార మిల్లు స్థాపనకు, సహకార సంఘాలు, వ్యక్తులు వాటాధనము సమకూర్చుటకు ఉత్సాహముతో ముందుకు రావలెనని కోరారు."

"సన్నసూలు ఉత్పత్తి ఎక్కువగా చేసే కృష్ణాజిల్లాలో సిల్కు, జరీ అంచులు కలిగి రు 2=50 నయా పైసలు ఖరీదుకు మించిన చేనేత వస్త్రములపై రిబేటు రద్దు చేయుటవల్ల విడుదలకు వీలుకాని పరిస్థితి ఏర్పడుటయే గాక నిరుద్యోగ దాపురించిన ప్రజలకు నష్టం కల్గించుచున్నదున ఈ నిర్ణయం రద్దుచేయవలసినదిగా" అఖిలభారత చేనేత మండలిని వారిని అర్థించారు.

[illegible] మార్కెట్ [illegible] కోరారు.

[illegible] ఆంధ్ర చేనేత కాంగ్రెసు సమావేశానికి 21 మంది ప్రతినిధులు [illegible] పాల్గొన్నారు. [illegible]

బందరు, జూన్ 29 [illegible]



హెన్రీ ★ ★ కార్ల్ ఆండర్సన్

ఎర్రగుడ్డను ఏంచేయాలి? — ఆహా! వ్యాను వెనుక డేంజర్ సిగ్నల్ — మరిమనం దేనికి డేంజర్ సిగ్నల్ కట్టాలి? — కకయ్య వంకీ కర్ర ఎవడి పొట్టలో నైనా గుచ్చుకోవచ్చు. అందుచేత డేంజర్ సిగ్నల్ అక్కడే పెట్టాలి!

అణ్వాస్త్ర వ్యవహారం:

జులై 15 న మాస్కోలో అగ్రరాజ్య సమావేశం

అమెరికా ప్రకటన: అస్త్రవిస్తరణ నిరోధంపై శ్రీ కెనెడీ ప్రతిజ్ఞ

వాషింగ్టన్, జూన్ 29: అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై అగ్రరాజ్య త్రయ సమావేశం జూలై 15 న జరుగుతుందని అమెరికా విదేశాంగ శాఖవారు ప్రకటించారు. ఈ మంతనాలకు అమెరికా ప్రతినిధిగా పోతున్న శ్రీ హారిమన్ దారిలో లండన్‌లో దిగుతారని, బ్రిటిష్ అధికారులతో ఆ సభా వ్యవహారాలను చర్చిస్తారనిగూడా ఈ శాఖ తాలూకు అధికారులు తెలియ జేస్తున్నారు.

ఇది ఇట్లా ఉండగా అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ ఐరిష్ పార్లమెంటు ఉభయ సభల సమావేశంలో మాట్లాడుతూ అణ్వాస్త్రాలు వ్యాప్తి చెందకుండా తాను చేయగల్గినదంతా అమెరికా ప్రభుత్వం చేస్తుందని ఉద్ఘాటించారు.

అంతర్జాతీయ రాజకీయాలలో ఐర్లండు పాత్రను అభినందిస్తూ ఆయన ఇట్లా అన్నారు: "అతి జటిలమైన కాశ్మీర్ సమస్య వంటి సమస్య విషయంలో గూడా సమితిలో ఐర్లండు ముఖ్య తీర్మానాలను ప్రతిపాదించింది. ప్రపంచంలో అణ్వాస్త్రాలు వ్యాపించకుండా మీరు తెచ్చిన తీర్మానాన్ని సమితి ఆమోదించింది. ఈ అస్త్రాల వ్యవహారంలో అంతర్జాతీయ ఒప్పందం కుదరాలని మీరు కోరడం సహజం. ఇప్పుడు నేను ఈ హామీ యిస్తున్నాను. అటువంటి ఒప్పందంకోసం అమెరికా సర్వశక్తులా ప్రయత్నిస్తుంది.

అయితే సమితి కార్యదర్శి శ్రీ థాంట్ [illegible]త్రం మాస్కోలో జరుగుతున్న అగ్ర[illegible]జ్యాల సభలో అణ్వస్త్రపరీక్షల నిషేధంపై [illegible]ప్పందం కుదరకపోవచ్చునని, అక్కడ ఒప్పం[illegible] కుదురుతుందన్న నమ్మకము తనకు [illegible] విన్న పత్రికా విలేఖరులతో [illegible] విరుత్సాహాన్ని ప్రకటం[illegible] రాజ్యాలమధ్య నడుస్తున్న [illegible] ఒప్పందం ఈ సంవత్స[illegible]దన్న ఆశ నాకు లేదు" [illegible] కుదిరితే జనీవాలోనే [illegible]ందని, అక్కడ జరిగిన మంత[illegible] మూడు రాజ్యాలు బిన్ను తప్పిన [illegible]మాణికులవతుగా ఆయినారని ఆయన [illegible]న్నారు.

ఆరుబయట అణ్వస్త్ర పరీక్షలు జరపమని కొన్ని రాజ్యాలు ప్రకటించడం హర్షించదగిన విషయంగా శ్రీ థాంట్ అభివర్ణించారు.

ఆంధ్రా యూనివర్సిటీ:

ఎం. ఎస్‌సి. (టెక్) ఎం.ఎస్‌సి. ఫలితాలు

వాల్తేరు, జూన్ 29: గత ఏప్రిల్‌లో జరిపిన క్రింది పరీక్షలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల నంబర్లు ఇవి.

ఎం. ఎస్‌సి., ఎం. ఎస్ సి (టెక్) డిగ్రీ

జర్మన్

1053 55 56 57 58 60 61
62 63 65 66 67 92 93 94
95 96 97 98 99 1100 01
02 03 04 05 06 07 10 11
12 13 15 16 19 22 23 24
25 26 27 28 31 33 34 36
46 49 52 70 71 72 73 74
75 76 77 78 79 80 81
1215 17 41 42 43 44 55
56 57 59 60 61 62 63 64
65 66 1302 04 05 06 07
08 09 10 12 13 14 15
16 17 19 20 64 65 66 67
68 69 70 71 72 73 74 75
76 77 78 79 80 81 82 83
84 85 1424 27 29 31 32
33 34 35 76 77 78 79
80 81 మరియు 82.

1129 1286 మరియు 1457 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

ఎం. ఎస్‌సి. డిగ్రీ

బ్రాంచ్ 1 జియాలజి ఫైనల్

(సెషన్స్): 1248 49 51 52 53 54 55 56 57 59 60 61 62 63 64 65 మరియు 66.

ద్వితీయ శ్రేణి: 1250 మాత్రం.

బి. ఎస్‌సి. (టెక్) డిగ్రీ

అప్లయిడ్ జియాలజి

మొదటి సంవత్సరం పరీక్ష 1476 77 78 79 80 మరియు 81.

2 వ ఏడాది పరీక్ష (పార్ట్ 1) 1482 83 84 85 86 87 88 89 90 91 మరియు 92.

మూడవ ఏడాది పరీక్ష. ప్రథమ శ్రేణి 1493 94 95 96 97 98 99 1500 01 మరియు 02.

సైగాన్‌లో ప్లాస్టిక్ బాంబుల ప్రేలుడు

11 మంది మరణం: 40 మందికి గాయాలు

సైగాన్, జూన్ 28: సైగాన్లో అమర్చిన ప్లాస్టిక్ బాంబులు ప్రేలి ఇవ్వాళ ఇక్కడ 11 మంది మరణించారు. 40 మంది దాకా గాయపడ్డారు.

ఈ సంఘటన ఇచ్చటి అమెరికా సైనిక కార్యాలయం సమీపంలో జరిగింది.

చనిపోయినవారిలో స్త్రీలు, పిల్లలు వున్నారు. గాయపడినవారిలో ముగ్గురు అమెరికన్‌లు వున్నారు.

కమ్యూనిస్టు వీట్ కాంగ్ గెరిల్లాలు ఈ అఘాయిత్యాన్ని జరిపివుంటారని అధికారులు భావిస్తున్నారు.

గాయపడిన 40 మందిలోను తీవ్రంగా క్షతగాత్రులైనవారు చాలామంది వున్నారు. అందువల్ల ఈ ప్రమాదంలో మృతులసంఖ్య పెరగవచ్చుని భావించబడుతున్నది.

ప్రపంచ ఆహార సంస్థ బడ్జెట్

25 శాతం పెంచుతున్నట్లు డైరెక్టర్ జనరల్ వెల్లడి

రోమ్, జూన్ 28: ప్రపంచ ఆహార సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ బి. ఆర్. సేన్ ఆ సంస్థ తాలూకు వచ్చే రెండు ఏళ్ల బడ్జెటును 25% పెంచుతున్నట్లు నేడు పేర్కొన్నారు.

ఇక్కడ జరిగిన ఆహారసంస్థ కార్యనిర్వాహక మండలిలో 1964, 1965 సంవత్సరాలలో జరగవలసివున్న ఖర్చుల వైనాన్ని గూర్చిన జాబితాను ప్రతిపాదిస్తూ 1962, 1963 సంవత్సరాలలో కన్నా, 1964, 1965 సంవత్సరాలలో ఖర్చులు 7788000 డాలర్లు అధికం కాగలవన్నారు.

రు 10 వేల గంజాయి, నల్లమందు స్వాధీనం

బాపట్ల, జూన్ 30: స్థానిక అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఆఫీసర్లు శ్రీ సి. వెంకటేశ్వర్లు సబ్‌ఇన్‌స్పెక్టర్లు శ్రీ ఎస్. జి. కోటేశ్వరరావు, శ్రీ ఇబ్రహీం, శ్రీ నారాయణరావు, శ్రీ రహీంల సహాయంతో ఇటీవల తిమ్మసముద్రంగ్రామంపై దాడిజరిపి 48895 గ్రాముల గంజాయి, 340 గ్రాముల నల్లమందు పట్టుకున్నారు. వీటి విలువ రు 10 వేలు అని తెలుస్తోంది. జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ ఆర్. సుబ్బారావునాయుడు పర్యవేక్షణక్రింద యీ దాడి జరుపబడినది.

లండనులోని చరిత్రాత్మక గిల్డుహాల్లో విదేశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు శ్రీమతి గామేజ్ (ఎడమనుండి రెండవవారు) లేడీ బ్రెబర్ రోజ్‌లతో కామన్వెల్తు డే సత్కారవిందులో మాట్లాడుతున్నారు. విద్యార్థులలో (ఎడమనుండి కుడికి) కుమారి యన్. కబ్రా, మొంబసా; కుమారి జడ్. జాఫర్‌జీ (జాంజిబార్); శ్రీ ఆర్. ఎస్. సచిదేవ్ (ఢిల్లీ) వున్నారు.

ప్రతిపక్షనాయకుల సమావేశం

కృపలానీ ఆహ్వానానికి జయప్రకాశ్ తిరస్కృతి

న్యూఢిల్లీ, జూన్ 28: ఐక్యసంఘటన నిర్మాణానికి ఏర్పాటు చెయ్యబడుతున్న ప్రతిపక్షనాయకుల సమావేశంలో పాల్గొనవలసిందిగా ఆచార్య కృపలాని పంపిన ఆహ్వానాన్ని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ త్రోసివుచ్చారు.

అటువంటి విషయాలలో తనకు వ్యక్తిగతంగా ఎట్టి ఆసక్తి లేదని శ్రీ జయప్రకాశ్ తెలియజేశారు.

నిర్బంధ డిపాజిట్లు

ఏడు షెడ్యూల్డ్ బ్యాంకులకు అధికారం

న్యూఢిల్లీ, జూన్ 28: 1963 ఆగస్టు 1 నుంచి నిర్బంధ డిపాజిట్లను స్వీకరించి అకౌంట్లు నిర్వహించటానికి ఏడు షెడ్యూల్డ్ బ్యాంకులకు భారత ప్రభుత్వం అధికారం యిచ్చింది.

ఈ బ్యాంకులు: ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా; ది పంజాబ్ నేషనల్ బ్యాంక్; ది బ్యాంక్ ఆఫ్ బరోడా; ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్; ది బ్యాంక్ ఆఫ్ ఇండియా; దేవ్‌కరణ్ నాన్‌జీ బ్యాంకింగ్ కంపెనీ; ది యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

ఇదిగాక, నిర్బంధ డిపాజిట్లను స్వీకరించటానికి హెడ్‌పోస్టాఫీసులు, డిపార్ట్‌మెంటల్ సబ్ పోస్టాఫీసులు, రిజర్వు బ్యాంకు ఆఫీసులు, బ్రాంచీలు, స్టేట్ బ్యాంకు, దాని సబ్సిడియరీ బ్యాంకులు అన్నీ కలిసి దాదాపు దాదాపు 14 వేల దాకా ఉంటాయి.

భారత్ అమెరికా వస్తు మారకం ఒప్పందం వివరాలు

వాషింగ్టన్, జూన్ 28: ఇండియాకు అమెరికా నుంచి ప్రత్తి, తదితర వ్యవసాయ సరుకులు పంపటానికి, దీనికి బదులు ఇండియా అమెరికాకు కొన్ని సైనికావసర ఖనిజాలు పంపటానికి వీలుకల్గించే వస్తు మారకం ఒప్పందం ఒకటి ఈ రెండు దేశాల మధ్య జరిగినట్లు అమెరికా వ్యవసాయ మంత్రి ఆర్విల్ ఫ్రీమెన్ గురువారంనాడు వెల్లడించారు.

ఈ ఒప్పందంపైన వాషింగ్టన్‌లో అమెరికా తరఫున వ్యవసాయ మంత్రి ఫ్రీమెన్, ఇండియా తరఫున రాయబారి బి. కె. నెహ్రూ చేవ్రాళ్లు చేశారు.

ఈ సందర్భంలో వీరిద్దరూ ఒప్పందానికి చిహ్నంగా చిన్న నమూనా ప్రత్తి బేళ్లు, మాంగనీసు నమూనా పొట్లాలు నవ్వుకుంటూ ఒకరి కొకరు ఇచ్చుకొంటుండగా ఫోటోలు తీయబడినవి.

రాయబారి నెహ్రూ ఈ సందర్భంలో మాట్లాడుతూ అమెరికా ఇదివరకే ఇండియాకు పెద్ద మొత్తాలలో ఆహారదినుసులు అందజేసిందనీ, ఇందులో చాల భాగం ఇండియా రూపాయలకే అమ్మటం జరిగిందనీ అన్నారు. ఇదంతా విదేశీ మారక ద్రవ్యంగా మార్చగలిగే రోజు వస్తుందన్న ఆశాభావం ప్రకటించా రాయన. ఇప్పుడు అమెరికాకు కొంతవస్తు రూపంలో తిరిగి ఇవ్వగలిగిన అవకాశం ఇండియాకు ఈ ఒప్పందం ద్వారా లభించటం సంతోషకారణ మవుతున్నదన్నారు.

శ్రీ ఫ్రీమెన్ మాట్లాడుతూ, "ఉభయతారకంగా ఉండే సహకారానికి ఇది మంచి ఉదాహరణ" అనీ, ఇది "ముఖ్యమైనదీ, విశిష్టమైనదీ" అని అన్నారు.

ఈ ఒప్పందంనరంగా అమెరికా 3,00,000 బేళ్లదాకా ప్రత్తి బహుశా ఇతర వ్యవసాయ సరుకులూ ఇండియాకు ఎగుమతి చేస్తుంది. ఇండియా ఇందుకు బదులుగా 40 మిలియన్ల (నాల్గుకోట్ల) డాలర్ల విలువగల సరుకులు అమెరికాకు ఎగుమతి చేస్తుంది. ఈ విలువ అమెరికా పంపే సరుకుల విలువకు సమానం. అమెరికా పంపే సరుకులలో కనీసం 90 శాతం అయినా ప్రత్తి ఉంటుంది. కాగా ముడి మాంగనీసును అమెరికన్ పరిశ్రమలలో ప్రాసెస్ చేయిస్తారు. దీనికి 16 మిలియన్ల డాలర్లు అవుతుంది. అంటే మొత్తం ఈ ఒప్పందం విలువ 56 మిలియన్ల (5 కోట్ల 60 లక్షలు) డాలర్లు.

"అమెరికా మరే దేశంతో కలిసి ఇంత పెద్ద వస్తు మారకం ఒప్పందం ముందెప్పుడూ చేసుకోలేదు. ప్రెసిడెంటు కెనెడీ ఎగ్జిక్యూటివ్ స్టాక్ పైల్ కమిటీవారి సిఫార్సులను ఆమోదించిన మీదట 1963 ఫిబ్రవరి 13న ప్రకటించిన సవరించబడిన వస్తుమారక కార్యక్రమం క్రింద ఇదే తొలి ఒప్పందం" అని శ్రీ ఫ్రీమెన్ తెలిపారు.

ఆయన ఇంకా ఈ సంగతులు కూడా ఈ సందర్భంలో వెల్లడించారు:

"ఇండియాకు డాలర్ల కొరతగా ఉండి అమెరికన్ వ్యవసాయ దినుసులను ప్రపంచ మార్కెట్టులో కొనగలిగిన స్థితిలో లేని ఈనాటి పరిస్థితుల్లో ఈ కార్యక్రమం అందుకు వీలు కల్గిస్తుంది. అమెరికా నుంచి తాను తెచ్చుకొనేవాటి కిమ్మతును ఇండియా కొన్ని సరుకుల రూపంలో చెల్లిస్తుంది. ఈ సరుకులు నిల్వ చేయుటానికి పెద్ద ఖర్చు ఉండదనీ, చెడిపోవనీ, ఇదివరకు కూడా అమెరికా మాత్రమే దిగుమతి చేసుకుంటున్నట్టివి.

"ఈ ఏర్పాటువల్ల అమెరికా వ్యవసాయ సరుకుల నిల్వలు ముఖ్యంగా ప్రత్తి ఎగుమతులకు తోడ్పడుతుంది. ఇది అమెరికన్ పరిశ్రమలవారికి కూడా లాభమే. ముఖ్యమైన, విలువైన లక్ష్యాల సాధనలో వస్తుమారక ఒప్పందం ఎంత ముఖ్య భూమిక నిర్వహించగలదో తెలియటానికి ఇది మంచి ఉదాహరణ" అన్నారు శ్రీ ఫ్రీమెన్.

ఇండియానుంచి హై-కార్బన్ ఫెర్రో మాంగనీసు, ముడి బెరిల్, కొంత మైకాను కమోడిటీ క్రెడిట్ కార్పొరేషన్ ఆమోదిస్తుంది. ఇదిగాక దాదాపు 3,36,000 షార్టు టన్నుల ముడి మాంగనీసును అమెరికన్ పరిశ్రమలవారు ప్రాసెస్ చేసి 1,50,000 టన్నుల హై కార్బన్ ఫెర్రో మాంగనీసునూ, దాదాపు 10,000 షార్టు టన్నుల మాంగనీసు లోహమూ తయారు చేస్తారు.

పశ్చిమజర్మనీకి తూర్పు జర్మన్ సైనికుల పరారీ

రష్యాప్రధానికి స్వాగతం నడుస్తూ వుండగా జరిగిన ఉదంతం

బాడ్‌హార్‌షఫెల్డ్ జూన్ 28: రష్యా ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ తూర్పు బెర్లిన్‌లో అవతరణంచేసిన ఈ రోజున ముగ్గురు తూర్పు జర్మన్ సైనికులు ఒక సాయుధ శకటంతోసహా పశ్చిమ జర్మనీకి తప్పించుకు వచ్చారు.

వీరు ముగ్గురు తూర్పు జర్మనీ సైన్యంలో లాన్స్ కార్పొరల్‌లు వయస్సులు 21, 22 23 సం. లు.

వెర్రా నది ప్రాంతంలో ముళ్ల తీగలతో కప్పబడిన సరిహద్దులను దాటి సాయుధ శకటంలో నిరపాయంగా పశ్చిమ జర్మనీలో ప్రవేశించారు. ఆ తర్వాత హేరిస్‌ఫెల్డ్ మేయరు కార్యాలయానికిపోయి తాము తప్పించుకు వచ్చినట్లు రిపోర్టు చేశారు. అంతేగాక తమ ఆశ్రయం ఇవ్వవలసిందిగా గూడా అర్థించారు.

తూర్పు బెర్లిన్‌లో రష్యా ప్రధాని

ఇది ఇట్లా జరుగుతూండగా రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ తూర్పు బెర్లిన్‌లో దిగి తూర్పు జర్మన్ కమ్యూనిస్టు నాయకునితో కలిసి అమెరికా అధ్యక్షుని పశ్చిమ బెర్లిన్ పర్యటనను ప్రచ్ఛన్నయుద్ధంలో భాగంగా విమర్శించారు.

షోనెఫెల్డ్ విమానాశ్రయంలో రష్యా ప్రధానికి స్వాగతం ఇస్తూ హెర్ వాల్టర్ ఉల్‌బ్రిచ్ట్ ఇట్లా అన్నారు: "పశ్చిమ బెర్లిన్ అమెరికా అధ్యక్షుని రాక మొదటి తరగతి నగర రాజకీయవేత్త ఆగమనంలాగా ఉంది. ఇట్లా వచ్చి ఆయన ఒక భాగం జర్మన్ ప్రజలను, ఇంకో భాగం జర్మన్ ప్రజలమీదకు రెచ్చకొట్టు డానికి ప్రయత్నించారు. ఇది అంతా అమెరికన్ పెట్టుబడిదార్ల యోగక్షేమం కోసం, పశ్చిమ జర్మనీలోనివారి మిత్రులకోసం చేసినట్లు కాన్పిస్తున్నది."

అప్పుడు శ్రీ క్రుశ్చేవ్ ఇట్లు అన్నారు: "కామ్రేడ్ అల్‌బ్రిచ్ట్ చెప్పిన ప్రతి మాటతోనూ మేము ఏకీభవిస్తున్నాము."

శ్రీ క్రుశ్చేవ్ ఇక్కడకు శ్రీ అల్‌బ్రిచ్ 70 వ జన్మదినోత్సవంలో పాల్గొనడానికి వచ్చారు. అది ఆదివారంనాడు జరుగుతుంది. ఇందు నిమిత్తం వచ్చినా, రష్యా ప్రధాని యిచ్చట వారం రోజులపాటు ఉంటారు. ఆయన ఈ రాక "స్నేహయాత్ర"గా అభివర్ణించబడుతున్నది. కాని అభిజ్ఞులు ఆయన ఈ యాత్ర, అమెరికా అధ్యక్షుడు పశ్చిమ జర్మనీ యాత్రకు ప్రతిగా జరుగుతున్నట్లు భావిస్తున్నారు.

విమానాశ్రయంలో శ్రీ క్రుశ్చేవ్‌కు ఆయన భార్య శ్రీమతి నీనా క్రుశ్చేవ్‌కు బ్రహ్మాండమైన స్వాగతం లభించింది. చైనా రాయబారితో సహా తూర్పు బెర్లిన్‌లోని వివిధ దేశాల రాయబారులు విమానాశ్రయానికి వచ్చారు. విమానాశ్రయంలో సైనిక వందనాదికాలైనా మర్యాదలు పూర్తి అయిన తర్వాత శ్రీ క్రుశ్చేవ్, తూర్పు జర్మన్ నాయకుడు శ్రీ ఉల్‌బ్రిచ్ట్‌తో కలిసి టాపులేని కారులో, వీధులలో జనం తండోపతండాలుగా నిలబడి స్వాగతం ఇస్తూ ఉండగా తూర్పు బెర్లిన్‌లో ప్రవేశించారు.

తూర్పు బెర్లిన్‌లో శ్రీ క్రుశ్చేవ్ తూర్పు యూరోప్ కమ్యూనిస్టు నాయకులతో మంతనాలు సాగిస్తారు.

విమానానికి ప్రమాదం

(బస్సల్) జూన్ 28: మొన్న బుధవారం నాడు పశ్చిమ జర్మనీలో "వాట్" శిక్షా కేంద్రం దగ్గర జరిగిన విమాన ప్రమాదానికి కారణాలను వివరిస్తూ, బెల్జియం రక్షణశాఖవారు నేడు ఒక ప్రకటన చేశారు.

బ్రిటిష్ శతఘ్నుల గుళ్ళుతగిలి, ఈ విమానం ప్రమాదం పాలై వుండవచ్చునని ఈ ప్రకటనలో వారు వెల్లడి చేశారు.

విజయవాడ అగ్నిప్రమాద బాధితులకు సహాయం

విజయవాడ, జూన్ 29: ఇక్కడ బావాజీపేటలో ఇటీవల సంభవించిన ఘోర అగ్నిప్రమాదానికి గురయినవారి సహాయార్థం విజయవాడ కాళేశ్వరరావు మార్కెట్ లోని శ్రీ సత్యనారాయణస్వామి కూరగాయల చిల్లర వర్తకసంఘంవారు రెండుబస్తాల బియ్యాన్ని మునిసిపల్ ఛేర్మన్‌కు అందజేశారు.

బందరులో సహకార నూలుమిల్లు ఏర్పాటు

పరిశ్రమల మంత్రి హామీ

బందరు, జూన్ 26: సహకార పద్ధతిన నూలుమిల్లు స్థాపనకు అంగీకరిస్తే బందరుకు ఒకటిగాదు 4 నూలుమిల్లులవరకూ ఇవ్వగలమని, నూలుమిల్లు స్థాపనకు సహాయము చేయగలమని ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల మంత్రి శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య మొన్న యిక్కడ పురపాలక సంఘంవారి స్వాగత పత్రానికి సమాధానమిస్తూ చెప్పారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"బందరు పట్టణములో మురుగునీటి పారుదల, మంచినీటి సరఫరా పథకాలు అమలు జరుపటము అవసరము. నీటి అమలుకు డబ్బు చాలనట్లయితే ప్రభుత్వాన్ని అడగాలి. ఎన్నడూ లేని బాధలకు లోనైన స్వర్ణకారులకు ప్రభుత్వం చేయదగిన సహాయం చేస్తున్నది."

బందరులో చేనేతగాని తయారు చేసే యంత్రాగారము ఏర్పాటుకు, కలంకారి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పారిశ్రామిక వాడకు ప్రత్యేకరోడ్డు నిర్మాణ బాధ్యత ప్రభుత్వమే వహించాలని, ఆలా వీలు కాని పక్షంలో అందుకు అవసరమైన మొత్తము రు 30 వేలు అప్పుగా మంజూరుచేయవలెనని మంత్రికి సమర్పించబడిన స్వాగత పత్రంలో కోరడమైనది.

పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. వెంకట రామారావు ప్రథమంలో స్వాగతపత్రం చదివి, సభాంతములో వందనసమర్పణ చేశారు.

ప్రభుత్వ హామీల పరిశీలన సంఘం

సభాపతిచే పునర్నిర్మాణం

హైదరాబాద్, జూన్ 29: సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి 1963-64 సంవత్సరానికి ప్రభుత్వ హామీలకు సంబంధించిన సంఘమును పునర్నిర్మాణము చేశారు.

ఈ క్రిందివారు జూన్ 29 నుండి సంవత్సరముపాటు పదవిలో వుంటారు:

అధ్యక్షుడు: శ్రీ ఖాజా మొయినుద్దీన్; సభ్యులు: శ్రీ కె. నరసప్ప, శ్రీ కోలి [illegible] చౌదరి (నందిపాడు) శ్రీ నాగనాథరావు అమ్మేవార్, శ్రీ వి. విశ్వేశ్వరరావు శ్రీ పి. డి నాయుడు, శ్రీ యల్. యన్. వన్నాసిరాజా.

రంగాపురంవద్ద కృష్ణమీద వంతెన

వచ్చేనెల ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూన్ 29: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వచ్చేనెల కర్నూలుకు 35 మైళ్లలో బెనారెస్-కన్యాకుమారి జాతీయ రస్తాలోని రంగాపురం వద్ద కృష్ణమీద వంతెనకు ప్రారంభోత్సవము జరుపుతారు. వంతెన నిర్మాణము పూర్తిగావచ్చిందని భవనాలు, రహదార్లమంత్రి శ్రీ మీర్ అహమ్మదలీఖాన్ చెప్పారు.

ఈ వంతెన వలన హైదరాబాద్-బెంగుళూరుకు సరాసరి మార్గమేర్పడి దూరము 150 మైళ్లు తగ్గుతుంది.

కార్మిక ప్రతినిధులకు ప్రత్యేక తరగతులు

హైదరాబాద్, జూన్ 29: కార్మిక సంఘాల ఉద్యోగులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని రాష్ట్ర ఉత్పాదనమండలి నిశ్చయించినట్లు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి డా॥ యం. యన్. లక్ష్మీనరసయ్య చెప్పారు.

నేడు ఇక్కడ జరిగిన మండలి వార్షిక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఇంతవరకు మండలి యాజమాన్య ప్రతినిధులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నది.

ఆయుధాలకోసం భారత్‌కు బ్రిటన్ ఋణం

పి. ఎల్. 480 పద్ధతిలో ఇవ్వాలని ఆలోచన

న్యూఢిల్లీ, జూన్ 29: బ్రిటన్‌లో తనకు కావలసిన ఆయుధాలను, విమానాలను, ఇతర సైనిక సామగ్రిని స్వేచ్ఛగా కొనుక్కునేందుకు వీలుగా బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశానికి "విడి ఋణాలను" సమకూర్చాలని ఆలోచన చేస్తున్నట్టు ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు పేర్కొంటున్నారు.

ఇటి ఏర్పాట్లు జరిగితే, భారతదేశం ఈ బేరాలకు అయిన డబ్బును రూపాయలలో చెల్లించడానికి వీలు ఏర్పడుతుంది. ఇది ఇట్లు జరుగుతుంది. భారతదేశం బ్రిటన్‌లో ఏయే కంపెనీల దగ్గర తనకు కావలసిన ఆయుధాదిక సామగ్రులను కొనుక్కున్నదో వారికి బ్రిటిష్ ప్రభుత్వం పౌను, స్టెర్లింగులు చెల్లిస్తుంది. అట్లు ఏర్పడ్డ బాకీలను భారతదేశం రూపాయలు యిచ్చి తీర్చుకోవచ్చు. బ్రిటిష్ ప్రభుత్వం ఇట్లు వసూలైన డబ్బుతో భారతదేశంలో ఉన్న బ్రిటిష్ కంపెనీలకు సహాయం చేస్తుంది. అంటే అమెరికాతో ఆహారధాన్యాల వ్యవహారంలో పి. ఎల్—480— క్రింది ఎట్లా జరుగుతుందో, అటువంటి పద్ధతిని ఇక్కడ ఈ విషయంలో బ్రిటన్ అనుసరించగలదని తెలుస్తున్నది. భారతదేశానికిఉచితంగా 2కోట్లపౌను స్టెర్లింగుల సైనిక సహాయాన్ని బ్రిటన్ సమకూర్చుస్తున్నది. ముందు చేసే సహాయంలో గూడా కొంత భాగమే ఈ 'విడి ఋణాలు'గా ఉంటాయని, తక్కినది ఉచితంగానే ఇవ్వబడుతుందని గూడా తెలుస్తున్నది.

ఈ విడి ఋణాలతో భారతదేశం బ్రిటనులో కాంబెర్రా బాంబర్లను కొనుక్కోవచ్చునట. బ్రిటన్‌లో భారత్‌కు 20 దాకా కాంబెర్రా బాంబర్లు లభించవచ్చని తెలుస్తున్నది. భారతదేశానికి [illegible] సైనిక సహాయం గురించి [illegible] బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ చర్చించగలరని రూఢిగా తెలుస్తున్నది.

1962-63 లో:

రు. 152 కోట్ల ఆహార ధాన్యాల దిగుమతి

వ్యవసాయరంగం దెబ్బతిన్నందువల్ల ఏర్పడ్డస్థితి: గతంకన్నా 5 కోట్లు అధికం

కలకత్తా, జూన్ 29: దేశంలో వ్యవసాయ రంగంలో ఉత్పత్తి కార్యక్రమాలు దెబ్బతిన్న కారణంచేత 1962-63 లో విదేశాలనుంచి 151 కోట్ల రూపాయల పైచిలుకు ధాన్యాల దిగుమతి చేసుకోవలసి వచ్చినట్లు అధికార వర్గాలవారు తెలియజేస్తున్నారు.

1961-62 లో 146 కోట్ల రూపాయల ఆహారధాన్యాలను భారతదేశం దిగుమతి చేసుకొనిఉంది. 1962-63 లో ఈ దిగుమతులు 151 కోట్ల 57 లక్షల రూపాయలదాకా పెరిగాయి. అంటే ఈ పెరుగుదల దాదాపు రు. 5 కోట్లుగా ఉంది. కాని ప్రభుత్వపు ఖాతాను దిగుమతి అవుతున్న ధాన్యాలను గూడా లెక్కలోకి తీసుకుంటే, ఈ పెరుగుదల ఇంకా అధికంగా ఉంటుంది.

తృణధాన్యాలు 1961-62 లో రు.116 కోట్ల 13 లక్షల దాకా దిగుమతి చేసుకోబడినాయి. 1962-63 లో ఆ దిగుమతులు రు. 116 కోట్ల 55 లక్షలు అయినాయి.

చేపల దిగుమతి రు. 3 కోట్ల 87 లక్షల నుండి రు. 6 కోట్ల 16 లక్షలయింది.

పళ్లు, కూరలు రు. 14 కోట్ల 60 లక్షలనుండి రు. 18 కోట్ల 21 లక్షలకు పెరిగాయి.

మసాలాదినుసుల దిగుమతి రు. 1 కోటి 67 లక్షల నుండి రు. 1 కోటి 77 లక్షలకు, కోకో దిగుమతి రు. 18 లక్షలనుండి 27 లక్షలకు పెరిగింది.

ఒక్క "డయిరీ" సామానుల దిగుమతులుమాత్రం తగ్గాయి.

మహారాష్ట్రకు యు. పి. బియ్యం

ఇది ఇట్లా ఉండగా మహారాష్ట్ర, అస్సాం, బెంగాలు రాష్ట్రాలకు బియ్యం సరఫరా చేయడానికి ఉత్తరప్రదేశ్ ముందుకు వస్తున్నది. ఈ రాష్ట్రంలో బియ్యం ఎగుమతులు నిషేధింపబడినా, ప్రైవేటు వ్యాపారులద్వారా 1500 టన్నుల బియ్యాన్ని పైన పేర్కొన్న రాష్ట్రాలకు అమ్మించాలని యు. పి. ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ప్రభుత్వము నిల్వల్లో ఉన్న బియ్యం కొనుగోళ్లకు టెండర్లు గూడా ఆహ్వానింపబడినాయి.

ఈ సందర్భంలో యు. పి. ప్రభుత్వం అస్సాం, బెంగాల్, మహారాష్ట్ర రాష్ట్రాలలో వర్తకులను తమదగ్గర బియ్యాన్ని కొనవలసిందిగా కోరుతున్నది. అంతేగాక ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అడిగినా, వారికి గూడా బియ్యాన్ని సరఫరా చేయడానికి యు. పి. సిద్ధంగా ఉన్నది. ఇది పైన పేర్కొన్న 1500 టన్నులు గాక వేరొక వ్యవహారం.

యు. పి. ప్రభుత్వపు గిడ్డంగులలో 75 వేల టన్నుల బియ్యం నిల్వ ఉంది.

బర్ద్వాన్ మహారాణి మృతి

కలకత్తా, జూన్ 29: బర్ద్వాన్ మహారాణి, పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంలో సమాజ సంక్షేమశాఖ ఉపమంత్రిణి అయిన శ్రీమతి రాధారాణి మెహతాబ్ ఈ ఉదయం నర్సింగ్‌హోంలో కాలధర్మం చెందారు.

ప్రాతిపదిక వైద్య శాస్త్రాలపై గోష్ఠి

మేజర్ కె. రావు సలహా

హైదరాబాద్, జూన్ 29: ప్రాతిపదిక వైద్యశాస్త్రాల బోధనాసంస్థ యాజమాన్యమున ప్రాతిపదిక వైద్యశాస్త్రములపై రెండు రోజుల గోష్ఠికి భారతప్రభుత్వ ఆరోగ్యసేవల ఆదనపు డైరెక్టరు నరలు ప్రారంభించారు.

ఉస్మానియా వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు యం. వై. అన్సారీ వైస్‌ప్రిన్సిపాల్ డా॥ బి. కు. నాయక్ కళాశాలఆడిటోరియంలో గోష్ఠికి ఏర్పాటుచేశారు. ఆరోగ్యశాఖమంత్రి శ్రీ శివరామప్రసాద్ గోష్ఠిని ప్రోత్సహించిన అమెరికన్ అంతర్జాతీయసంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

డాక్టరు రావు ఇలా అన్నారు: "వైద్యము జీవితాంతము చదవవలసిన శాస్త్రమని అందువలన విద్యార్థులు చదివి ఎక్కువగా తెలుసుకొనడము అవసరమని" ఆయన అన్నారు. వైద్యవిద్యను క్రమపద్ధతిలో వుండుటకుగాను విశ్వవిద్యాలయాలు వైద్యతరగతులలో మార్పులు తీసుకొని రావాలని అనుకుంటున్నట్లు మేజర్ రావు తెలియజేశారు.

వైద్యశాఖ డైరెక్టరు డాక్టర్ అబ్దుల్ ఖాదర్ వైద్యవిద్య పరిపూర్ణముగా వుండే నిమిత్తము పాఠ్యక్రమంలో మార్పులు అవసరమన్నారు.

డాక్టర్ అన్సారీ స్వాగతము చెప్పారు. డా॥ డి. వి. సుబ్బారెడ్డి వందనసమర్పణ చేశారు.



ఉరవకొండ పంచాయితీ సమితి, అనంతపూరు జిల్లా

టెండరు నోటీసు

ఉరవకొండ పంచాయితీసమితి, బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరుగారిచేత, వారి ఆఫీసులో రిజిష్టర్డ్ కంట్రాక్టర్ల (పంచాయితీ సమితిలో రిజిష్టరుచేసికొన్నవారి) వద్దనుండి 5-7-63 తేదీ మ॥ 3 గంటలవరకు యీ క్రింది పనులకు సీలువేసిన టెండర్లు అందుకొనబడి, అదే దినము సా॥ 4 గంటలకు తెరువబడును.

పనిపేరు	ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్టు	అదన సెక్యూరిటీ డిపాజిట్టు	పూర్తి కావలసిన కాలము	కాంట్రాక్టు పద్ధతి	టెండరు షెడ్యూళ్ళు ఖరీదు	సేల్సు టాక్సు
ఉరవకొండ పంచాయితీ సమితి ఆఫీసుబిల్డింగు కట్టుట	రు. 1200	రు. 1200	6 నెలలు	ఎల్. ఎస్.	రు. 10	రు.న.పై. 0-20

టెండరు పెట్టదలచినవారు, వ్రాతమూలకముగా వ్రాసుకొని, టెండరు షెడ్యూలు ఖరీదుక్రింద రు. 10/- "ఉరవకొండ పంచాయితీసమితి జనరల్ ఫండు"కు చెల్లించినయెడల, పూర్తివివరములుగల టెండరు నోటీసు, షెడ్యూళ్ళు, స్పెసిఫికేషనులుగల సెట్టు పొందవచ్చును.

పై ఖరీదుమీద చెల్లించవలసిన సేల్సుటాక్సు రు. 0-20 న. పైసలు అనంతపూరు జిల్లాలోని ప్రభుత్వ ఖజానాలు, సబ్ ట్రెజరీలలో దేనియందైన "XII-A. సేల్సుటాక్సు" ఖాతాక్రింద జమకట్టవచ్చును.

డిపార్టుమెంటువారు సప్లయిచేసే టెండరు ఫారము మీదనే టెండరు పెట్టవలెను. పైన తెలిపిన ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్టు, "పంచాయితీసమితి జనరల్ ఫండు, ఉరవకొండ" పేరున చెల్లించి, చలానాపొంది, సదరు చలానాను టెండరునకు జతపర్చవలెను. టెండరు అంగీకరించే అధికారం గలవారు, యే కారణములు తెలుపకనే యే టెండరునైనా లేక అన్ని టెండర్లనైనా నిరాకరించేహక్కు రిజర్వు చేసికొనియున్నారు.

షరా (1) టెండరు డాకుమెంట్ల కాపీలు 22-6-63 తేదీనుండి 5-7-63 తేదీ మ॥ 12 గంటలవరకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసు, ఉరవకొండ వారి ఆఫీసులో పనిదినములలో, పనివేళలలో ఉ॥ 10-30 నుండి మ॥ 1 గంటవరకు వరకున్నూ మ॥ 1-45నుండి సా॥ 5 గంటలవరకు లభించును.

(2) టెండరు షెడ్యూళ్ళ ఖరీదు ట్రెజరీ చెలానారూపములోనే అంగీకరింపబడును. కాబట్టి సదరు సొమ్మును అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ ఖజానాలలోగాని, లేక సబ్ ట్రెజరీలలోగాని చెల్లించవలెను. [illegible] అంగీకరింపబడదు.

కే. ఎస్. రాజకుమార్,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, ఉరవకొండ.

వరంగలు జిల్లా :

5 వేల ఎకరాల సాగుకు 12 పథకాల తయారు

రు. 23 లక్షల ఖర్చు : కలెక్టరు వివరణ: కాల్వల మరమ్మతు ప్రారంభం

వరంగల్లు, జూన్ 28: వరంగల్లు జిల్లాలోని వేర్వేరు తాలూకాలలో సుమారు 5000 (అయిదు వేలు) ఎకరాలు సాగుకు రాగల 12 చిన్న రకపు నీటిపారుదల పథకాలకు అంచనాలు తయారు చేసి ప్రభుత్వామోదానికి పంపడమయిందని జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి ఈ మధ్య 'ఆంధ్రపత్రిక' విలేఖరికి తెలియజేశారు. ఈ మొత్తం పథకాలకు రు. 23,00,000 సుమారుగా ఖర్చు అవుతుందని అంచనా.

ఈ 12 చిన్న రకపు పథకాలు ఈ క్రింద వివరించ బడినవి.

(1) నేరెడ కాలువ: 382 ఎకరాల 30 గుంటలు సాగు. రు 20,600 లు ఖర్చు (2) ఖర్చన్నపేట ఆనకట్ట. 315 ఎకరాలు సాగు, రు 42,500 ఖర్చు (3) కన్నెవాగు ఆనకట్ట 797 ఎకరాలు సాగు. రు 8,38,000 ఖర్చు (4) వట్టివాగు ఆనకట్ట: 241 ఎకరాల 24 గుంటలు సాగు రు 25,500 ఖర్చు (5) వెరెళ్ళ మాడవాగు. 507 ఎకరాల 37 గుంటలు సాగు రు 2,35000 ఖర్చు (6) పసిగొండ వాగు: 151 ఎకరాలు సాగు రు 62,000 ఖర్చు (7) పెద్ద వాగు: 480 ఎకరాలు సాగు రు 3,50,00 ఖర్చు (8) యశ్వంతాపురం వాగు 423 ఎకరాలు సాగు, రు 1,20,000 ఖర్చు (9) జేరిపోతుల వాగు: 105 ఎకరాలు సాగు రు 35800 ఖర్చు (10) బాయన్న వాగు; 186 ఎకరాల 25 గుంటలు సాగు, రు 81,800 ఖర్చు (11) గౌరారు వాగు 1027 ఎకరాలు సాగు, రు 1,0,5000 ఖర్చు (12) యశంతవాగు 523 ఎకరాలు సాగు రు 1,20,000 ఖర్చు.

ఇవేకాక కుంటలు చెరువులు వంటివి మరమ్మతులు చేయించబడినవనీ, బావుల త్రవ్వకం కొరకు ప్రభుత్వం కేటాయించిన ఋణాలు, గ్రాంటు అందినంతమేర, సమితుల ద్వారా రైతులకు పంపిణీ జరిగినవనీ రు. పాఖాల చెరువు క్రింద సంగెంకాలువ మరమ్మతులకోసం రు 1,32,000 లున్నూ, రామప్ప చెరువు క్రింద 3, కాలువల మరమ్మతుకు రు 30,000 లున్నూ, లక్నవరం చెరువు క్రింద నర్సింల కాలువ మరమ్మతుకు రు. 36,000 లున్నూ, రంగాపురం కాలువ మరమ్మతులకు రు 18,000 లున్నూ ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ అన్ని కాలువల క్రింద సాగు అయ్యే దాదాపు 2500 ఎకరాల భూమికి ఈ మరమ్మతులవల్ల ఇకముందు తప్పక నీరు సరఫరా కాగలదు.

మరమ్మతుల కార్యక్రమం అప్పుడే ప్రారంభం అయిందనీ, ఈ సంవత్సరాంతం వరకు పూర్తి కాగలదనికూడా జిల్లా కలెక్టర్ గారు చెప్పినారు.

దక్షిణ ఆఫ్రికాకు ఆయుధాల విక్రయం

అమెరికాకు సమితి సంఘం అభ్యర్థన

న్యూయార్క్, జూన్ 29: దక్షిణాఫ్రికాలో జాతివివక్షణ అనుసరణకు ఉపయోగపడగల ఆయుధాల విక్రయాన్ని విషేధించగలమని అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ చేసిన ప్రకటనను వాతపూర్వకంగా ధ్రువపరచవలసిందని అమెరికా ప్రభుత్వాన్ని కోరడానికి ఐక్యరాజ్యసమితికి చెందిన జాతివివక్షణ వ్యతిరేక సంఘం నిన్న తీర్మానించింది.

శ్రీ స్టీవెన్సన్, సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఫెర్నాండో వోలియో జిమెనెజ్ కు నోటిమాటగా హామీ ఇచ్చారు.

జాతివివక్షణ విధానానికి స్వస్తి చెప్పవలసిందిగా దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని అమెరికా ప్రభుత్వం పదేపదే కోరిందని, కోరుతున్నదని కూడా శ్రీ స్టీవెన్సన్ సమితి ప్రత్యేక సంఘానికి అధికారపూర్వకంగా తెలియజెప్పారు.

THE INSTITUTE OF ENGG.,
(ESTD: 1959)
TIRUPATI
1. A.M.I.E. (India) బి. ఇ. డిగ్రీకి సమానము.
విద్యార్హత: S.S.L.C., VIIth form, P.U.C., B.Sc., L.M.E.'s etc.,
ప్రాస్పెక్టసు రు. 1/-
2. OVERSEER COURSE: S.S.L.C.లు అర్హులు.
ప్రాస్పెక్టస్ 0-25 న. పై.
అడ్మిషన్లు జరుగుచున్నవి : : కొద్ది సీట్లు మాత్రమే వున్నది
Admn. Office 97, Theerthakatta St., TIRUPATI.

అనాసిన్ తలనొప్పికి చాలా మంచిది



అనాసిన్ నొప్పిని నివారించును-జ్వరమును తగ్గించి నరముల పోట్లను శమనపరచును మరియు నీరసమును తొలిగించును

అనాసిన్ సురక్షితమైన వైద్యుని ఔషధయోగము వంటిది. వీటిలో వైద్య శాస్త్రీయంగా ఆమోదించబడిన ఓషధి పదార్థముల కూడిక వున్నది. అది తలనొప్పులు, జలుబులు, జ్వరం, పంటి నొప్పి వొళ్ల నొప్పులను పూర్తిగాను, అతిశీఘ్రంగాను నివారించును.

అనాసిన్ చాలా మంచిది ఎందుకనగా అది నాలుగు విధాల చర్యజరుపును

2 బిళ్లలు
13 న.పై. మాత్రమే

Registered User: GEOFFREY MANNERS & CO. LTD.
T. 30 TEL



జూన్ 26-న 'బెర్లిన్ సరిహద్దుగోడ'ను సందర్శించిన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ తూర్పు బెర్లిన్ వైపు చూస్తున్నప్పటి చిత్రం. పశ్చిమ బెర్లిన్‌లో శ్రీ కెనెడీకి 10 లక్షలమంది పౌరులు ఘనస్వాగత మిచ్చారు.

బస్సు ఛార్జీల హెచ్చింపు

రాష్ట్రీ జనసంఘ్ వ్యతిరేకోద్యమం

విజయవాడ, జూన్ 29: ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ బస్సు ఛార్జీలను హెంచుటకు నిర్ణయించడము ప్రభుత్వము యొక్క నిరంకుశత్వాన్ని, అనాలోచితాన్ని చాటుతుందని రాష్ట్రీ జనసంఘాధ్యక్షుడు శ్రీ జొన్నలగడ్డ యజ్ఞనారాయణ విమర్శించారు.

నేడు పత్రికలవారికి జారీచేసిన తమ ప్రకటనలో ఆయన ఇంకా యిలా తెల్పారు: తెలంగాణా, కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరిజిల్లాలలో బస్సు ఛార్జీల హెచ్చుదలను వ్యతిరేకించేందుకు రాష్ట్రీ జనసంఘం నిశ్చయించుకుంది. జూలై 1 నుంచి ఈ వ్యతిరేకోద్యమానికి మద్దతుగా కనీసం 2 లక్షల సంతకాలు సేకరించడం ప్రారంభిస్తుంది. ఆ తరువాత ఒక ప్రతినిధివర్గము, ప్రతిపాదించబడిన ఈ ఛార్జీల హెచ్చింపును ఉపసంహరించుకో వలసిందిగా వత్తిడిచేయడానికి ఇందుకు సంబంధించిన మంత్రిని కలుసుకుంటుంది. అలహాబాద్ సమావేశ నిర్ణయానుసారము రాష్ట్రీ జనసంఘంపార్టీ ధరల పెరుగుదల, పన్నుల భారం, నిర్బంధ డిపాజిట్ పథకాలపై వ్యతిరేక ఆందోళనను ప్రారంభిస్తుంది. అయితే ఈ ఆందోళన బహిరంగ సమావేశాలు, ఊరేగింపులు తీర్మానలు ఆమోదించడముల ద్వారా జరుగుతుంది. గనుక ఈ ఉద్యమాన్ని బలపరచి, ధరల స్థిరీకరణకు, అవినీతి నిర్మూలనకు, నిర్బంధ డిపాజిట్ పథకం ఉపసంహరణకు ప్రభుత్వంపై వత్తిడి తేవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను."

పామర్రులో అగ్ని ప్రమాదం

గుడివాడ, జూన్ 29: గతవారం పామర్రులో సంభవించిన అగ్ని ప్రమాదానికి 50 పూరిళ్లు, ఒక కలపదుకాణం గురియైనాయి. మొత్తం 40 వేల రూపాయల ఆస్తి నష్టమైనట్లు తెలుస్తున్నది. ప్రాణనష్టమేమీలేదు. స్థానిక అగ్నిమాపకదళం వారు వెంటనే వెళ్లి మంటల నార్పారు. (స్వ. వి.)

ఉత్తమ పద్ధతులలో విజ్ఞాన శాస్త్ర బోధన

పాత పాఠ్య ప్రణాళికలు, పరీక్షల స్థానే నూతన కార్యక్రమం: ఢిల్లీ సభ సూచనలు

న్యూఢిల్లీ, జూన్ 29:

భారత దేశంలో విజ్ఞానశాస్త్ర బోధనను - ముఖ్యంగా సెకండరీ పాఠశాల దశలో - అభివృద్ధి పరచటానికి తీసుకొనవలసిన చర్యలను గురించి రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శులు నేడిక్కడ తమ కడపటి సమావేశంలో పరిశీలించారు.

విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘ అధ్యక్షుడు డా. డి యస్. కొఠారీ మాట్లాడుతూ విజ్ఞానశాస్త్రీను బోధించే ఉపాధ్యాయుల (సైన్సు టీచర్లు) నిమిత్తం ప్రారంభించబడిన నాలుగు వేసవి విద్యాకేంద్రాలు శోచనీయ పరిస్థితిలో ఉన్నాయని, వాటి అనుభవం దృష్ట్యా, విజ్ఞానశాస్త్ర బోధనకు ఒక కొత్త పద్ధతిని ప్రయత్నించి చూడటానికి కొన్ని సమర్థమైన పాఠశాలలను ఎన్నిక చేయటం అవసరమనీ సూచించారు. ప్రస్తుత కాలానికి అనుగుణంగాలేని పాఠ్య పణాళిక (సిలబస్) స్థానే ఒక సరికొత్త కార్యక్రమం ఆధారంగా యీ పద్ధతిరూపొందించబడుతుందనీ, యింతే గాకుండా విద్యార్థుల యోగ్యతను పరీక్షించటానికి నేటి పరీక్షా విధానానికి బదులు వర్తిష్ట పద్ధతులు అనుసరించబడతాయనీ ఆయన చెప్పారు.

ప్రతిదినసంవత్సరాలకు శాస్త్రీయవిజ్ఞానం రెట్టింపు అభివృద్ధి చెందుతున్నదనీ అభివృద్ధి చెందిన దేశాలలో విజ్ఞానశాస్త్ర బోధనలో సంఘటిల్లిన విప్లవాన్ని గమనించి దానికి అనుగుణంగా కొంతపని ప్రారంభం చేయాలనీ, యీ సమావేశానికి అధ్యక్షతవహించిన కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ పి. యన్. కిర్‌పాల్, డా. కొఠారీ-ఉభయులూ నొక్కి చెప్పారు. "విజ్ఞానశాస్త్రీన్ని అభ్యసించాలంటే అది బాగా జరగాలి. పాఠశాలదశలో గూడా విజ్ఞానశాస్త్ర అధ్యయనానికి ప్రయోగాత్మక దృష్టి ప్రాతిపదిక కావాలి" అని వారు ఉద్ఘాటించారు.

వేసవి విద్యాకేంద్రాలు నాలుగింటిలోను (జీవశాస్త్రము - మద్రాసు విశ్వవిద్యాలయం; రసాయనశాస్త్రము పూనా విశ్వవిద్యాలయము; భౌతికశాస్త్రము - ఢిల్లీ విశ్వవిద్యాలయము; గణితశాస్త్రము - ఒక ఢిల్లీ కళాశాల) విశ్వవిద్యాలయ, ఉన్నతపాఠశాలల అధ్యాపకులు పాల్గొంటున్నారు, వివిధ విజ్ఞానశాస్త్ర విభాగాల్లోను (ఫాకల్టీలు) విద్యా ప్రమాణాన్ని అభివృద్ధి పరచటంలో మాతనభావాలు, మార్గాలు ప్రవేశపెట్టాలని యీ నాలుగు వేసవి విద్యాకేంద్రాల డైరెక్టర్లు నివేదించారు.

గత మే మాసంలో ప్రారంభించబడిన యీ వేసవి విద్యాకేంద్రాలు జూలై మధ్యలో తమ కార్యక్రమాన్ని ముగింపుచేస్తాయి. ఒక్కొక్క కేంద్రంలో 40 మంది అధ్యాపకుల దాకా శిక్షణ పొందుతున్నారు.

జాతీయ విద్యాపరిశోధన శిక్షణమండలి విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘము, అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ కలిసి సమిష్టిగా యీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి.

అమెరికాలో విజ్ఞానశాస్త్ర బోధనకు ఎలాంటి పద్ధతులు అనుసరింపబడుతున్నదీ, వాటిని భారతదేశంలో ఎంతవరకు అనుసరించే వీలున్నదీ, యీ కార్యక్రమానికి సంబంధించిన అమెరికన్ నిపుణులు డా. యస్. ఇ. బి ఫూమ్, డా. ఆర్థర్ కాంప్‌బెల్‌లు కూడా యీ సమావేశంలో ప్రసంగాలు చేశారు.

భౌతికశాస్త్ర బోధనకు సంబంధించిన విజ్ఞానశాస్త్ర గ్రంథాలు, లాబొరేటరీ పరికరాలతో ఒక ప్రదర్శనగూడా యీ సంబంధంలో ఏర్పాటు చేయబడ్డది.

ప్రతిభావంతులైన విద్యార్థులకు 350 ఉచిత వేతనాలు

(ప్రాతిపదిక విజ్ఞానశాస్త్రీలో (బేసిక్ సైన్సులు) కళాశాల లేక విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నతవిద్య నభ్యసించటానికి వీలుగా 350 ఉచిత విద్యార్థి వేతనాలను బహూకరించాలని జాతీయ విద్యాపరిశోధన శిక్షణమండలి నిర్ణయించింది. ఈ ఉచిత విద్యార్థి వేతనాలు 1954 జూలై నుంచి అమలు జరుగుతాయి.

మొదటి సంవత్సరం నెలకు రు 50/-, తరువాత రెండు సంవత్సరాలు నెలకు రు 75/- చొప్పున యీ వేతనాలు యివ్వబడతాయి. వీటిని వరుసగా రు 75, రు 100 లకు హెచ్చించేందుకు ఆలోచన జరుగుతున్నది.

నాటక అభినయంలో వృత్తి శిక్షణకు పథకం

ప్రతిభావంతులైన విద్యార్థులకు నాటకంలో వృత్తి శిక్షణ (ప్రొఫెషనల్ ట్రైనింగ్) యివ్వటానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఒక పథకాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర శాస్త్రీయ పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల శాఖ నిర్ణయించింది.

నెలకు రు 200 చొప్పున, ఏడాదికి ఎనిమిది మందికిమించకుండా యీ గ్రాంట్లు మంజూరు చేయబడతాయి.

హిందూపురం, జూన్ 27: పెన్షనర్ల సంఘం ఇక్కడ ఈనెల 9 వ తేదీన స్థాపించబడినది రాష్ట్రీయసంఘంలో లీనమై, రాష్ట్రీయసంఘము ద్వారా తమ కష్టసుఖములను ప్రభుత్వమునకు విన్నవించుకోవాలని ఈ సంఘం వారు తీర్మానించారు.

1962 - 3 లో భారత్ ఎగుమతులు పెరుగుదల

బ్రిటన్, అమెరికా, తూర్పుయూరోపు దేశాలకు బాగా అమ్మకం: ఆసియా - ఆఫ్రికాలకు తగ్గుదల

న్యూఢిల్లీ, జూన్ 28: భారతదేశం 1962-63 లో చేసిన ఎగుమతులు ఇంతవరకూ ఎన్నడూ జరుగలేదు. గోవా మినహాయిస్తే ఈ ఎగుమతుల విలువ రు 693.7 కోట్లు. 1961-62 లో కంటె రు 33.4 కోట్లు అధికం. గోవానుంచి జరిగిన ఎగుమతుల విలువ రు 16.3 కోట్లు. అంటే మొత్తం రు. 710 కోట్లు.

అయితే గత సంవత్సరం చివరి అర్థభాగంలో అత్యవసర పరిస్థితి ఏర్పడిన విషయం దృష్టిలో వుంచుకుంటే ఇది చాలా ఆనందకరమైన ఫలితమే. 1962-63 ఎగుమతులపై నివేదిక గురించి వాణిజ్య విషయాలమండలి జూలై 6 సమావేశంలో చర్చిస్తుంది. అంతర్జాతీయ వాణిజ్యశాఖామంత్రి శ్రీ మనుభాయిషా అధ్యక్షత వహిస్తారు.

1962-63 ఎగుమతులలో గమనించదగిన విషయం అన్నిసరుకుల ఎగుమతి పెరగడమే. అదీగాక అంతర్జాతీయంగా ధరలు పడిపోతున్న తరుణంలోఇట్టి వృద్ధి సాధించటం మరీ విశేషం. సరుకు వారీగా చూస్తే జూటెపెట్టు కు బాగా గిరాకీ ఏర్పడింది. వీటి ఎగుమతులు వెనుకటి సంవత్సరంకంటె రు 14½ కోట్లు అధికం. ఇతర సరుకులు అనగా జనుము: 11 కోట్లు అధికం, తేయాకు 7 కోట్లు, చక్కెర 2½ కోట్లు, పొగాకు రు 4 కోట్లు, తోళ్లు రు 260 లక్షలు, వేరుశనగనూనె, 670 లక్షలు అధికం. పోతే, వస్త్రాలు, మాంగనీసు ఖనిజం, ముడిప్రత్తి, ఉన్ని, ఫెర్రో మాంగనీసు, ఇనుము-ఉక్కు, ఎగుమతులు తగ్గాయి.

మన సరుకులను విశేషంగా కొనుగోలు చేసిన దేశాలు బ్రిటన్, అమెరికాలే. దాదాపు 4 శాతం ఈ రెండు దేశాలకే వెళ్లాయి బ్రిటన్‌కు ఎగుమతులు రు. 3 కోట్లు, అమెరికాకు రు 10 కోట్లు, ఈ ఏడాది అధికంగా జరిగాయి. ఆసియా ఆఫ్రికా దేశాలకు రు 3 కోట్లు రు 6 కోట్లు ఎగుమతులు తగ్గిపోయాయి.

తూర్పు యూరోపుదేశాలకు ఎగుమతులు పెరిగాయి. ముఖ్యంగా పోలెండుకు 4½ కోట్లనుంచి రు 11 కోట్ల 70 లక్షలకు పెరిగాయి. రష్యాకు రు 32 కోట్లనుంచి రు 39 కోటకు పెరిగాయి. ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్‌లకు కూడా కొద్దిగా పెరుగుదల కనుపించింది.

1963 సెప్టెంబరు 1964 మార్చి మధ్యకాలంలో ఐదు చోట్ల సరుకు వాణ్యం తనిఖీ గురించి చర్చలు సాగిస్తారు.

అన్నిరకాల అణ్వస్త్రపరీక్షల నిషేధానికి పాశ్చాత్యుల కృషి

మాస్కో సభలో బ్రిటన్ అమెరికాలు చర్చకు పెట్టనున్న ప్రతిపాదన: అధికారవర్గాల వెల్లడి

బ్రైటన్ (ఇంగ్లండు), జూన్ 28:

వచ్చే నెల మాస్కోలో ఉన్నత స్థాయిలో జరుగనున్న చర్చల సందర్భములో, అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి సంబంధించిన సమగ్రమైన ఒప్పందాన్ని-అనగా వాతావరణంలోను, అంతరిక్షంలోనూ, సముద్ర గర్భంలోనూ, భూగర్భంలోనూ జరిగే అన్నిరకాల పరీక్షలనువిరమిస్తూ కుదుర్చుకోవాలని బ్రిటన్ అమెరికాలు కోరనున్నట్లు గత రాత్రి అధికార వర్గాల ద్వారా తెలిసింది.

జూలై 15 న ప్రారంభం కానున్న మాస్కో సమావేశంలో పాశ్చాత్యరాజాలు ఎలాంటి ఎత్తులు అనుసరించాలి అనే విషయం నిన్న అమెరికా అధ్యక్షుడు కెనెడీ బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ చర్చించారు.

సమగ్రమైన ఒప్పందాన్ని మాస్కో ఒప్పుకోక పోయినట్లయితే భూగర్భపు పరీక్షలు మినహాయించి తక్కిన్వాటి నిషేధానికి ఒప్పందం చేసుకోవచ్చునని పాశ్చాత్యులు కోరవచ్చు. అణ్వస్త్ర పరీక్షలపై మారిటోరియం (అంటే వాటిని లేకుండా నిలిపి వేయడం) లేకపోతే ఇలాంటి పాక్షికమైన ఒప్పందం తనకు నమ్మతంకాదని రష్యా ఇంతవరకే స్పష్టంచేసింది.

'అయితే ఇదివరలో ప్రాచ్య, పాశ్చాత్య రాజ్యాల పెద్దమనుష్యుల తరహా ఒప్పందాన్ని భగ్నంచేసి 1961 సెప్టెంబర్‌లో భారీగా రష్యా అణ్వస్త్రపరీక్షలు సాగించిఉండటంచేత, మారిటోరియం ప్రతిపాదనను పాశ్చాత్యులు ఆమోదించే ఆలోచనలో లేరు.

ససెక్స్‌లోని మాక్మిలన్ నివాసంలో జరిగిన ఈ సంభాషణలలో ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య ప్రస్తుతంవున్న సంబంధాలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకొన్నారు.

భారత్‌కు సహాయం సమస్య

భారత్‌కు బ్రిటన్, అమెరికాల సైనిక సహాయం, భారత్ ఎదుర్కొంటున్న సమస్యలు, గురు శుక్రవారాలలో బ్రిటిష్, అమెరికన్ విదేశాంగశాఖ మంత్రులు హోమ్, జాన్ రస్క్‌లు చర్చించిన ఆర్థిక విషయాలు ఉత్తర అట్లాంటిక్ రక్షణవ్యవస్థ సరూపంవంటి విషయాలను నాయకద్వయం నేడు చర్చించనున్నది.

శ్రీ కెనెడీ విమానంలో నిన్న ఇక్కడకు వచ్చారు.

భారత్‌కు సైనికసహాయం విషయమై అమెరికా, బ్రిటన్ల మధ్య జరిగిన సంభాషణలో చాలా అభివృద్ధి కానవచ్చిందని నిన్న ఇక్కడ అధికారవర్గాలు పేర్కొన్నవి. కెనెడీ-మాక్మిలన్‌లు వీటికి తుదిరూపమిస్తారు.

మహమ్మదాలీ ఎన్నిక

నిజలింగప్ప వ్యాఖ్య

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, జూన్ 24: మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ మహమ్మదాలీ ఎన్నికవడం-కొందరు మంత్రులు, కాంగ్రెసు నాయకులు రాష్ట్రంలో ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలలో జోక్యంచేసుకుంటున్నారని అబద్ధపు ఆరోపణలు చేసినవారికి సమాధానము, అని మైసూరు ముఖ్యమంత్రి నిజలింగప్ప నేడిక్కడ చెప్పారు. అధ్యక్షుని ఎంపికోవడములో మత సంబంధమైన పరిశీలన లేదని సంతోషించదగ్గ విషయము కూడా నంటూ, పంచదార పర్మిట్ల ద్వారా అధికారపక్షము పలుకుబడిని సంపాదించిన దనడాన్ని శ్రీ నిజలింగప్ప ఖండించారు. అలాంటి సంఘటనలేమైనా వుంటేవాటిని విచారిస్తానని హామీ యిచ్చారు.

బందరులో అగ్ని ప్రమాదం

బందరు, జూన్ 28: మొన్న ఇక్కడ ఉల్లింగిపాలెంలో ఒక తాటియాకుల ఇల్లు అగ్ని ప్రమాదానికి గురికాగా, అగ్నిమాపక దళాది కారివెంటనే సిబ్బందితో వెళ్లి మంటలు నార్పారు.

1970 లో నాల్గు అగ్రరాజ్యాలు

సమితి కార్యదర్శి అభిప్రాయం

ఐక్యరాజ్యసమితి, జూన్ 28: 1970 నాటికి ప్రపంచంలో నాల్గు అగ్రరాజ్యాలు ఏర్పడతాయని, అవి (1) అమెరికా (2) యూరపు (3) రష్యా, (4) చైనాలని, ప్రపంచ నాయకులు ఇప్పటినుంచి ఈ విషయాన్ని గ్రహించడం అవసరమని సమితి కార్యదర్శి శ్రీ థాంట్ నేడు ఉద్ఘాటించారు.

దక్షిణ వియత్నాంలో బవుద్ధుల హింసను నివారించడానికి తాను కొన్ని చర్యలు తీసుకున్నాననికూడా ఆయన ఈ సందర్భంలో వెల్లడిచేశారు. న్యాయం, ధర్మం, శాంతి-వీటిని దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా శ్రీ థాంట్ దక్షిణ వియత్నాం అధ్యక్షుడు శ్రీ దీన్‌జిమ్‌కు విజ్ఞప్తి చేశారు.

చైనా అణ్వస్త్రపరీక్ష వ్యవహారాన్నిగూర్చి మాట్లాడుతూ ఈ సంవత్సరంగాని, వచ్చే సంవత్సరమో చైనా ఈ పరీక్షను సాగించ వచ్చునని, అయితే ఆపరీక్షజరపకుండా చైనాను ఆపడం, అసాధ్యం కాకపోయినా-కష్ట తరమైన వ్యవహారమని శ్రీ థాంట్ చెప్పారు.

వేద పరిషత్ సమావేశం

వెల్లూరు, జూన్ 30. వైదిక పరిషత్ షోడశ వార్షిక సమావేశము జూలై 4, 5 తేదీలలో ఇక్కడ ఉప్పీన్‌సాహెబ్‌పేట శ్రీ కోదండ రామాలయము జరుగును.

కాఫీ బోర్డు, బెంగుళూరు
ప్రకటన

ఇంతవరకు పృథ్వీ బిల్డింగ్స్, కెంపగౌడ రోడ్, బెంగుళూరులో నడిపించుచున్న కాఫీ బోర్డు హెడ్ క్వార్టర్సు ఆఫీసు, 1 జూలై నుండి నెం. 1, విధాన వీధి, బెంగుళూరు-1 యందలి బోర్డు అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగుకు మార్చబడినది.

సరాసరి టెలిఫోను నెంబర్లలో మార్పులు లేక పాత నెంబర్లే. చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్లకు తప్ప మిగత ఆఫీసులకు ఉత్తర ప్రత్యుత్తరాలు "కాఫీ బోర్డు పోస్టు బాక్సు నెం. 2, బెంగుళూరు" కి పంపవలెను. చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్లకు సంబంధించిన ఉత్తరాలు "ది చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్, కాఫీ బోర్డు, పోస్టు బ్యాగ్ నెం. 9, బెంగుళూరు-1" కి పంపవలెను.

బెంగుళూరు,
28-6-1963.

ఎ. ఎస్. బలరామ్,
కార్యదర్శి, కాఫీబోర్డు.

మళ్ళీ చూడండి!

ఇది పురుషుల కొరకై అద్భుతమైన బట్టలకు గ్యారంటీ

రాజేష్
టెక్స్‌టైల్
మిల్స్ లిమిటెడ్
ఫర్గుసన్ రోడ్డు, బొంబాయి-13.

రోహిత్ గ్రూప్ ఎంటర్‌ప్రైజ్

RPT-1

Printed and Published for Nageswara Rao Estates (Private Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1 Editor Sambhu Prasad
Phone Madras 22244 & 21747 Hyderabad 42703.